మహిళ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 2 పేజీలు: 12 వెల: 6.50

వ్యవసాయానికి రూ.1.27 లక్షల కోట్లు 3లో

58 నిమిషాల్లోనే ప్రసంగం ముగించిన నిర్మలమ్మ




సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించారు. ఈ పద్దులు స్వల్ప కాలానికే పరిమితమైనా రక్షణ శాఖకు భారీగా రూ. 6.2 లక్షల కోట్లు కేటాయించడం విశేషం. సామాన్యులకు ఊరటనిస్తూ పన్ను మినహాయింపును రూ. 7 లక్షలకు పెంచడం మరో విశేషం. వికసిత భారత్‌కు మూల స్తంభాలైన పేదలు, యువత, మహిళలకు కొత్త స్ఫూర్తినిచ్చే పలు పథకలను కూడా నిర్మలాసీతారామన్ ప్రతిపాదించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించడానికి ఇది బాటలు వేస్తుందని చెప్పవచ్చు.



## వికసిత్ భారత్‌కు స్ఫూర్తి!

### ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశాభివృద్ధి కొనసాగింపు కోసం ఈ బడ్జెట్ మరింత ఆత్మవిశ్వాసాన్నిచ్చిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. వికసిత్‌భారత్‌కు మూలస్తంభాలైన పేదలు,యువత మహిళలు, అన్నదాతల సాధికారతకు ఈ బడ్జెట్ కృషిచేస్తుందని, >>2

# సంక్షేమ.. వికాస పద్దు

## లోక్‌సభలో 2024 మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్



లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి నిర్మలమ్మ. చిత్రంలో ప్రధాని మోడీ. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 47.65 లక్షలకోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను పార్లమెంటులోప్రవేశపెట్టారు. రాబడులు, వ్యయాలరూపంలో కూడా సమతుల్యతను పాటించిన >>2

- మొత్తం ఓటాన్ అకౌంట్ : రూ. 47.65 లక్షల కోట్లు
- కేంద్రానికి ఆదాయం రూ. 30.80 లక్షల కోట్లు
- యువత కోసం లక్ష కోట్ల కార్పస్ ఫండ్
- కార్పొరేట్ పన్ను 30 నుంచి 22 శాతానికి తగ్గింపు
- ప్రత్యక్ష, పరోక్ష పన్ను విధానంలో మార్పులు లేవు
- పిల్లల ఆరోగ్య రక్షణకు 'ఇంద్రధనస్సు'
- వందేభారత్, నమో భారత్‌తో రైల్వే బలోపేతం
- బియ్యం ధరల నియంత్రణకు చర్యలు
- 2030 నాటికి 5 లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ

### ఏశాఖకు ఎంత?

- రక్షణరంగం: 6.2 లక్షల కోట్లు
- ఉపరితల రవాణా, జాతీయ రహదారులు: రూ.2.78 లక్షల కోట్లు
- రైల్వేలకు: రూ.2.55 లక్షల కోట్లు
- వినియోగదారుల వ్యవహారాలు ఆహారం ప్రజాపంపిణీ వ్యవస్థలు: రూ.2.13 లక్షల కోట్లు
- హోంశాఖ: రూ.2.03 లక్షలకోట్లు
- గ్రామీణాభివృద్ధి: రూ.1.77 లక్షల కోట్లు
- రసాయనాలు, ఎరువులు: రూ.1.68 లక్షల కోట్లు
- కమ్యూనికేషన్లు: రూ.1.37 లక్షలకోట్లు
- వ్యవసాయ రైతు సంక్షేమం: రూ.1.27 లక్షలకోట్లు
- గ్రామీణ ఉపాధి హామీ: రూ.86 వేలకోట్లు
- ఆయుష్మాన్‌భారత్: రూ.7500 కోట్లు
- పారిశ్రామికప్రోత్సాహకాలకు: రూ.6200 కోట్లు
- సెమీకండక్టర్స్, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి: రూ.6903 కోట్లు
- సోలార్ విద్యుత్‌గ్రిడ్: రూ.8500 కోట్లు
- గ్రీన్ హైడ్రోజెన్ మిషన్: రూ.600 కోట్లు

### పన్ను మినహాయింపు రూ. 7 లక్షలు

#### ఆదాయపన్ను శ్లాబు యధాతథం

#### పన్ను చెల్లింపులు మరింత సులభతరం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితిని భారీగా పెంచారు. గతంలో 2.50 లక్షలవరకూ పన్ను మినహాయింపు ఉండేది. ఇపుడు ఏడులక్షలవరకూ పన్ను మినహాయింపును చూపిస్తున్నారు. గతంలో 2.50 లక్షలనుంచి ఐదు లక్షలవరకూ ఐదు శాతం, ఐదు లక్షలనుంచి పదిలక్షలవరకూ 20శాతం, పదిలక్షలు ఆపైన ఉన్న మొత్తం 30శాతం వరకూ >>2



బడ్జెట్ సమర్పణకు ముందు రాష్ట్రపతి భవన్‌లో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు మిఠాయి తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

### వచ్చే ఐదేళ్లలో మరింత ప్రగతి: నిర్మలాసీతారామన్ 3లో



గురువారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశానికి హాజరైన కృష్ణా యాజమాన్య బోర్డు అధికారులు

## కెఆర్‌ఎంబికి శ్రీశైలం ఎన్ఎస్‌పి అప్పగింత

- ఒప్పుకున్న ఎపి, తెలంగాణ
- నిర్వహణ నియమావళి బాధ్యత త్రిసభ్యకమిటికి
- బోర్డు నిర్వహణ కోసం 40:45శాతం సిబ్బంది కేటాయింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నిర్వహణ బాధ్యతను కెఆర్‌ఎంబికి అప్పగించడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అంగీకరించాయి. గురువారం హైదరాబాద్‌లో కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం జరిగింది. కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జనవరి 17న జరిగిన సమావేశంకు కొనసాగింపుగా ఈ సమావేశం జరిగింది. నీటి వాటాలను పంపకం కోసం త్రిసభ్య కమిటిని ఏర్పాటు చేయబోతున్నారు. నీటి కేటాయింపులపై >>2

# ఇన్‌చార్జిల మార్పుపై ఇంకా కసరత్తు

## మైలవరం నుంచి తలశిల రంగంలోకి

## ఆరో జాబితాలోనూ కీలక మార్పులు



**విజయవాడ ఫిబ్రవరి1,ప్రభాతవార్త ప్రతినిధి :** వైఎస్సార్సీ అభ్యర్థుల ఎంపిక అంశంపై సిఎం జగన్ అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆయన కీలక సంస్థలతో పాటు,తాను వ్యక్తిగత యంత్రాంగంతో చేయించిన సర్వేనివేదికలను అనుసరించి నిర్ణయం తీసుకుంటున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలను మార్చిన ప్రాంతాలతో సీఎంవో, కొన్ని సంస్థలద్వారా నేరుగా ప్రజల నుంచి నూతన అభ్యర్థులను గురించి ఆరా తీస్తున్నారంటున్నారు. ఈ క్రమంలో వైఎస్సార్సీ అధిష్టానం ఏడుగురిపేర్లతో అయిదవ జాబితాను నిన్న రాత్రి ప్రకటించింది ఈ జాబితాలో మూడు అసెంబ్లీ నాలుగు లోక్‌సభ నియోజకర్గాలున్నారు.. ఇప్పటికే ప్రకటించిన రెండు స్థానాల్లో ప్రజాభిప్రాయంను అనుసరించి మార్పులు చేసారు. ఇప్పటికే ప్రకటించిన అరకు ఇన్‌ఛార్జ్ గొట్టేటి మాధవిని తొలగించి. ఆమె స్థానంలో రేగం మత్స్యలింగానికి బాధ్యతలు అప్పగించారు. సత్యవేడులోనూ మరోసారి మార్పు జరిగింది. మూడో జాబితాలో సత్యవేడు ఇన్‌ఛార్జ్‌గా అపాయింటైన ఎంపి గురుమూర్తిని తిరిగి తిరుపతి పార్లమెంట్ స్థానానికి పంపారు. దాంతో సత్యవేడు కొత్త ఇన్‌ఛార్జ్‌గా నూకతోటి రాజేష్‌ను ప్రకటించారు. అవనిగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుకు మచిలీపట్నం పార్లమెంట్ బాధ్యతలు అప్పగించడంతో అక్కడ కొత్త ఇన్‌ఛార్జ్‌గా సింహాద్రి చంద్రశేఖర్‌రావును నియమించారు. ఇక నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా నెల్లూరు సిటీ సిట్టింగ్ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్‌ను, కాకినాడ ఎంపీ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్‌ను ప్రకటించింది. వైఎస్సార్సీ ఇప్పటి వరకు 74 మందిని ప్రకటించింది వైఎస్సార్సీ తొలి జాబితాలో 11 మందిని, రెండో జాబితాలో 27 మందిని, మూడో జాబితాలో 21 మందిని, నాలుగో జాబితాలో 8మందిని, ఐదో జాబితాలో ఏడుగురు ఇన్‌ఛార్జ్‌లను మార్చింది.

ఆరో జాబితాలోనూ భారీగా మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రకటించిన ఇన్‌ఛార్జ్‌ల్లో కొందరిని మార్చుతారని ప్రచారం జరుగుతోంది. కాకినాడ, అమలాపురం ఎంపీ అభ్యర్థులపై సస్పెన్స్ వీడటం లేదు. గుంటూరు బాపట్ల ఎంపీ అభ్య >>2

# సలహాదారులపై ఖర్చు రూ. 680 కోట్లు

## వైఎస్సార్సీ పాలనలో ప్రజాధనం సలహాదారుల పాలు: నాదెండ్ల

**అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వం సలహాదారులకు పెట్టిన ఖర్చు అక్షరాలా రూ.690 కోట్లు అని, ఇందులో ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కోసం పెట్టిన ఖర్చే రూ.140 కోట్లు అరి జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఇంత భారీగా ప్రజాధనాన్ని వెచ్చించి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ సలహదారులు ఈ ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు ఏంటో? ఆ సలహాలు వల్ల తీసుకున్న నిర్ణయాలు, వాటి వల్ల అందిన అభివృద్ధి ఫలాలు, అసలు ఎవరికి ఎంత మొత్తం ఖర్చు చేశారో ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో సమాధానం చెప్పాలని మనోహర్ డిమాండ్ చేశారు.

సుమారుగా 89 మంది సలహాదారులు ఉన్నారని, ఇసిఎంకు తన ప్రభుత్వంలో సలహాదారులు ఎంత మంది ఉన్నారో, వారి పేర్లేమిటో సిఎంకు కూడ తెలియదన్నారు. అసలు ఈ సలహాదారుల వివరాలను ప్రభుత్వం అత్యంత రహస్యంగా ఎందుకు ఉంచుతుందో కూడ బయటపెట్టాలని ఆయన కోరారు. గురువారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో మనోహర్ మీడియాతో మాట్లాడారు. ఇబ్బడి ముబ్బడిగా, ఏ అర్హత లేకున్నా, వైకాపా ప్రభుత్వం నియమించిన సలహాదారుల విషయంలో ప్రభుత్వం మొదట్లోనే కేసును ఎదుర్కొందని అన్నారు. సలహాదారుల సంఖ్య చూసి జిల్లా కలెక్టర్లకు కూడా సలహదారులను నియమిస్తారేమో అని గౌరవ హైకోర్టు ఆశ్చర్యపో >>2



### సీతానగరం శిరోముండనం కేసులో

## క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం పిఎస్ పరిధిలోని శిరోముండనం కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఉన్నత న్యాయస్ధానం తీర్పును గురువారం వెలువరించింది. గతంలో విచారణపై ఇచ్చినస్టేను ఎత్తివేసింది. ఇసుక రవాణాను అడ్డుకున్నాడంటూ ప్రసాద్ అనే వ్యక్తికి ప్రత్యర్థులు శిరోముండనం చేసారు. నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసారు. దీనిపై నిందితులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. ఆరోపణ నిరాధరమైనందున కేసునుకొట్టివేయాలని కోరారు. కేసు విచారణను చేపట్టిన ఉన్నత న్యాయస్ధానం శిరోముండనం ఫిర్యాదును తీవ్రంగానే పరిగణించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కేసును కొట్టివేయడం సాధ్యం కాదని తెల్చిచెప్పింది, విచారణ జరుగవలసివుందని స్పష్టం చేసింది. నిందితులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. గతంలో విచారణపై ఇచ్చిన స్టేను ఎత్తివేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

2-pg2exHMNWJQE.qxd:2-pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో బడ్జెట్ ప్రతులను పార్లమెంటుకు తరలిస్తున్న సిబ్బంది



గురువారం వర్షంలోనే పార్లమెంటుకు చేరుకున్న నిర్మలాసీతారామన్‌కు గొడుగు పడుతున్న సిబ్బంది



వర్షంలోనే పార్లమెంటు వద్ద పహారా కాస్తున్న భద్రతాదళాలు

# సంక్షేమ వికాస పద్దు

>> ఆర్థిక మంత్రి మూలధన వ్యయం మాత్రం 11.11 లక్షలకోట్లకు పెంచారు. గత బడ్జెట్‌లలో 7.5 లక్షలుమాత్రమే ఉన్న మూలధన వ్యయాన్ని ఈసారి 11.11 లక్షలకోట్లకు పెంచారు. అంటే స్థూల దేశీయోతనపత్తిలో 3.4శాతంగా కేటాయింపులు జరిపారు. మౌలికవనరుల వృద్ధి కారణంగా నిరుద్యోగం తగ్గుతుందన్న బలమైన విశ్వాసం ఆర్థిక మంత్రి వ్యక్తంచేసారు. అదేవిధంగా ఆర్థికలోటును 5.1శాతంగా ఉందని,. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లోటు 4.5శాతానికి తీసుకురావాలన్న ధృఢసంకల్పంతో పనిచేస్తున్నట్లుమంత్రి చెప్పారు. ప్రస్తుత సంవత్సరంలో ఆర్థికలోటు స్థూల దేశీయోత్పత్తిలో 5.8శాతంగా ఉంది. ఆర్థికరంగంలో తెచ్చిన సంస్కరణలు వృద్ధికారకం అవుతాయని మంత్రి తన బడ్జెట్‌ప్రసంగంలో పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లపాటు అనుకోనివిధంగా అభివృద్ధి సాధ్యం అవుతుందని, భారత్‌కు ఇవి సువర్ణ క్షణాలని పేర్కొన్న మంత్రి భావితరం సంస్కరణలన్నింటినీ రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించి చేస్తామన్నారు. భారత్ వాస్తవ జీడీపీ వృద్ధిపరంగాచూస్తే 2024-25లో ఏడుశాతానికి చేరుతుందని 2030నాటికి భారత్ ఏడుశాతం వృద్ధిని అధిగమిస్తుందని, ఆర్థికవ్యవస్థ ఐదులక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారగలదని ఆమె ధీమా వ్యక్తంచేసారు. ఇక కార్పొరేట్‌రంగానికి ప్రస్తుతం ఉన్న 30శాతం పన్ను చెల్లింపులను 22శాతానికి తగ్గించారు. అలాగే కొత్తగా ఏర్పాటుచేసిన పరిశ్రమలకు 15శాతం వరకూ పన్నురాయితీలను కూడాప్రకటించారు. ప్రంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని తెలిపారు. పరోక్షపన్నులపరంగా జిఎస్టీ రాబడులు డిసెంబరునెలలోనే 1.65 లక్షలకోట్లకు పెరిగాయని, వరుసగా ఏడునెలలు 1.6 లక్షలకోట్లు దాటాయన్నారు. మొత్తం రుణాలు కాకుండా రాబడులు 2024-25 సంవత్సరంలో 47.66 లక్షలకోట్లుగా ఉంటాయని,వ్యయాలు 30.70 లక్షలకోట్లుగా ఉండవచ్చని అంచనావేసారు. పన్నురాబడులే ఈ మొత్తం 26.02 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2025-26 సంవత్సరానికి ఆర్థికలోటు 4.5శాతంగా అంచనావేసారు. ప్రస్తుతం 5.1శాతంగా ఉంది. ఇక మార్కెట్లనుంచి సెక్యూరిటీలద్వారా ఈ సంవత్సరంలో 14.13 లక్షలకోట్లు, 11.75 లక్షలకోట్లు రాగలవని అంచనావేసారు. సవరించిన అంచనాల్లో రాబడులు 27.56 లక్షలకోట్లు అయితే వీటిలోపన్ను రాబడులే 23.24 లక్షలకోట్లుగా ఉన్నాయి. మొత్తం వ్యయాలపరంగా 44.90 లక్షలకోట్లుగా ఉన్నాయి. రెవెన్యూ రాబడులు 30.03 లక్షలకోట్లుగా ఉన్నాయి. బడ్జెట్ అంచనాలకంటే ఎక్కువగా ఉన్నాయి. 2047 నాటికి భారత్‌ను వికసిత్‌భారత్ అంటే అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దే కృషిలో భాగంగానే కేటాయింపులు, వ్యయాలమధ్య సమతుల్యతను పాటిస్తున్నట్లు చెప్పారు. అన్నింటికంటే ఏడుదశాబ్దాలనుంచి పన్నురిజిస్టర్లలో బకాయిలుగా ఉన్నవాటిని రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. ఇలాంటి వివాదాస్పద పన్ను డిమాండ్లవల్ల నిజాయితీగా పన్నులుచెల్లించేవారు ఆందోళన చెందుతున్నందున బకాయిలు 2009-10 నాటికి 25 వేల వరకూ ఉన్న బకాయిలు, 2010-11 నుంచి 2014-15వరకూ ఉన్న వాటికి 10 వేల రూపాయలు బకాయిలు రద్దవుతాయి. వీటివల్ల కోటిమందికిపైగా పన్ను చెల్లింపుదారులకు లబ్ధిచేకూరుతుంది.

భారత్‌లోని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులప్రవాహం 2014-23 వరకూ 596 బిలియన్ డాలర్లు వచ్చాయన్నారు. 2005-14 వరకూ వచ్చిన పెట్టుబడులతోపోలిస్తే రెండురెట్లు పెరిగాయన్నారు. నిరుపేదలు, మహిళలు, యువశక్తి, అన్నదాతలను దృష్టిలోపెట్టుకుని బడ్జెట్ రూపకల్పనచేసినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. యువత స్వయం ఉపాధికోసం లక్షకోట్లను కేటాయించామని, 50 ఏళ్లపాటు వడ్డీరహిత రుణాన్ని యువతకు అందించేలక్ష్యంగాపెట్టుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రాలకు అయ్యే మూలధన వ్యయం కొనసాగుతుందని, మొత్తం ఈ ఏడాది కూడా కేటాయింపులు జరుగుతాయని, 1.3 లక్షలకోట్లవరకూ కేటాయింపులు జరిపినట్లు తెలిపారు.కాగా బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులు కూడాపెరిగాయి. కేంద్ర తాత్కాలిక బడ్జెట్‌లో తాజాగా రక్షణరంగానికి సింహభాగం కేటాయింపులు జరిపారు. ఈరంగానికి 6.2 లక్షలకోట్లు కేటాయింపులుజరిపారు. సరిహద్దుల్లోభద్రత, ఆయుధ సంపత్తిని పెంచుకుని దేశభద్రతను దృష్టిలో ఉంచుకుని కేటాయింపులు పెంచారు.మౌలికవనరులరంగపరంగా పరితల రవాణాకు 2.78 లక్షలకోట్లు, రైల్వేలకు 2.55 లక్షలకోట్లు, వినియోగదారుల వ్యవహారాలు ఆహారం ప్రజాపంపిణీలకు 2.13 లక్షలకోట్లు, హోంశాఖకు 2.03 లక్షలకోట్లు, గ్రామీణాభివృద్ధికి 1.77 లక్షలకోట్లు, రసాయనాలు ఎరువులు 1.68 లక్షలకోట్లు,కమూనయనికేషన్లకు 1.37 లక్షలకోట్లు, వ్యవసాయం రైతు సంక్షేమానికి 1.27 లక్షలకోట్లుచొప్పున కేటాయింపులు జరిపారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:01/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 641347
2nd Prize Rs.7000/- 94131
3rd Prize Rs.3500/-
02971 05843 06347 10033 16967
21817 41121 50700 66955 77059
4th Prize Rs.200/-
0314 1146 1437 2038 2578 2652 3017
4079 6261 6262
5th Prize Rs.100/-
0751 2531 3335 3725 4115 7071 7306
9069 9376 9532
6th Prize Rs.50/-
0045 2301 3521 4381 6542 7497 8813
0135 2339 3668 4634 6572 7516 9319
0307 2415 3870 4692 6616 7638 9352
0368 2609 3928 4993 6826 7750 9413
0374 2673 3929 5009 6849 7903 9443
0495 2686 3954 5024 7058 8011 9486
0617 2792 4002 5394 7068 8022 9523
0893 2908 4195 5509 7088 8050 9583
1078 2940 4235 5839 7272 8278 9718
1093 2976 4262 5870 7291 8431 9881
1183 3026 4270 5904 7308 8442
1467 3100 4324 5924 7327 8449
1657 3111 4333 6118 7363 8482
1889 3227 4342 6301 7413 8574
2114 3240 4350 6402 7492 8605

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 964614
2nd Prize Rs.7000/- 72407
3rd Prize Rs.3500/-
01451 08770 13557 28453 33314
39867 41963 44415 77330 87918
4th Prize Rs.200/-
1934 2294 3607 3699 4323 5373 5455
7387 7439 9603
5th Prize Rs.100/-
0643 1483 2058 3204 4104 4620 5320
7258 8279 9310
6th Prize Rs.50/-
0306 1356 3042 5211 6590 8262 9064
0417 1410 3163 5258 6666 8278 9150
0422 1427 3270 5329 6692 8285 9164
0460 1540 3273 5338 6728 8305 9353
0491 1563 3593 5347 6729 8345 9490
0566 1591 3671 5658 7085 8440 9575
0701 1769 3703 5781 7285 8446 9623
0822 1804 3810 5923 7407 8648 9670
0893 1828 3826 5996 7470 8747 9738
0897 1887 4013 6005 7479 8852 9892
1000 2023 4248 6080 7715 8913
1090 2417 4311 6423 7886 8917
1207 2471 4525 6556 8079 8970
1209 2925 4549 6563 8087 9037
1248 3004 4995 6586 8160 9040

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:01/02/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 396485
2nd Prize Rs.7000/- 45925
3rd Prize Rs.3500/-
19360 23886 32431 37674 41992
45340 60748 67809 69688 79543
4th Prize Rs.200/-
1602 1617 3727 3982 4757 5743 5781
6656 9234 9606
5th Prize Rs.100/-
0362 1131 1394 2229 4514 5246 7437
7487 8407 9657
6th Prize Rs.50/-
0061 1123 2500 4497 6284 8204 9311
0086 1258 2658 4600 6326 8282 9416
0097 1503 2706 4811 6433 8362 9432
0101 1515 2809 4961 6468 8475 9505
0145 1633 2893 5106 6879 8481 9574
0225 1662 2923 5138 7147 8559 9704
0546 1842 3098 5247 7248 8578 9746
0599 1905 3421 5263 7410 8668 9749
0604 1948 3559 5329 7722 8812 9765
0738 2038 3652 5416 7731 8837 9861
0800 2288 3653 5443 7735 8873
0836 2331 3766 5512 7896 9085
0944 2347 4254 5565 7953 9167
1020 2360 4293 5790 7982 9213
1071 2374 4322 6076 8020 9283

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 285698
2nd Prize Rs.7000/- 70431
3rd Prize Rs.3500/-
00177 01295 32228 33101 45321
64115 70973 71643 75978 93784
4th Prize Rs.200/-
0872 2471 3956 6197 6592 6830 7370
7551 9427 9519
5th Prize Rs.100/-
0186 1145 1239 2777 3102 3749 6508
6650 9289 9929
6th Prize Rs.50/-
0105 1683 3069 4815 6755 7982 9242
0126 1808 3160 5013 6780 8091 9274
0178 1865 3426 5039 6795 8132 9296
0333 1965 3536 5073 6811 8169 9346
0342 2075 3750 5288 6851 8276 9601
0460 2222 3754 5398 6947 8280 9624
0681 2327 3861 5700 7039 8405 9793
0773 2360 4100 5719 7132 8468 9843
0799 2545 4223 5834 7165 8485 9866
0955 2613 4335 5920 7342 8754 9940
1049 2672 4565 6139 7421 9134
1200 2947 4589 6279 7624 9146
1451 2949 4629 6323 7790 9160
1514 2976 4699 6348 7847 9233
1678 3056 4706 6637 7927 9240

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:01/02/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 155283
2nd Prize Rs.7000/- 48270
3rd Prize Rs.3500/-
02919 09387 35833 43845 58275
59448 68537 68551 77664 86360
4th Prize Rs.200/-
2123 2346 3657 3804 3922 4698 4782
7166 8613 9335
5th Prize Rs.100/-
0444 1013 1399 2074 3220 4136 4915
7170 7813 9890
6th Prize Rs.50/-
0059 1991 3345 4403 5706 7085 8885
0175 2121 3406 4493 5722 7359 8898
0363 2145 3473 4512 5781 7480 9304
0496 2153 3479 4517 5817 7502 9326
0638 2273 3507 4540 5847 7528 9380
0670 2319 3559 4688 5882 7654 9572
0732 2341 3619 4784 5911 7693 9686
1017 2401 3666 4785 6238 7802 9737
1252 2453 3674 4914 6479 7810 9846
1393 2815 3817 5049 6517 8089 9999
1397 2871 3933 5076 6609 8221
1538 2986 4153 5300 6733 8424
1543 3135 4315 5301 6737 8459
1574 3262 4347 5480 6750 8787
1857 3288 4374 5513 6915 8804

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 742259
2nd Prize Rs.7000/- 45669
3rd Prize Rs.3500/-
00614 04940 09406 20726 22351
26055 50564 54875 76045 90450
4th Prize Rs.200/-
0175 0421 0530 0566 1859 5708 6132
7555 7595 8711
5th Prize Rs.100/-
0205 0876 3204 3235 3742 4660 5520
7225 8001 8371
6th Prize Rs.50/-
0030 1628 3098 4118 5835 6824 8991
0042 1662 3102 4195 5846 6893 9006
0092 1670 3136 4427 5986 6999 9255
0177 1794 3210 4453 6032 7104 9266
0258 1876 3299 4726 6137 7227 9287
0495 1919 3479 4793 6150 7327 9631
0757 2020 3609 4838 6170 7705 9656
0860 2285 3656 5048 6229 7763 9657
0998 2348 3736 5072 6234 8035 9903
1042 2404 3770 5128 6281 8157 9974
1049 2425 3877 5357 6327 8223
1139 2464 3879 5658 6363 8600
1414 2608 3904 5698 6402 8837
1415 2682 3981 5765 6748 8872
1512 2688 4091 5808 6796 8973

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:01/02/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 822272
2nd Prize Rs.7000/- 45861
3rd Prize Rs.3500/-
00413 22953 64356 69601 71711
74654 75798 80222 81025 95111
4th Prize Rs.200/-
0698 1622 1905 2146 2967 6559 7873
7916 8125 8694
5th Prize Rs.100/-
1382 1408 2853 3142 4122 5368 6970
8548 8598 8939
6th Prize Rs.50/-
0016 1811 3206 4688 5955 7456 8877
0068 1958 3284 4734 5999 7582 8908
0093 2035 3450 4964 6042 7599 8934
0288 2121 3478 4971 6407 7637 9046
0317 2357 3518 5113 6503 7726 9164
0511 2364 3525 5160 6521 7730 9354
0718 2576 3584 5231 6719 7849 9366
0780 2577 3673 5476 6759 7890 9395
1097 2582 3859 5488 6825 8004 9779
1332 2633 3874 5575 6892 8099 9924
1373 2643 3943 5597 6977 8379
1525 2864 3952 5601 7006 8434
1572 2980 3960 5708 7184 8577
1644 2992 4136 5747 7208 8582
1660 3146 4641 5938 7235 8695

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 564453
2nd Prize Rs.7000/- 27349
3rd Prize Rs.3500/-
04907 12677 33485 36402 37036
70999 72225 87789 92569 97175
4th Prize Rs.200/-
1760 3350 3394 4509 7470 7741 7819
8362 8882 9504
5th Prize Rs.100/-
0091 0874 2437 3330 3376 4289 4387
4917 8859 9257
6th Prize Rs.50/-
0127 1360 3131 4227 5700 7050 9153
0138 1449 3232 4269 5811 7144 9214
0190 1711 3311 4314 5846 7398 9268
0237 1741 3322 4500 5909 7528 9295
0264 1782 3366 4526 5964 7603 9425
0409 1880 3372 4580 6315 7618 9444
0528 2159 3458 4644 6422 7803 9495
0546 2313 3486 4800 6459 8379 9603
0748 2565 3493 4878 6469 8402 9799
0789 2669 3639 5104 6516 8568 9809
0883 2716 3806 5105 6580 8609
0932 2945 3838 5272 6604 8746
0958 3007 4100 5322 6644 8898
0990 3042 4142 5533 6959 8973
1272 3126 4175 5681 7030 9058

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:01/02/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 433641
2nd Prize Rs.7000/- 24166
3rd Prize Rs.3500/-
02245 05255 11134 24755 25041
39470 53707 75621 84807 87729
4th Prize Rs.200/-
0311 0651 1425 1838 2638 4872 6298
6465 7226 7682
5th Prize Rs.100/-
0320 2140 2400 2614 3073 3333 6769
7797 7848 7934
6th Prize Rs.50/-
0096 1561 3518 5032 6217 7166 8679
0192 1569 3703 5080 6374 7169 8776
0207 1650 3724 5127 6379 7213 8800
0209 1713 3823 5287 6382 7288 8836
0386 1890 3964 5302 6463 7339 8863
0440 1926 4107 5476 6489 7348 8983
0552 2039 4210 5643 6496 7433 9061
0646 2252 4224 5717 6559 7690 9367
0674 2254 4286 5718 6593 7776 9890
0789 2825 4386 5740 6683 7961 9987
0950 2959 4490 5770 6716 7985
0988 3159 4614 5788 6746 8149
1030 3312 4677 5867 6788 8216
1064 3370 4953 5925 6866 8309
1525 3376 4992 6174 6941 8337

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 938358
2nd Prize Rs.7000/- 63297
3rd Prize Rs.3500/-
08981 11752 20152 20382 63356
73069 87227 89849 92434 95351
4th Prize Rs.200/-
1593 2092 2290 4589 4712 5257 6201
6351 8359 8702
5th Prize Rs.100/-
0129 1423 1790 2864 5599 6824 7053
7107 8290 9747
6th Prize Rs.50/-
0102 1260 3355 4896 5648 7674 8835
0117 1486 3532 4905 5665 7717 8940
0217 1673 3705 4944 5804 7800 9284
0239 1771 3762 4956 5927 7821 9298
0267 1874 3780 4992 5949 7927 9314
0291 1923 3791 5044 6166 8043 9454
0339 1971 4164 5076 6281 8227 9481
0350 2078 4397 5078 6350 8282 9795
0440 2128 4552 5211 6391 8309 9936
0500 2249 4605 5212 6548 8356 9986
0607 3056 4615 5305 6701 8471
0841 3092 4640 5337 7209 8515
0881 3133 4675 5344 7306 8538
0984 3188 4769 5583 7330 8681
1166 3351 4787 5610 7333 8718

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:01/02/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 532969
2nd Prize Rs.7000/- 54715
3rd Prize Rs.3500/-
19321 21572 32324 43830 65402
65760 76985 87710 98563 98895
4th Prize Rs.200/-
0236 0638 0831 3632 4235 5146 5265
5338 6166 6729
5th Prize Rs.100/-
1149 1583 2162 3813 4745 4864 6095
7658 7769 8523
6th Prize Rs.50/-
0213 1615 2737 3749 5456 7162 8831
0400 1636 2775 3750 5475 7255 9132
0430 1651 2876 3799 5637 7394 9354
0596 1733 3060 3857 5766 7590 9428
0649 1785 3097 4035 5803 7596 9609
0662 1848 3288 4145 6000 7796 9853
0683 2049 3296 4410 6037 7835 9904
0791 2171 3398 4627 6272 8176 9935
0839 2172 3410 4807 6324 8243 9947
0892 2315 3459 4939 6325 8456 9965
1028 2336 3554 4995 6447 8461
1256 2558 3575 5011 6746 8577
1408 2575 3692 5081 6789 8580
1420 2591 3706 5138 6809 8615
1564 2708 3732 5352 6972 8727

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 929942
2nd Prize Rs.7000/- 64970
3rd Prize Rs.3500/-
18964 29199 31253 42186 53663
64432 75129 86319 97270 97846
4th Prize Rs.200/-
1068 2851 3339 4154 4631 6671 6947
7378 9179 9415
5th Prize Rs.100/-
1801 3755 3819 4697 5116 5175 5892
6310 6612 6695
6th Prize Rs.50/-
0208 2076 3296 5414 6528 7913 9424
0605 2118 3413 5471 6561 7945 9490
0860 2250 3422 5539 6705 7949 9639
0941 2359 3457 5658 6738 7968 9695
0964 2363 4181 5696 6805 7996 9697
1147 2439 4372 5907 7060 8006 9716
1247 2611 4505 5946 7241 8073 9817
1277 2678 4508 5977 7294 8344 9856
1465 2726 4564 6039 7318 8601 9929
1664 2752 4596 6131 7510 8609 9988
1757 2801 4702 6185 7650 8716
1822 2859 4978 6198 7652 8738
1835 2862 5011 6253 7724 8920
1965 2992 5339 6416 7839 8958
2053 3010 5374 6422 7882 9286

# వికసిత్ భారత్‌కు స్ఫూర్తి!

>> 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా భారత్ అవతరించేందుకు ఈ బడ్జెట్ ఒక గ్యారంటీ అని ప్రధానిమోడీ అన్నారు. అభివృద్ధి ఆధారిత బడ్జెట్ అని గ్రామీణమధనయతరగతి ప్రజల ఆకాంక్షలకు ఈ బడ్జెటటన అద్దం పట్టిందన్నారు. ఈ బడ్జెట్‌లోరైతులు మేలుకోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆదాయపు పన్ను రిమిషన్ స్కీమ్‌తో మధ్యతరగతికి చెందిన కోటిమందికి భారీ ఊరట లభిస్తుందని చెప్పారు. అన్ని రకాలుగా మౌలిక వనరులను, సదుపాయాలను రికార్డుసమయంలోనే కల్పిస్తున్నట్లు తెలిపారు.

భారత అభివృద్ధిలో అన్ని ప్రాంతాలు భాగస్వామనయం అవుతున్నాయని, వన్‌నేషన్ వన్ మార్కెట్‌వల్లద్రవ్యోల్బణం అదుపులోకి వచినచందని, ఉన్నత విద్యాభివృద్ధిలో మహిళల సంఖ్య పెరిగిందని, 25కోట్లమందిని పేదరికంనుంచి విముక్తికల్పించినట్లు ప్రధాని అన్నారు. ఈ బడ్జెట్ యువభారత ఆకాంక్షలకు ప్రతిబింబం అని సాంకేతిక రంగంలో పరిశోధన, సృజనాత్మకతకోసం లక్షకోట్లనిధిని ఏర్పాటుచేసామని, అలాగే బడ్జెట్‌లో చెప్పిన మూలధన వ్యయంతోమౌలిక సదుపాయాలకల్పనతోపాటుయువకు ఉద్యోగ సృష్టికూడా జరుగుతుందని మోడీ అన్నారు. పీఎం ఆవాస్‌యోజనకింద ఐదేళ్లలో రెండుకోట్ల ఇళ్లనిర్మాణం జరుగుతుందని, మహిళలను లక్షాదికారుల్నిచేసేపథకం మూడు కోట్లమందికి విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్‌భారత్‌పరిధిలోకి ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలను చేరుస్తున్నట్లు తెలిపారు. సామాన్యపౌరులపై భారం పడకుండా జీవనశైలిని మరింత సులభతరంచేయడం ఈ బడ్జెట్‌ముఖ్య ఉద్దేశ్యమని ప్రధాని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో భారీగా తహసీల్దార్ల బదలీ

## జోనులు వారిగా సుమారు 600ల మంది బదలీ

**విజయవాడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రికఎన్నికల పూర్వనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 600లమంది తహసీల్దార్‌లను బదిలీ చేస్తున్నారు.వీరి బదిలీని ధృవీకరిస్తూ భూపరిపాలన ప్రధాన కమీషనర్ ఉత్తర్వులు జారీ చేసారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఈ బదిలీలను చేపట్టారు. ఈ బదిలీలు జోనులు వారిగా జరుగుతున్నాయి.జోన్-1లో 137మంది, జోన్-2లో 170మంది, జోన్-3లో 154 మంది.జోన్-4లో 249 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తున్నారు.మూడేళ్లలకు మించి ఒక ప్రాంతంలో ఉన్న తహసీల్దార్లుతో పాటు,ఇతర నిబంధనలను అనుసరించి పలువురు తహసీల్దార్లును బదిలీ చేసారు.

# ఖర్చు రూ. 680 కోట్లు

>> యిందని మనోహర్ గుర్తుచేశారు.. సలహాదారులు కూడ ప్రజాసేవకు నియమితులైనవారే అని, అంతా తగిన అర్హతలు ఉన్నవారినే నియమించామని కూడ ప్రభుత్వం తెలియజేసిందన్నారు. ప్రభుత్వం ఆయా శాఖల వారీగా ఏ నిర్ణయం తీసుకున్నా , సలహాదారులను అడిగే తీసుకుంటున్నామని తెలిపిందని, ప్రభుత్వం వారివివరాలను మాత్రం బయటపెట్టటం లేదన్నారు.

సలహాదారులు సైతం సిఎంను, ప్రభుత్వ అధికారులను కలవలేని దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు. దీంతోనే వైకాపా నియమించిన సలహదారుల్లో కొందరు రాజీడపలేని వ్యక్తులు ఉన్నారని, వారు రాజీనామా చేసి వెళ్లిపోయారని తెలిపారు. సుభాష్‌గార్గ్, రామచంద్రమూర్తి, జుల్ఫీప వంటివారు ఈ ప్రభుత్వం తమ సలహాలు ఎవరూ వినేవారే లేరని తెలుసుకుని వెళ్లిపోయారని అన్నారు. అయితే వైకాపా ప్రభుత్వంలో 'తమ' అనుకున్న వారి కోసం వేతనాలు, వారి ఖర్చులు, ఇతర సిబ్బంది ఖర్చుల కోసం రూ.680 కోట్లు వెచ్చించారని అన్నారు. వీరి ఇచ్చిన సలహాలు ఏంటి? దానివల్ల తీసుకున్న పాలసీలు ఏంటో? ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

అసలు ఇప్పటికీ ఎంత మంది సలహదారులున్నారు? వారికి నెలవారీ అవుతున్న ఖర్చులు, వారిచ్చిన సలహాలు, సూచనలపై ప్రజలకు ప్రభుత్వం శాసన సభ వేదికగా సమాధానం చెప్పాలన్నారు. 89 మంది సలహాదారుల్లో సిఎంకు ఎంత మంది తెలుసోకూడా చెప్పాలన్నారు. హైకోర్టు కూడ ఇది అనవసర ఖర్చు, అనవసర హంగామా అని ప్రభుత్వ తీరుని తప్పుపట్టిందని మనోహర్ గుర్తుచేశారు. సమాంతర పాలన తీసుకొచ్చేందుకు రూ.680 కోట్లు దానికి వెచ్చించటం అంటే మాటలు కాదన్నారు.

# ఎన్ఎస్‌పి అప్పగింత

>>తుది నిర్ణయం త్రిసభ్యకమిటీదే ఉండబోతుంది. తెలంగాణ ఇఎన్‌సి మురళీధర్‌రావు సమావేశం అనంతరం మాట్లాడుతూ కృష్ణా నది జలాలలో 50శాతం వాటాను తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ ఇప్పటికీ చేస్తున్నామని ప్రకటించారు. సమావేశంలో నీటి వాటాలపై నిర్ణయాలు జరగలేదని ఏమైనా ఇబ్బందులు వుంటే చర్చిండానికి ఢిల్లీవేదిక ఉందని ఆయన పేర్కొన్నారు. నీటి ఔట్‌లెట్‌లు అప్పగించడానికి రెండు రాష్ట్రాలు ఆమోదించాయి.జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్వహణపై చర్చ జరగలేదు.నీటి విడుదల బాధ్యతనుకూడా త్రిసభ్యకమిటీకి అప్పగించామని ఆయన వెల్లడించారు. తెలంగాణ డిమాండ్లపై కేంద్రానికి లేఖను కూడా రాశామని ఆయన గుర్తుచేశారు. ఇప్పటి వరకు తెలంగాణ ఎన్ఎస్‌పి ప్రాజెక్టుపై అజమాయిషీ ఉండేదని శ్రీశైలంపై ఆంధ్రప్రదేశ్ అజమాయిషీ ఉండేదని ఇక నుంచి కృష్ణానది యాజమాన్య బోర్డు పరిధిలో ఈ రెండు జలాశయాలు ఉండబోతున్నాయి. కృష్ణాబోర్డు ఆధ్వర్యంలో ప్రాజెక్టు భద్రత కూడా సిఆర్‌పిఎఫ్ పహారాతో చేపట్టనున్నారు.కెఆర్ఎంబి పరిధిలో ఉన్న 15 ప్రాజెక్టులు కూడా బోర్డు పరిధిలోకి వెళ్తాయి. తెలంంగాణ పరిధిలో 9 ఔట్‌లెట్‌లు, ఏపి పరిధిలో ఆరు ఔట్‌లెట్‌లు ఉన్నాయి. బోర్డు పాలన అంశాలు సజావుగా సాగేందుకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 40:45శాతంలో సిబ్బందిని కూడా కేటాయించాల్సి వుంటుంది.

**ఎపికి మార్చిలో ఐదు టిఎంసిలు ఏప్రిల్‌లో ఐదు టిఎంసిలు నీటి విడుదల : ఎపి ఇఎన్‌సి నారాయణరెడ్డి**

ఆంధ్రప్రదేశ్‌కు మార్చిలో ఎడమ కాలువద్వారా రెండు టిఎంసిలు, కుడికాల్వ ద్వారా మూడు టిఎంసిలు నీటి విడుదలకు ఒప్పుకున్నారని ఎపి ఇఎన్‌సి నారాయణరెడ్డి తెలిపారు. ఏప్రిల్‌లో ఐదు టిఎంసిలు ముందుగానే ఏపికి కేటాయింపులు ఉన్నాయని దీనికి తెలంగాణ ఒప్పుకొందని ఆయన తెలిపారు. త్రిసభ్యకమిటి ప్రోటోకాల్ మేనేజ్‌మెంట్ చూసుకుంటుందని అది కూడా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన వివరించారు. కృష్ణాబోర్డు యాజమాన్యంకు అప్పగించడం మాకు ఏలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు. వరదతో వచ్చే కృష్ణా జలాలపై చివరి కింది రాష్ట్రంకు హక్కులు సహజంగానే ఉంటాయని 50శాతం నీటి వాటా తెలంగాణ అడుగనులేదు బోర్డు సమ్మతిచెప్పను లేదని ఆయన కొట్టిపారేశారు.

# ఇన్‌చార్జిల మార్పుపై ఇంకా కసరత్తు

>> ర్థులపైనా ఉత్కంఠ కొనసాగుతోంది. బాపట్లకు రావెల కిశోర్‌బాబును ప్రకటిస్తారని టాక్ నడుస్తోంది. గుంటూరు అభ్యర్థిగా పరిశీలనలో ఉమ్మారెడ్డి వెంకటరమణ పేరు పరిశీలనలో ఉంది అంటున్నారు. ఆరో జాబితాలో ఎలాంటి సంచలనాలు ఉండబోతున్నాయ్? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కాకినాడ (ఎంపీ) - చలమలశెట్టి సునీల్, మచిలీపట్నం (ఎంపీ) - సింహాద్రి రమేష్‌బాబు, తిరుపతి(ఎంపీ)- మద్దెల గురుమూర్తి, అవనిగడ్డ - సింహాద్రి చంద్రశేఖర్‌రావు, సత్యవేడు(ఎస్సీ) - నూకతోటి రాజేష్, అరుకు వేలి (ఎస్టీ) - రేగం మత్స్య లింగం, నర్సారావుపేట (ఎంపీ) - పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ అయిదవ జాబితాలో ఇన్‌చార్జీలుండగా.ఆరవ జాబితాలో మరో11మంది ఇన్‌చార్జీలను చేర్చి వచ్చే సోమవారం విడుదల చేసారు.ఈ నెల 3వ తేదిన సిద్ధం దెందులూరు సభ జరుగుతున్న నేపథ్యంలో మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ హైదారాబాద్ వెళ్ళిపోయారు.ఆయన వ్యక్తిగత పనుల కారణంగా ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నట్లు చెబుతుండటంతో,అక్కడ ఎంపీ కేశినేని నాని నేరుగా ఏర్పాట్లు చూస్తున్నారు.అనుకున్నట్లు వసంత టీడీపీలో చేరితే ఇక్కడ రంగంలోకి సీఎం వ్యక్తిగత వ్యవహారాల ఇన్‌చార్జీ తలశిలరఘురామ్‌ను తీసుకుని వచ్చే అవకాశం ఉంది.ఆశించినట్లు జోగికి మైలవరం సీటు దక్కకపోవచ్చు.

# రూ. 7 లక్షలు

>> పన్నులు చెల్లించాల్సి వచ్చేంది. ఇపుడు 2023-24 సంవత్సరంలోను, 2024-25 సంవత్సరంలో కొత్తపన్ను విధానంఎంచుకునే వారికి న్ను మినహాయింపు 2.5 లక్షలనుంచి మూడు లక్షలకు పెంచారు. ఇది పాత బడ్జెట్‌లో పొందుపరిచినదే. సెక్షన్ 87(ఎ)ప్రకారం ఏడు లక్షలవరకూ ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అధిక ఆదాయం కలిగిన వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకు సర్‌ఛార్జిని తగ్గించారు. రూ.ఐదు కోట్లకు మించి ఆదాయం ఉన్నవారికి 37శాతం సర్‌ఛార్జి వస్తిస్తుండగా 25శాతానికి తగ్గించారు. పన్నుచెల్లింపుదారులు కొత్తపన్ను, లేదా పాతపన్ను విదానంలో ఏదో ఒకదానిని మాత్రమే ఎంచుకునే వీలుంది. పన్ను రిటర్నులు దాఖలుచేసే సమయంలో వెబ్‌సైట్‌లో కొత్తపన్నువిధానమే డిఫాల్ట్‌గా వస్తుంది. పాతపన్నుల విధానంలో 50వేలవరకూ ప్రామాణికతగ్గింపును అనుమతించారు. ఇపుడు కొత్త పన్ను విధానంఎంచుకున్న వారికి కూడా ఇదే పన్ను మినహాయింపు వర్తిస్తుంది. ప్రతిపాదిత కొత్తపన్న విధానంలో మూడు లక్షలవరకూ పన్నుల్లేవు. మూడునుంచి ఆరులక్షలవరక ఐదు, 6 నుంచి 9 లక్షలవరకూ పదిశాతం, 9నుంచి 12 లక్షలు 15, 12 నుంచి 15 లక్షలవరకూ 20శాతం ఆపై ఆదాయం ఉన్నవారికి 30శాతంగా నిర్ణయించినట్లు బడ్జెట్ వివరాలు పేర్కొంటున్నాయి. అయితే ఆదాయపు పన్ను కొత్త పద్ధతిలో ఉన్నవారికి మాత్రమే ఏడు లక్షలవరకూ ఎటువంటి పన్ను ఉండదని స్పష్టంచేసారు. ప్రస్తుతం దేశంలోని ప్రజల సగటు వాస్తవిక ఆదాయం 50శాతం పెరిగిందని అన్నారు.పన్నువివాదాల్లో చిక్కుకుని సుదీర్ఘకాలంగా ఉన్న స్వల్పమొత్తాల బకాయిలను రద్దుచేస్తున్నారు. 2009-10 మధ్య రూ.25 వేలవరకూ ఉన్న డిమాండ్‌నోటీసులు విత్‌డ్రా చేసారు. 2010-11 నుంచి 2014 వరకూ 15 ఆర్థికసంవత్సరాలమధ్య రూ.10వేలవరకూ ఉన్న డిమాండ్‌నోటీసులను రద్దుచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 02-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
సప్తమి సా.4.03, స్వాతి తె.5.56
వ.ఉ.9.54-11.39,దు.ఉ.9.04-9.49
2) మ.12.52-1.37, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యులను కలుసుకుంటారు. రుణాలు చేస్తారు

**వృషభం :** మీరు అనుకున్న ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**మిథునం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు

**కర్కాటకం :** మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు. నూతన అవకాశాలు లాభిస్తాయి.

**సింహం :** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఋణాలు వసూలు అవుతాయి.

**కన్య :** ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు.

**తుల :** పెద్దల సలహాలు తీసుకుంటారు. ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం :** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**ధనుస్సు :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మకరం :** వాహనయోగం పొందుతారు. నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తారు. దైవదర్శనం.

**కుంభం :** బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**మీనం :** తీర్థయాత్రలు,ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వస్తులాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్



# 2024 - కేంద్ర మధ్యంతర బడ్జెట్

# వచ్చే ఐదేళ్లలో మరింత ప్రగతి

## సుస్థిర అభివృద్ధికి ఆర్థిక విధానాలే అజెండా

## బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో అద్భుత ప్రగతిని సాధించబోతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రకటించారు. సుస్థిర అభివృద్ధి అజెండాగా ఆర్థికవిధానాలుంటా యన్నారు. పార్లమెంటులో గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నుప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌ప్రసంగంలో ప్రజాస్వామ్యం, భౌగోళిక స్వరూపం, భిన్నత్వంలో ఏకత్వం త్రయానికి దేశప్రజల ఆకాంక్షలను సాకారంచేసే సత్తా ఉంద న్నారు. గడచిన పదేళ్లలో గుణాత్మక మార్పులు వచ్చాయన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంస్కరణలు మంచి ఫలితాలిస్తున్నాయ న్నారు. భవిష్యత్తుపై ఆశతో దేశప్రజలున్నారు. ఉచిత రేషన్ ఇస్తున్నామని, సుమారు 80 కోట్ల మందికి లబ్దిచేకూరుతున్నదని రైతులకు కనీస మద్దతుధర ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచే స్తున్నట్లు తెలిపారు. సామాజిక న్యాయం గతంలో నినాదంగా మాత్రమే ఉందని, మేం దాన్ని అమలుచేసి చూపిస్తున్నట్లు తెలిపారు. వ్యవస్థీకృత అసమానతలు నిర్మూలిస్తున్నట్లు తెలిపారు. పేదలు, మహిళలు,యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టిపెట్టిందని, గడచిన పదేళ్లలో 25కోట్లమందిని పేదరికం నుంచి విముక్తికల్పించామన్నారు. పిఎం స్వనిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరుచేసామని, మరో 2.3 లక్షలమందికి కొత్తరుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రత్యక్ష నగదు బదిలీద్వారా జన్‌ధన్‌ఖాతాలకు రూ.34 లక్షలకోట్లు బదిలీచేసామన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7 లక్షలకోట్లు ఆదా అయిందని తెలిపారు. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్లమంది యువకులకు నైపుణ్య శిక్షణ అందించామని, పీఎం ముద్రయోజన కింద 22.5 లక్షలకోట్లు విలువచేసే 43 కోట్లరుణాలు మంజూరుచేసామన్నారు. అదే విధంగా 11.8 కోట్లమందికి ఏటా పిఎం కిసాన్ నిధిద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. పిఎం ఫసల్‌బీమా యోజన కింద నాలుగు కోట్లమంది రైతులకు పంటబీమా సాయం అందుతోందన్నారు.

జాతీయ విద్యావిధానం అమలుకు వచ్చాక మూడువేల ఐటిఐలు,ఏటు ఐఐటిలు, 16 ట్రిపుల్ ఐటిలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటుచేసామని నిర్మలా సీతారామన్ తెలిపారు. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28శాతం పెరిగిందన్నారు.పన్నుల వ్యవస్థలో తెచ్చిన కీలక సంస్కరణల వల్ల పన్నుచెల్లింపుదారుల సంఖ్య పెరిగిందన్నారు. డిజిటల్ ఇండియా నేడు భారత్ ఆర్థిక వ్యవస్థ సంఘటితం అవడానికి ఎంతోకీలకంగా నిలిచిందన్నారు. మూలధన పెట్టుబడులకు గిఫ్ట్ ఒక ప్రధాన మార్గం అయిం దన్నారు. ద్రవ్యోల్బణం అదుపులోకి వచినచందని, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్‌భారత్ విజన్ అని ఆశావహ జిల్లాల అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం చేస్తుందని, తూర్పున ఉన్న రాష్ట్రాలు భారత అభివృద్ధిలో కీలకభూమిక పోషించే విధంగా కృషిజరుగుతున్నదని ఆర్థికమంత్రి వివరించారు.

# 300 యూనిట్ల సోలార్ విద్యుత్ ఉచితం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. డిజిటల్ రూపంలోనే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతా రామన్ ఇది ప్రజల బడ్జెట్ అని, గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ అద్భుత ప్రగతిని సాధించిందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సార థ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీస్తుం దని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశం లోని ప్రజలందరి అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని, గత పదేళ్లలో భారతదేశ ఆర్థిక పరి స్థితి ఉన్నతస్థాయికి చేరుకుందని నిర్మలా సీతా రామన్ పేర్కొన్నారు. ఇక బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. కరెంట్ కష్టాలులేని దేశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. దేశంలో కోటి ఇండ్లపై సోలార్ సెటప్స్‌ను ఏర్పాటు చేస్తామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ప్రతి ఇంటికి 300 యూనిట్ల సోలార్ విద్యుత్ ఉచితంగా అందిస్తామని బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీని వల్ల ప్రతి కుటుంబానికి ప్రతి సంవత్సరం 15వేల నుంచి 18వేల రూపాయలు ఆదా అవు తుందని ఆమె పేర్కొన్నారు. దేశంలోని ప్రజల కరెంటు కష్టాలను, కరెంటు ఛార్జీల బాదుడును తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటనతో అర్థమవుతుంది. అయితే సోలార్ సెటప్స్ వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్తులో ప్రజల అవసరాలకు పోగా మిగిలిన విద్యుత్తును పంపిణీ సంస్థలకు విక్రయించవచ్చు అని నిర్మలా సీతారామన్ తెలిపారు. అంతేకాకుండా గత పదేళ్లలో అందరికీ ఇల్లు, గ్యాస్, నీళ్లు ఇచ్చామని శతాబ్దంలోని అతిపెద్ద సంక్షోభం అయిన కరోనాను ఎదుర్కొన్నామని అభివృద్ధిని సాధించా మని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్ ఇదే తమ మంత్రమని నిర్మలాసీతారామన్ తెలిపారు.

# వచ్చే ఐదేళ్లలో 2 కోట్ల పక్కాగృహాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** లోక్‌సభ ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్ 2024 ప్రకటనలో అద్దె ఇళ్లలో నివసించే వారితో పాటు మురికివాడలు లేదా అనధికార కాలనీల్లో నివసించే వారి కోసం ప్రభుత్వం గృహనిర్మాణ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించారు. అందరికి హౌసింగ్ మిషన్ కింద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, అర్బన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన రూరల్ లేదా గ్రామీణ పథకాలు ఉన్నాయి. పిఎంఎవై, రూరల్ కింద 30 మిలియన్ల ఇళ్లను నిర్మించారని, కుటుంబాల సంఖ్య పెరగడం వల్ల తలెత్తే డిమాండ్‌ను తీర్చడానికి వచ్చే ఐదేళ్లలో 20 మిలియన్స్ లేదా 2 కోట్ల ఇళ్లను చేపట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మధ్య తరగతి ప్రజల కోసం కొత్త గృహనిర్మాణ పథకంపై, అర్హులైన మధ్యతరగతి ప్రజలు స్వంత గృహా లను కొనుగోలు చేయడానికి లేదా నిర్మించడానికి ప్రభుత్వం గృహనిర్మాణ పథ కాన్ని ప్రారంభిస్తుందని కేంద్ర మంత్రి వెల్లడిం చారు. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకానికి కేంద్ర బడ్జెట్ 2023లో ఏకంగా రూ.79000కోట్లు కేటాయించింది. ఇది అంతకు ముందు ప్రవేశపెట్టగా బడ్జెట్ కంటే 66 శాతంఎక్కువ. ఇందులో అందరికీ హౌసింగ్ మిషన్‌ను వేగవంతం చేయడానికి పిఎంఎవై, అర్బన్‌కు రూ.25,103 కోట్లు కేటాయించారు. మిగిలిన మొత్తం పిఎంఎవై రూరల్ పథకానికి కేటాయించారు.

# 58 నిమిషాల్లోనే ప్రసంగం పూర్తి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన బడ్జెట్‌పరంగా ఈసారి ఆర్థిక మంత్రి కొన్ని ప్రత్యేకతలు మూటగట్టు కున్నారు. ప్రత్యేకించి గతంలో ఎన్నడూలేని విధంగా ఆమె బడ్జెట్‌ప్రసంగం 58 నిమిషాల్లోనే ముగించారు. ఆమె బడ్జెట్‌ప్రధాన ప్రసంగాన్ని ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. గంట లోపే ఆమెప్రసంగం ముగించారు. 58 నిమిషాల్లోనే ముగించి అతి స్వల్పవ్యవధి ఉన్న బడ్జెట్ ప్రసంగంచేసిన మంత్రిగా రికార్డు సాధించారు. ఇప్పటివరకూ నిర్మలా సీతా రామన్ ఆరు బడ్జెట్‌లుప్రవేశపెట్టారు. 2023లో ఆమె బడ్జెట్‌ప్రసంగం 87 నిమిషాల పాటు కొనసాగింది. 2017లో రెండు గంటల 17 నిమిషాలు, 2020లో 2.40 గంటలు, 2021లో 1.50 గంటలపాటు ఆర్థికమంత్రి ప్రసంగం జరిగింది. 2022లో 93 నిమిషాలు కొనసాగితే 2023లో 87 నిమిషాలుకొన సాగింది. ఈసారిమాత్రం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో 58 నిమిషాలపాటుమాత్రమే ప్రసంగం నడిచింది. అత్యంత సుదీర్ఘ సమయం భారీ నిడివి ఉన్న బడ్జెట్‌ప్రసంగాన్ని నిర్మలా సీతారామన్ 2020లో 2.40 గంటలపాటు కొనసాగించారు.



గురువారం బడ్జెట్ సమర్పణకు ముందు రాష్ట్రపతి ముర్ముతో ఆర్థికమంత్రి సీతారామన్, శాఖ అధికారులు

## వందే భారత్ స్థాయికి 40వేల సాధారణ కోచ్‌లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు 40వేల సాధారణ బోగీలను వందే భారత్ ప్రమాణాలకు అనుగుణంగా మార్చనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ ప్రకటన చేశారు. దేశ ఆర్థికాభివృద్ధికి భారతీయ రైల్వే ఒక చోధక శక్తిగా పేర్కొన్న విత్త మంత్రి, ఆ శాఖను మూడు ప్రధాన ఆర్థిక కారిడార్‌లుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మొదటిది, 'ఇంధన, ఖనిజాలు, సిమెంట్ నడవా' కాగా, రెండోది 'నౌకా అనుసంధాన నడవా', మూడోది 'ట్రాఫిక్ డెన్సిటీ కారిడార్' (రవాణా సాంద్రత నడవా)గా పేర్కొన్నారు. వీటిని ప్రధాని 'గతిశక్తి పథకం' కింద గుర్తించి వివిధ మార్గాల ద్వారా అనుసంధానించనున్నట్లు తెలిపారు. రవాణా సాంద్రత నడవాల ద్వారా ప్యాసింజర్ రైళ్ల కార్యకలాపాలు మెరుగుపరిచి వేగవంతమైన, సురక్షితమైన రైలు సర్వీసులు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందులో భాగంగా వందే భారత్ వంటి సెమీ-హైస్పీడ్ రైళ్లను ఇప్పటికే రైల్వే శాఖ ప్రవేశపెట్టింది. విడతల వారీగా వీటి సర్వీసులను దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది.

## • మూలధన వ్యయం రూ. 11.11 లక్షల కోట్లు • గత బడ్జెట్ కంటె పెరిగిన కేటాయింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎన్నికల వ్యయం ముందు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మరోసారి మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారించింది. 2024 ఆర్థిక సంవత్స రానికి గాను తాత్కాలిక బడ్జెట్‌లో మూలధన వ్యయాన్ని మరింత పెంచింది. గతేడాదితో పోలిస్తే 11.11 శాతం మేర కేటాయింపులు పెంచి రూ.11.11 లక్షల కోట్లు కేటాయించింది. ఈ మేరకు ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. 2022,23 బడ్జెట్‌లో రూ.7.36 లక్షల కోట్లుగా ఉన్న మూలధన వ్యయం 2023,24లో ఏకంగా 30 శాతం పెంచి రూ.10 లక్షల కోట్లకు చేర్చిన సంగతి తెలిసిందే. రైల్వేను మూడు కారిడార్లుగా అభివృద్ధి చేయనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఎనర్జీ, మినరల్, సిమెంట్ కారిడార్, పోర్ట్ కనెక్టివిటీ కారిడార్స్, హై ట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల సరకు రవాణా సామర్థ్యం మెరుగ వడంతో పాటు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. 40 వేల సాధారణ బోగీలను వందే భారత్ స్థాయికి తీసుకురావడం ద్వారా ప్రయాణి కుల భద్రత, సౌకర్యాలు మెరుగుకానున్నాయని చెప్పారు. దేశంలో ఎయిర్‌పోర్టుల విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధిని వేగవంతం చేయను న్నట్లు నిర్మలాసీతారామన్ ప్రకటించారు. గత పదేళ్లలో విమానాశ్రయాలు రెట్టింపు చేసి 149కి పెంచినట్లు తెలిపారు. దేశీయ విమానయాన సంస్థలు వెయ్యి కొత్త విమానాలకు ఆర్డర్ పెట్టినట్లు వివరించారు. ప్రపంచంలోనే పౌరవిమానయాన రంగంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఉడాన్ స్కీమ్ ద్వారా 517 కొత్త రూట్లు అందుబాటులో వచ్చాయని, 1.3 కోట్ల మంది ప్రయాణికులు ఆయా మార్గాల్లో ప్రయాణం సాగించారని చెప్పారు. జాతీయరహదారుల కోసం బడ్జెట్‌లో ఈసారి రూ.2.78 లక్షల కోట్లు కేటాయించారు. 2023,24 బడ్జెట్‌లో ఈ మొత్తం రూ.2.70 లక్షల కోట్లుగా ఉంది. ఎన్‌హెచ్‌ఎఐకి బడ్జెట్‌లో రూ.1.67 లక్షల నుంచి రూ.1.68 లక్షల కోట్లకుకేటాయింపులు పెంచారు.

దేశంలో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ వే రహదారుల నిర్మాణ బాధ్యతను ఎన్‌హెచ్‌ఎఎల్, నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు చూస్తుంటాయి. దేశంలో విద్యుత్ వాహనాలకు ఊతం ఇచ్చేందుకు ఛార్జింగ్ మౌలిక వసతుల కల్పన, తయారీని ప్రోత్సహించేందుకు నిర్ణయించింది. ఛార్జింగ్, తయారీ మౌలికవసతులను ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ముఖ్యంగా ప్రజారవాణాకు వినియోగించే ఇ-బస్సులకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు.

# వ్యవసాయానికి 1.27 లక్షల కోట్లు

## ఎరువులు, రసాయనాలకు రూ.1.68 లక్షల కోట్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 మధ్యంతర బడ్జెట్‌లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. రైతులపై వరాల జల్లు కురిపించింది. అంతేకాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలు, రైతుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా వ్యవసాయం, రైతుల సంక్షేమానికి 1.27 లక్షల కోట్ల రూపాయ లను కేటాయింపులు చేసింది. మద్దతు ధరలు, పెట్టుబడి రాయితీలతో రైతులకు పలు ప్రయోజ నాలు కల్పించింది. పశుపోషణ, మత్స్య సాగు, పాడి పరిశ్రమ రుణాలకు ప్రాధాన్యం ఇచ్చింది. మోదీ సర్కార్ 11.8 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం పరిధిలోకి తెచ్చి ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించింది. అలాగే 4.5 కోట్ల మందికి బీమా సౌకర్యాన్ని ఇప్పటికే కల్పించింది. అలాగే సాగుకు అవసర మైన ఎరువులు, క్రిమి సంహారిక మందులు, రసాయనాల నిమిత్తం 1.68 లక్షల కోట్ల రూపా యలను బడ్జెట్‌లో కేటాయిపులుజరిపింది. నూతన పరిజ్ఞానం, మార్కెట్ వ్యవస్థ అనుసం ధానంతో వ్యవసాయ రంగాలకు కొత్త ఆదాయ మార్గాలకు రూపకల్పన చేసింది. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతను తీసుకొచ్చి పంటల ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా కొత్త విధానాలను అందుబాటులోకి తీసుకురా నుంది. అంతేకాకుండా వృధాను అరికట్టి రైతు లకు అధిక ఆదాయాన్ని సమకూర్చే పథకాలను అమలు చేయనుంది. వ్యవసాయ ఉత్పత్తుల కోసం గిడ్డంగులు, ప్రాసెసింగ్ కోసం ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు నూనె గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఒక కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ఇదే సమ యంలో వ్యవసాయ అనుబంధ రంగం పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రణాళిక రూపొందిం చింది. రాష్ట్రీయ డెయిరీ ప్రాసెసింగ్, గోకుల్ మిషన్ ద్వారా డెయిరీ ప్రాసెసింగ్‌కు ఆర్థిక సహాయాన్ని అందించనుంది. వికేంద్రీకృత నిల్వ సామర్థ్యాన్ని రైతుల కోసం గోవర్ధన్ పథకం కింద కొత్తగా 500 వేస్ట్ టు వేల్త్ బయోగ్యాస్ ప్లాంట్లను నిర్మిస్తామని ప్రకటించింది. ఇందు కోసం 10 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. వచ్చే మూడేళ్లలో కోటి మంది రైతులు సేంద్రియ వ్యవసాయం చేసేందుకు వీలుగా 10 వేల బయో ఇన్‌ఫుట్ రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేయనుంది.


**CSB Bank** — Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 201 | SALUR | PEDAPALLI TULASIRAMU | 4641034 | 1 | 123066.68 | 26 |
| 202 | SALUR | MARIPI SRINIVASARAO | 4641054 | 1 | 62112.86 | 13.5 |
| 203 | SALUR | ADHADA GOVIND RAO | 4645754 | 1 | 68469.37 | 14.2 |
| 204 | SALUR | BOTTA SATYANARAYANA | 4667711 | 1 | 16510.07 | 3.8 |
| 205 | SALUR | BISAPU NEELIMA | 4671537 | 1 | 20388.63 | 12.8 |
| 206 | SALUR | DASYAM SATEESH KUMAR | 4675927 | 1 | 38597.12 | 10.5 |
| 207 | SALUR | MEDURI VIJAYAKRISHNA MURTHY | 4675963 | 1 | 209482.8 | 44.5 |
| 208 | SALUR | MOTARPALLI SREENIVASULU | 7365565 | 2 | 401488.67 | 84 |
| 209 | SALUR | MAJJI KANUPURI | 7366045 | 1 | 113880.28 | 26.7 |
| 210 | SALUR | GANDHAM LEELA KUMARI | 7379023 | 2 | 441915.32 | 89.6 |
| 211 | SALUR | RUDRAKSHULA SATYANNARAYANA | 7408832 | 1 | 221350.29 | 47.1 |
| 212 | SALUR | NAINA GANESH | 7416697 | 1 | 63302.72 | 12.8 |
| 213 | SALUR | KONADA SANDHYA RANI | 7421247 | 1 | 192840.75 | 39.2 |
| 214 | SALUR | NAGIREDDI SURYANALINI | 7481006 | 1 | 300439.42 | 62.4 |
| 215 | SALUR | TILLAPUDI VARALAXMI | 7651312 | 1 | 1072756.04 | 220.6 |
| 216 | SALUR | GANTA GOWRU NAIDU | 7705032 | 1 | 644873.83 | 129.8 |
| 217 | SALUR | BELLANA GOVINDA | 7732090 | 1 | 246948.78 | 52.6 |
| 218 | SALUR | SANTHOSH KUMAR GULAMAJJI | 7739914 | 1 | 1116784.2 | 232.6 |
| 219 | SALUR | DUMPA BHASKARARAO | 7752090 | 2 | 301957.77 | 66.7 |
| 220 | S KOTA | VELUCHURI SAI KUMAR | 4358295 | 1 | 146427.53 | 31.1 |
| 221 | S KOTA | K V NARAYANA | 4360534 | 1 | 176851.04 | 37.16 |
| 222 | S KOTA | MADAM RAVIKIRAN | 4379155 | 1 | 53748.42 | 11.3 |
| 223 | S KOTA | JANA SURESH | 4428086 | 1 | 51763.01 | 10.9 |
| 224 | S KOTA | BODDU PRIYANKA | 4477639 | 1 | 89815.38 | 18.7 |
| 225 | S KOTA | BODDU SIVA | 4478817 | 1 | 56353.41 | 12 |
| 226 | S KOTA | KOLLA SANYASI NAIDU | 4479728 | 1 | 33702.19 | 7.91 |
| 227 | S KOTA | MUSINANA SRIDEVI | 4482785 | 1 | 180923.93 | 37.81 |
| 228 | S KOTA | KOTTHA RAMESH | 4485447 | 1 | 69695.42 | 14.7 |
| 229 | S KOTA | KATTA SIVA PRASAD | 4487413 | 1 | 185811.8 | 38.9 |
| 230 | S KOTA | PINISETTI JAGADI ESWARI | 4489488 | 1 | 60349.38 | 12.5 |
| 231 | S KOTA | ALAMANDA RAJU | 4501187 | 1 | 219976.06 | 47.09 |
| 232 | S KOTA | POTNURU LAXMI | 4516877 | 1 | 72454.13 | 20.3 |
| 233 | S KOTA | KARATH KANNAN KAVITHA | 4520886 | 1 | 33523.85 | 7 |
| 234 | S KOTA | KOTYADA RAMANAMMA | 4528018 | 1 | 77223.13 | 16 |
| 235 | S KOTA | SAMMANGI GOWRI SANKAR | 4528318 | 1 | 30673.06 | 6.7 |
| 236 | S KOTA | PINISETTI VASU | 4533310 | 2 | 238002.43 | 49.9 |
| 237 | S KOTA | HANUMANSETTY SANYASISETTY | 4536325 | 1 | 111648.49 | 23.9 |
| 238 | S KOTA | DURGASI PRASAD | 4546504 | 1 | 53536.86 | 11.2 |
| 239 | S KOTA | GEDALA KOTIBABU | 4547812 | 1 | 104314.22 | 21.9 |
| 240 | S KOTA | EMANDI SRINIVASARAO | 4557639 | 1 | 52014.69 | 10.8 |
| 241 | S KOTA | SINGAMPALLI ARJUNAMMA | 4558623 | 1 | 61326.39 | 18.2 |
| 242 | S KOTA | MUMMULURI NARENDRA | 4561262 | 1 | 138123.96 | 29.4 |
| 243 | S KOTA | DASARI RAMACHANDRRAO | 4566238 | 1 | 56426.06 | 12 |
| 244 | S KOTA | MAMIDI GOWRI | 4567080 | 2 | 283604.66 | 59.2 |
| 245 | S KOTA | MANGALAGIRI RAVI | 4568882 | 1 | 34961.64 | 7.5 |
| 246 | S KOTA | DONSANA SANDHYA | 4575638 | 1 | 111206.05 | 24.9 |
| 247 | S KOTA | DUDDU BHARATHI | 4585223 | 1 | 207713.57 | 43.6 |
| 248 | S KOTA | MADDELA JANARDHANARAO | 4585495 | 4 | 991883.25 | 225.3 |
| 249 | S KOTA | VEMALI SATHOSH NAIDU | 4587994 | 1 | 55323.74 | 11.6 |
| 250 | S KOTA | KARU RAMAKRISHNA | 4591063 | 2 | 146978.4 | 31.1 |
| 251 | S KOTA | KANDUKURI MOHAN HARSHA | 4594489 | 1 | 155224.58 | 32 |
| 252 | S KOTA | GUJJELA RAMA NAIDU | 4598513 | 1 | 53659.58 | 11.4 |
| 253 | S KOTA | KILAPARTHI MUTYALA NAIDU | 4608588 | 1 | 191560.36 | 39.6 |
| 254 | S KOTA | YACHALAPU SANYASI NAIDU | 4625820 | 1 | 86091.07 | 18 |
| 255 | S KOTA | SIMMA DEMUDAMMA | 4637079 | 1 | 867971.43 | 180.9 |
| 256 | S KOTA | KADARI VARA PRASAD | 4640261 | 1 | 131869.16 | 31.5 |
| 257 | S KOTA | PATRANA KALYANBABU | 4645437 | 1 | 115895.29 | 24.2 |
| 258 | S KOTA | DARAPUREDDI NARAYANAMMA | 4645644 | 1 | 156647.16 | 32.6 |
| 259 | S KOTA | REPAKA VENKATA BHAGAVAN | 4647085 | 1 | 110493.16 | 23 |
| 260 | S KOTA | KORADA CHINNA APPALARAJU | 4647175 | 2 | 303552.23 | 63.6 |
| 261 | S KOTA | BAKA KASULU | 4649470 | 1 | 160286.79 | 32.3 |
| 262 | S KOTA | BADNAINI SANYASIDEMUDU | 4650434 | 1 | 27737.14 | 6.1 |
| 263 | S KOTA | KARTHAKANNAN DIVYA DARSHINI | 4652179 | 2 | 412304.02 | 86.22 |
| 264 | S KOTA | KALLA MANIKANTA | 4654738 | 1 | 97252.83 | 24.5 |
| 265 | S KOTA | RAVADA YERNIBABU | 4660164 | 1 | 50565.78 | 15.2 |
| 266 | S KOTA | PIRIDI JAYA PRAKASH | 4664004 | 1 | 179383.01 | 38.5 |
| 267 | S KOTA | KUSUMANCHI NARASINGARAO | 4669128 | 1 | 114897.73 | 23.6 |
| 268 | S KOTA | KUSUMANCHI SATYA SANTOSH SRINIVASA RAO | 4669130 | 2 | 272979.52 | 56.8 |
| 269 | S KOTA | MULAGADA KUMARI | 4669430 | 1 | 75580.48 | 20.43 |
| 270 | S KOTA | NIMMAKAYALA ARAVINDH | 4670241 | 1 | 20570.14 | 5.2 |
| 271 | S KOTA | JONNADA VINAY | 4672493 | 1 | 153516.78 | 34.5 |
| 272 | S KOTA | BOMMULURI DHARMA RAO | 4674603 | 1 | 212275.23 | 54.5 |
| 273 | S KOTA | POLAVARAPU PRAKASH | 4694044 | 1 | 123553.1 | 52.8 |
| 274 | S KOTA | VABBINA SATHEESH | 7343290 | 1 | 174270.53 | 37.3 |
| 275 | S KOTA | GANAPATHIRAO CHEKKA | 7354153 | 1 | 105154.1 | 39 |
| 276 | S KOTA | JAGANI SAI SAMPATH KUMAR | 7356406 | 2 | 328159.57 | 71.2 |
| 277 | S KOTA | GOKEDA SWAMY NAIDU | 7358175 | 1 | 259252.75 | 64 |
| 278 | S KOTA | KAMPARA VENKATA RAMANA | 7400258 | 1 | 172436.51 | 35.4 |
| 279 | S KOTA | GALLA RAMANA | 7401397 | 1 | 242374.05 | 59.22 |
| 280 | S KOTA | MEDISETTI RAJU | 7404923 | 1 | 33337.69 | 7 |
| 281 | S KOTA | KADAVANTI BHARGAVA | 7415583 | 2 | 191111.5 | 39.87 |
| 282 | S KOTA | PONNADA GOVINDA | 7417047 | 1 | 193858.8 | 46.61 |
| 283 | S KOTA | PASAGADA RAJU | 7453454 | 1 | 69641.88 | 14.5 |
| 284 | S KOTA | TELUGANTI SRINU | 7463231 | 1 | 68469.37 | 14.4 |
| 285 | S KOTA | BOBBILI LAKSHMI | 7479920 | 1 | 136697.45 | 28.7 |
| 286 | S KOTA | SARIPALLI VENKATA CHINNA BABU | 7481725 | 1 | 292404 | 61.5 |
| 287 | S KOTA | NANIGIRI NAGARAJU | 7537633 | 1 | 747056.32 | 156.1 |
| 288 | S KOTA | VINNAKOTA VIJAYA KUMAR | 7558351 | 1 | 62622.07 | 13 |
| 289 | S KOTA | POLAMARASETTI CHANDRASEKHAR | 7565301 | 1 | 571121.97 | 119.8 |
| 290 | S KOTA | KOLUPURI GANAPATHI | 7569278 | 1 | 171083.71 | 34.94 |
| 291 | S KOTA | VYKUNTAM SRINU | 7579918 | 1 | 628181.09 | 129.4 |
| 292 | S KOTA | YADLA GOVINDA | 7585618 | 1 | 366395.92 | 76.35 |
| 293 | S KOTA | KOLA NARASINGARAO | 7609925 | 1 | 150383.07 | 32.4 |
| 294 | S KOTA | KOLA VENKATA KRISHAN KIRAN | 7622277 | 1 | 121569.81 | 27.5 |
| 295 | S KOTA | REESU RAMULAMMA | 7661720 | 1 | 311207.1 | 65.3 |
| 296 | S KOTA | NOWDASARI RAJESH | 7668981 | 1 | 246221.08 | 49.7 |
| 297 | S KOTA | ALLADA RAVANA BABU | 7709735 | 1 | 576370.28 | 120.1 |
| 298 | S KOTA | SHAIK KAREEM | 7733455 | 2 | 300962.15 | 61.6 |
| 299 | S KOTA | THANDRINGI SRINIVASARAO | 7745410 | 1 | 2349063.22 | 482.1 |
| 300 | S KOTA | INJE LAKSHMI | 7748652 | 1 | 298070.57 | 62.5 |

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 301 | S KOTA | LATTALA KRISHNA AYYAPPA | 7755470 | 1 | 1080458.93 | 229 |
| 302 | S KOTA | YANDAPALLI MURALI KRISHNA | 7756201 | 1 | 239020.72 | 50.1 |
| 303 | S KOTA | MUMMULURI SOWMYA REKHA | 7756662 | 1 | 397295.94 | 83 |
| 304 | KOTHAVALASA | AMANAPU YERNIBABU | 4365539 | 1 | 17316.92 | 5.3 |
| 305 | KOTHAVALASA | MUDAPAKA RAMANAMMA | 4367279 | 1 | 119122.75 | 35.5 |
| 306 | KOTHAVALASA | PILLA UDAY KUMAR | 4395546 | 1 | 88960.53 | 18 |
| 307 | KOTHAVALASA | KARRI RATNA KUMARI | 4401789 | 1 | 80134.7 | 22 |
| 308 | KOTHAVALASA | BODDU SAILAJA | 4404060 | 1 | 63132.75 | 17.3 |
| 309 | KOTHAVALASA | PILAKA SOWJANYA | 4407224 | 1 | 70173.33 | 17.5 |
| 310 | KOTHAVALASA | PEDIREDLA RAJESH | 4409572 | 1 | 1185737.66 | 250 |
| 311 | KOTHAVALASA | GORLE NARAYANAMMA | 4418338 | 1 | 180671.13 | 37.2 |
| 312 | KOTHAVALASA | SANTHOSH KUMAR PATNAIK P | 4427490 | 1 | 37515.41 | 10.5 |
| 313 | KOTHAVALASA | GORRIPATI SANNI BABU | 4441695 | 2 | 2024944.16 | 434.3 |
| 314 | KOTHAVALASA | MUMMANA MARESH | 4457012 | 1 | 117107.27 | 24.3 |
| 315 | KOTHAVALASA | LAGI SETTY RAMANAMMA | 4468452 | 1 | 202165.33 | 43.7 |
| 316 | KOTHAVALASA | PEETALA APPALANAIDU | 4480177 | 1 | 185984.45 | 39.9 |
| 317 | KOTHAVALASA | KINTADA SRINU | 4480707 | 1 | 136679.48 | 29.6 |
| 318 | KOTHAVALASA | KADAGALA RAMANA | 4506293 | 1 | 222889.2 | 47.2 |
| 319 | KOTHAVALASA | RANDI SOMASEKHAR | 4508644 | 2 | 232599.57 | 47.1 |
| 320 | KOTHAVALASA | SWAYAMPAKALA RAMU | 4518382 | 1 | 49113.04 | 10.8 |
| 321 | KOTHAVALASA | PEDIREDLA LAXMI | 4528051 | 1 | 248045.39 | 60 |
| 322 | KOTHAVALASA | YERNAGULA ROHIT KUMAR | 4542421 | 1 | 329234.91 | 67.7 |
| 323 | KOTHAVALASA | DOKALA VENKATARAMANA | 4550291 | 1 | 192257.99 | 48.8 |
| 324 | KOTHAVALASA | BANDARU SIMHADRI DORA | 4557658 | 1 | 200713.94 | 40.6 |
| 325 | KOTHAVALASA | BHAVIRI SRINIVASARAO | 4560927 | 1 | 615214.41 | 132.3 |
| 326 | KOTHAVALASA | SEREDDI GOVINDA | 4613804 | 1 | 48176.41 | 9.7 |
| 327 | KOTHAVALASA | DEGALA MUTHYALAYYA | 4620921 | 1 | 45590.24 | 9.7 |
| 328 | KOTHAVALASA | ALLADA PRAMEELA TULASI RANI | 4640771 | 1 | 209613.91 | 42.3 |
| 329 | KOTHAVALASA | KATIPALLI DURGA | 4641499 | 1 | 165460.47 | 37.7 |
| 330 | KOTHAVALASA | BONUGU NAGAMANI | 4643576 | 1 | 220750.81 | 45.3 |
| 331 | KOTHAVALASA | KATTAMURI MANGA | 4644954 | 1 | 171277.4 | 34.6 |
| 332 | KOTHAVALASA | DEVARAPU RAJESWARI | 4645852 | 1 | 183502.16 | 37.4 |
| 333 | KOTHAVALASA | AKULA SHESHAYAMMA | 4647194 | 1 | 75827.73 | 15.3 |
| 334 | KOTHAVALASA | TADI KRISHNAVENI | 4647225 | 1 | 204143.82 | 43.3 |
| 335 | KOTHAVALASA | NEKKALA GOWRINAIDU | 4651220 | 1 | 24418.69 | 5 |
| 336 | KOTHAVALASA | VUTA GOWRU NAIDU | 4655870 | 1 | 54735.33 | 17.5 |
| 337 | KOTHAVALASA | BANDI SATYANARAYANA | 4656689 | 1 | 76121.12 | 22.5 |
| 338 | KOTHAVALASA | VINJARAPU LAXMI | 4661068 | 1 | 109561.49 | 22.3 |
| 339 | KOTHAVALASA | DASARI PAIDINAIDU | 4662346 | 1 | 212600.75 | 52.4 |
| 340 | KOTHAVALASA | VANAMOJI DILEEP KUMAR | 4662817 | 1 | 112917.57 | 23.1 |
| 341 | KOTHAVALASA | AVVARI VENKATARAO | 4664474 | 1 | 43805.16 | 11 |
| 342 | KOTHAVALASA | PEDIREDLA KANAKARAJU | 4668248 | 2 | 172748.8 | 46.6 |
| 343 | KOTHAVALASA | MUPPALA VENKATA KURMARAO | 4669279 | 1 | 23026.98 | 5.4 |
| 344 | KOTHAVALASA | GUDE SUREKHA | 4672595 | 1 | 84894.54 | 18.4 |
| 345 | KOTHAVALASA | MAMIDI RAMBABU | 4691774 | 1 | 40095.33 | 10 |
| 346 | KOTHAVALASA | KOTHALA WILLIAM KERI | 7354826 | 1 | 159694.03 | 43.8 |
| 347 | KOTHAVALASA | GOKEDA JAGANADHAM | 7391316 | 1 | 107784.48 | 22 |
| 348 | KOTHAVALASA | BHUMIREDDI SANKARARAO | 7394704 | 1 | 242544.33 | 49 |
| 349 | KOTHAVALASA | LADI SUSANTA PATRO | 7414040 | 1 | 2188839.83 | 446.7 |
| 350 | KOTHAVALASA | MIDATANA KRISHNA | 7415616 | 1 | 211200.45 | 52.8 |
| 351 | KOTHAVALASA | RAVALAPUDI GOVINDARAO | 7426840 | 1 | 57750.14 | 14 |
| 352 | KOTHAVALASA | PAILA BUTCHAYYA | 7446100 | 2 | 2539549.87 | 551.4 |
| 353 | KOTHAVALASA | BONTALA VENKATA RAO | 7458397 | 1 | 411560.85 | 84 |
| 354 | KOTHAVALASA | SARAMANDA DURGA BHAVANI | 7476253 | 1 | 49471.42 | 10.2 |
| 355 | KOTHAVALASA | SILLA MURALIDHARA RAO | 7496173 | 1 | 1160475.19 | 250.4 |
| 356 | KOTHAVALASA | PAILA BALAJI | 7504957 | 1 | 786963.92 | 162 |
| 357 | KOTHAVALASA | KANAVAREDDY BANGARUBABU | 7508418 | 1 | 108239.41 | 28.2 |
| 358 | KOTHAVALASA | REDDY PYDAMNAIDU | 7515539 | 1 | 94004.05 | 19.1 |
| 359 | KOTHAVALASA | CHUKKA SATYANARAYANA | 7528697 | 1 | 399961.81 | 81 |
| 360 | KOTHAVALASA | SILLA KAMALAKARA RAO | 7585949 | 1 | 1358015.12 | 280.7 |
| 361 | KOTHAVALASA | MAJJI RAMANA | 7616748 | 1 | 976940.55 | 200.6 |
| 362 | KOTHAVALASA | NAGUBILLI KRISHNA | 7629666 | 3 | 1351237.52 | 278.8 |
| 363 | KOTHAVALASA | MUPPIDI PRAMODA DEVI | 7635283 | 1 | 257077.17 | 63 |
| 364 | KOTHAVALASA | POTHURI RAMAKRISHNA RAJU | 7693443 | 1 | 297795.62 | 60.8 |
| 365 | KOTHAVALASA | DODDI RAVI KISHORE | 7744275 | 2 | 1967552.86 | 403.2 |
| 366 | KOTHAVALASA | DUBBIREDDI SATTIBABU | 7744454 | 1 | 533324.01 | 111.5 |
| 367 | KOTHAVALASA | PILLA VENKATARAMANA | 7748625 | 1 | 319212.45 | 65 |
| 368 | KOTHAVALASA | P SUYESHA MARTINA | 7748872 | 1 | 1646454.55 | 356.3 |
| 369 | KOTHAVALASA | SHAIK NAGOOR BABU | 7752267 | 1 | 322168.46 | 72.8 |
| 370 | KOTHAVALASA | POLAMARASETTI SIRISHA | 7754349 | 2 | 1082362.16 | 227.9 |
| 371 | KOTHAVALASA | GUDISI SANYASAMMA | 7756107 | 1 | 218486.46 | 47.2 |
| 372 | KOTHAVALASA | KAPUDASI SREEVANI KIRANMAYEE | 7756276 | 1 | 491402.19 | 104.3 |
| 373 | KOTHAVALASA | YERNAGULA MADHAVARAO | 7756638 | 1 | 286659.17 | 59 |
| 374 | SRIKAKULAM | CHILAKALAPALLI DESUBABU | 4319541 | 2 | 55519.24 | 11.3 |
| 375 | SRIKAKULAM | ASAPU SHANMUKHA RAO | 4370307 | 1 | 196166.29 | 40.1 |
| 376 | SRIKAKULAM | BONE PRAKASARAO | 4407614 | 1 | 30909.34 | 6.3 |
| 377 | SRIKAKULAM | DALI SRINU | 4424763 | 1 | 27713.7 | 6.2 |
| 378 | SRIKAKULAM | EEDHU JANAKI RAM RAM | 4456705 | 1 | 145558.98 | 31.7 |
| 379 | SRIKAKULAM | VUNGARALA LEELARANI | 4468720 | 1 | 110934.59 | 23.2 |
| 380 | SRIKAKULAM | MURAKALA RAMESH | 4480872 | 1 | 254718.74 | 57.68 |
| 381 | SRIKAKULAM | DUMMU RAMU | 4480884 | 1 | 367994.18 | 79.02 |
| 382 | SRIKAKULAM | KANDYANA CHAKRAPANI | 4483165 | 1 | 169309.27 | 40 |
| 383 | SRIKAKULAM | THOTTADI BHEEMARAJU | 4489170 | 1 | 468028.77 | 95.1 |
| 384 | SRIKAKULAM | BOLLA CHINNARAO | 4492385 | 1 | 124727.77 | 28.2 |
| 385 | SRIKAKULAM | PARLA ROJA | 4506563 | 4 | 556575.61 | 118.56 |
| 386 | SRIKAKULAM | YENDA RAMINAIDU | 4513275 | 1 | 163499.77 | 34 |
| 387 | SRIKAKULAM | NAVIRI RAJESWARA RAO | 4531421 | 1 | 15593.27 | 3.18 |
| 388 | SRIKAKULAM | SONGALA VENKATARAMANA | 4532927 | 1 | 141445.95 | 32.1 |
| 389 | SRIKAKULAM | MANDALI SAIRAM | 4535093 | 3 | 358087.67 | 81.82 |
| 390 | SRIKAKULAM | BODDEPALLI SIVA | 4542174 | 1 | 161648.76 | 33.48 |
| 391 | SRIKAKULAM | GUDIVADA SARATH KUMAR | 4548087 | 1 | 162763.45 | 33.45 |
| 392 | SRIKAKULAM | PATINA GOWRISANKARA RAO | 4549237 | 1 | 151625.49 | 33.2 |
| 393 | SRIKAKULAM | MODALAVALASA SRAVANI | 4549249 | 1 | 142267.55 | 28.74 |
| 394 | SRIKAKULAM | MURALI KRISHNA BOIANA | 4549851 | 1 | 82727.98 | 16.7 |
| 395 | SRIKAKULAM | KORAPAKA RAMESH | 4559730 | 1 | 18664.42 | 4.17 |
| 396 | SRIKAKULAM | NAYANA SRINIVASA REDDY | 4564831 | 1 | 59161.41 | 12.2 |
| 397 | SRIKAKULAM | VYSYARAJU VENKATALAKSHMI | 4567020 | 1 | 159030.01 | 32.1 |
| 398 | SRIKAKULAM | ANDHAVARAPU MANIKANTA | 4591914 | 1 | 19139.61 | 4.25 |
| 399 | SRIKAKULAM | NAZEER AHAMED KHAN | 4597355 | 1 | 30802.66 | 7 |
| 400 | SRIKAKULAM | POTNURU RANJIT KUMAR | 4597789 | 1 | 60556.12 | 12.38 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

SRIKAKULAM | 02 February 2024

## శ్రీనివాస్ ఎక్కడున్నా అభివృద్ధి కోసం పని చేస్తాడు : అయినంపూడి



నక్కపల్లి, ఫిబ్రవరి1, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సచివాలయ కార్యదర్శి శ్రీనివాస్ లాంటి వ్యక్తి ఎక్కడున్నా ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆ దశలోనే వేంపాడు సచివాలయం అభివృద్ధిలో ముందడుగు వేసిందని పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు మణిరాజు అన్నారు. ఇటీవల ఉత్తమ సేవలో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కార్యదర్శిగా పనిచేస్తున్న మజ్జి శ్రీనివాసరావు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రశంసలందుకోవడం పట్ల ఆయనను సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఎంపిటిసి కుంచే మధు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వార్డు సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ మజ్జి శ్రీనివాస్ మా గ్రామానికి పంచాయతీ కార్యదర్శిగా రావడం మా అందరి అదృష్టమని అన్నారు. ఎంపిటిసి మధు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని చేయాలనుకున్న పని పదిసార్లు పరిశీలన చేసుకొని అనుకున్న సమయానికి పని పూర్తి చేసే వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేష్ ఏడిద సూర్యనారాయణ, పళ్ళ నాగరాజు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో తీవ్రమైన కరువు నెలకొని ఉంది. దీని కారణంగా కూలీలకు చేయడానికి పనులు లేక పస్తులతో జీవిస్తున్నారు. గురువారం నక్కపల్లి మండలం గునుపూడి గ్రామంలో జరిగిన ఉపాధి కూలీల సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కన్వీనర్ ఎం.రాజేష్‌లు మాట్లాడుతూ వెంటనే అధికారులు స్పందించి, కూలీలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని మండలం మొత్తం అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభించాలని కోరారు. ఈకార్యక్రమంలో గునిపూడి మాజీ సర్పంచ్ మాసా జోగారావు, వాతాడ అప్పారావు, మాసా యేసుబాబు, పల్లా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశపర్చిన బడ్జెట్ : సిపిఎం

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ తీవ్ర నిరాశ నిస్పృహలకు గురిచేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి సంబంధించిన ఎలాంటి ప్రతిపాదనలు బడ్జెట్లో లేవు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో కొనసాగించే విషయం గానీ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, నిర్వాసితుల విషయం గాని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీలు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, అమరావతి రాజధానికి నిధులు, విభజన హామీల ప్రస్తావన వంటి తదితర ఏ అంశాలు ఈ బడ్జెట్లో లేకపోవడమంటే ఆంధ్ర ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలంతా ముందుకు రావాలని, వైసిపి, టిడిపి, జనసేన సహా అన్ని పార్టీలు ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సిపిఎం డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ గత 10 ఏళ్లు విషాదంగానే ఉందని ఈ బడ్జెట్‌లో 99 శాతం ప్రజలకు ఎలాంటి ఉపశమనం లేదు. బడా కార్పొరేట్లకు వికాసం, సామాన్యులకు విషాదం మిగిలింది అన్నారు. ప్రభుత్వ రంగ ఆస్తులన్ని అంబానీ, అదాని లాంటి బడాకార్పొరేట్‌లకు కట్టబెట్టడానికే మోడీ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చింది. నిరుద్యోగులకి తీవ్రంగా అన్యాయం చేశారన్నారు. ధరల పెంపుదలతో ప్రజలపై భారాలు పెరిగాయి. ప్రత్యక్ష పన్ను రాయితీలన్నీ కార్పొరేట్ కంపెనీలకి ఇచ్చి పెంపుదల భారం అంతా మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతి, ఉద్యోగవర్గాలపై వేశారని అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య, పేద ప్రజల సాధారణ ప్యాసింజర్ రైళ్ళను భవిష్యత్‌లో పూర్తిగా తొలగించి వాటి స్థానంలో వందేభారత్ రైళ్ళను తీసుకొచ్చి రైళ్ళ ప్రయాణం నుంచి సామాన్యులను, పేదలను దూరం చేయనున్నారని ఈ బడ్జెట్ స్పష్టం చేసిందని చెప్పారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధిహామీ పథకంకు ఈ బడ్జెట్‌లో కేవలం 86వేల కోట్లు మాత్రమే కేటాయించారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఈ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగమని అర్థమవుతుందన్నారు. వ్యవసాయం రంగం, విద్య, ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, ఎస్సీ, ఎస్టీలు, ఇతర పథకాలకు కేటాయింపులు తక్కువగా వున్నాయి. మహిళలు, పిల్లల పథకాలకు నిధులు తగ్గించారు. ఎరువులు, ఆహార సబ్సిడీలను ప్రయోజనం లేదన్నారు.

## నక్కపల్లిలో టిడిపి ప్రచారం....

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



నక్కపల్లి గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నక్కపల్లి మండల గ్రామ శాఖ అధ్యక్షులు అద్దూరి లోవరాజు ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో గురువారం గాంధీ నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఉమ్మడి పెట్టిన మేనిఫెస్టోను తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 ఆడబిడ్డ నిధి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు దీపం పథకం పేరుతో ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20వేలు ఆర్థిక సాయం ఇంటింటికి మంచి నీరు పథకాలపై తెలియజేశారు. బాబు తోనే మంచి భవిష్యత్తు ఉందని బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మహిళలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మీసాల ఉమామహేశ్వరరావు, బూత్ ఇంచార్జ్ దేవరపు లోవ లోవరాజు, బూత్ ఇంచార్జ్ పెద్దిరెడ్డి రమేష్, బూత్ ఇంచార్జి కొప్పిశెట్టి వీరబాబు, రమణ, అప్పారావు, సుబ్బారావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి గురుకులం ఇంగ్లీష్ మాధ్యమంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త


ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యములో నిర్వహించబడుచున్న డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల,కళాశాల (బాలికలు), నక్కపల్లిలో 5వ తరగతి ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరము ఇంగ్లీష్ మాధ్యమంలో ప్రవేశం కొరకు విద్యార్థినుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సువర్ణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. అర్హులైన విద్యార్థినులు ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశాలకు ఎస్.సి, ఎస్.టి విద్యార్థులు 01.09.2011 నుండి 31.08.2015 మధ్య జన్మించి ఉండాలి. ఓ.సి, బి.సి, ఎస్.సి కన్వెర్టెడ్ క్రిస్టియన్ (బి.సి-సి) విద్యార్థులు, 01.09.2013 నుండి 31.08.2015 మధ్య జన్మించినవారై ఉండాలని. విద్యార్థినులు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో ఏదైనా ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థలలో 2023-24 విద్యా సంవత్సరమునందు 4వ తరగతి నిరవధికంగా చదువు పూర్తి చేసి ఉండాలని. తల్లిదండ్రుల వార్షిక ఆదాయము ఒక లక్ష రూపాయలకు మించి ఉండరాదని తెలిపారు.

**ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు....**

ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేయాలనుకునే విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరమునందు మనదు పదవ తరగతి పరీక్షకు హాజరవుతున్న వారు అర్హులుగా పరిగణలోకి తీసుకుంటున్నామని అన్నారు. 30, 31-08-2024 నాటికి విద్యార్థుల వయసు 17సం.లు దాటరాదని ఇది గమనించాలని కోరారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఒక లక్ష రూపాయలకు మించకూడదని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విధానం వివరాలను తెలియజేస్తూ సంస్థలో 2023-24 విద్యా సంవత్సరమునందు. 4వ విద్యార్థినులు ఏదైనా దగ్గరలో ఉన్న మీ సేవ, నెట్ సెంటర్ లేదా దగ్గరలో ఉన్న గురుకులములు సంప్రదించి ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో, స్టడీ సర్టిఫికెట్లతో ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వీటికి సంబంధించిన వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు 7995601141, 7901333569 కార్యాలయ పనివేళల్లో మాత్రమే అందుబాటులో ఉంటారని గమనించాలని కోరారు. ఎందుకు సంబంధించిన పరీక్ష సమయం 5వ తరగతి, ఉదయం 10గం. నుండి 12గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం మధ్యాహ్నం 2 నుండి 4.30 గంటల వరకు నిర్వహిస్తామని చెప్పారు.

## ఆడారి తులసిరావు ఘన నివాళులు...

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



విశాఖ డైరీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నివాళులర్పించారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి పట్టంలో గురువారం జరిగిన ఆడారి తులసిరావు జయంతి సందర్భంగా తులసి తీర్థం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు చందవాడ ఎంపీటీసీ సభ్యులు గంట తిరుపతిరావు, సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, కొలుకులూరి సురేష్ వర్మ, తల్లా భార్గవ్ ఉన్నారు.



**మాజీ మంత్రివర్యులు, జనసేన పార్టీ నాయకులు కొణతాల రామకృష్ణను జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు గురువారం విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిసి మీతో పని చేయడానికి ముందుంటామని ఆయనతో మాట్లాడిన దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)**

## ఇంటర్ విద్యార్థిని కిడ్నాప్ చేసిన వ్యక్తి అరెస్ట్



హుకుంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఇంటర్ విద్యార్థిని కిడ్నాప్ చేసిన వ్యక్తి అరెస్ట్ చేశామని ఎస్సై బీ సతీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం సన్యాసమ్మ పాలెం గ్రామానికి చెందిన వంతల హేమామాలిని అనే విద్యార్థిని అరకువెలి కాలేజీలో ఇంటర్ బైపిసి ప్రథమ సంవత్సరం చదువు తుంది. సంక్రాంతి పండుగ సెలవులు నిమిత్తం ఇంటికి వచ్చి జనవరి 22న తిరిగి అరకు బయలుదేరింది. ఆరోజు నుండి కనిపించకపోవడంతో బంధువుల ఇళ్లకు వారి స్నేహితులకు ఎంతగా వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో విద్యార్థిని తండ్రి వంతాల తౌడంరాజు హుకుంపేట పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి అమ్మాయి ఆచూకీ కనుగొని జనవరి 29న విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగించారు. విద్యార్థినికి మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసిన చీడికాడ మండలాం, చీడికాడ గ్రామానికి చెందిన, కింతాడ సంతోష్ అనే వ్యక్తిని అరెస్టు చేశామని తెలిపారు. అతనిపై పోక్సో చట్టం, కిడ్నాపింగ్, చీటింగ్, తదితర కేసులు నమోదు చేసి డిమాండ్ తరలించామన్నారు.

## గొలుగొండ ఎంపీడీవోగా డిఎన్ రత్నకుమారి



గొలుగొండ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

గొలుగొండ మండలం ఎంపీడీవోగా డీఎన్ రత్నకుమారి గురువారం బాధ్యతలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా దేవీపట్నం మండలం నుండి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ డేవిడ్ రాజు బదిలీపై తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు మండలంకు బదిలీ అయ్యారు. గురు వారం బాధ్యతలు చేపట్టిన రత్నకుమారి ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న బదిలీల కార్యక్రమంలో గొలుగొండ మండలానికి ఎంపీడీవోగా వచ్చినట్లు బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరులకు తెలిపారు. కార్యాలయం సిబ్బంది నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పరిచయం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసి, ఎంపీపీలతో సమన్వయం చేసుకొని ముందుకు సాగుతామని అన్నారు.

## శ్రీ సీతారామ ఉమా రామలింగేశ్వర స్వామి పరసను జయప్రదం చేయండి : పరస ఉత్సవ కమిటీ




గాజువాక, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

ఈనెల రెండో తేదీ శుక్రవారం బీసీ రోడ్ కూడలిలో జరిగే శ్రీ సీతారామ ఉమా రామ లింగేశ్వర స్వామి పరసలో కుల మత జాతి వర్గ బేధాలు లేకుండా పార్టీలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పరస ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు. గురువారం దీనికి సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలందరి సహాయ సహకారాలతో అలాగే పర్సను నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ఉత్సవ కమిటీ అందరి తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ పరస కార్యక్రమంలో పలు సంస్కృత కార్యక్రమాలు, డాన్స్ బేబీ డాన్స్‌లు, కోలాటాలు, నేల డాన్సు, మొదలకు వివిధ రకాల కళాకారులచే పలు కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మద్ది శంకర్ రెడ్డి, పిల్లా శంకర్రావు, గంధం శ్రీను, దొడ్డి రమణ, గోమాడ వాసు, గూన శ్రీనివాసరావు, పిట్ట సూర్యప్రకాశ్ రెడ్డి, ఎలమంచిలి పైడిరాజు, లంకలత, వై కనకారావు, పోలమరశెట్టి వాసు, బి.ఈశ్వరరావు, కే.అప్పలనాయుడు, సింగూరు అనంత్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతికి మనలోని జ్ఞానజ్యోతిని తెలుసుకోవాలి

గాజువాక, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరిలోనూ అత్యంత ప్రకాశవంతమైన జ్ఞానజ్యోతి ఉందని, దీనిని మనలోనూ, మన చుట్టూ ఉన్న ప్రపంచంలోని వ్యాపింప చేయడం వల్ల వ్యక్తిగత, ప్రపంచ శాంతిని సాధించగలమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త జయంత్ దేశ్ పాండే అన్నారు. మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువారం 14వ వరల్డ్ చానల్స్ డే సందర్భంగా మానస ఫౌండేషన్ సౌజన్యంతో లైట్ ఛానల్ ధ్యాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వీడియో ద్వారా జయంత్ దేశ్ పాండే ప్రసంగిస్తూ మనలో ఉన్న జ్ఞాన జ్యోతి చాలా శక్తివంతమైనదని, అది గాలి వలనే మన కంటికి కనబడదని, కానీ దాని నుండి వచ్చే అపార శక్తి మనల్ని ఉత్తేజితుల్ని చేస్తుందని అన్నారు. ఈ శక్తి ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి వ్యాపించడం ద్వారా శాంతియుత సమాజం ఏర్పడుతుందని అన్నారు. జ్ఞాపక శక్తికి, విషయ పరిజ్ఞానంపై మనసును లగ్నం చేయడానికి, ఆరోగ్యానికి, ఆనందానికి ఈ ధ్యానం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ఆంగ్ల అధ్యాపకురాలు జ్యోత్స్న సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై.అనసూయా దేవి, శిరీష, త్రివేణి, శాంతి, రెబ్కా తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డు పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డులో రూ.49.70లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తిప్పల నాగిరెడ్డి వైసీపీ గాజువాక ఇన్చార్జ్ ఉరుకూటి చందు పాల్గొని లక్ష్మీపురం కాలనీలో రూ.19.80 లక్షలతో సీసీ డ్రైను, కల్వర్టులు నిర్మాణం, తారక రామా నగర్‌లో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, సీసీ డ్రైను, సీసీ కలవర్ట్ తిరుమల నగర్ రూ.19.90 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంను మోడల్ సిటీగా తయారు చేయడం తన లక్ష్యం అని, అందులో భాగంగా అలాగే 87 వార్డులో త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, వార్డ్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కోమటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బొడ్డ గోవిందా, రామచంద్ర రాజు, జిల్లా కార్యదర్శి ప్రగడవేణుబాబు, వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్, బీసీ సెల్ కార్యదర్శి జిల్లా, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## సీఐ దాలిబాబుకు అభినందనలు తెలిపిన తిలక్



గాజువాక, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

ఎన్నికల బదిలీల్లో భాగంగా డిఎస్‌బి శ్రీకాకుళం నుంచి విశాఖలోని న్యూ పోర్టు సీఐగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన జి.దాలిబాబును సీనియర్ జర్నలిస్టు, ది జాతీయ కన్స్యూమర్ రైట్స్ దక్షిణ భారత విభాగం కోఆర్డినేటర్ ఎంవిఎస్ జి.తిలక్ గురువారం కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ దాలిబాబు ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావం, నిబద్ధతతో పనిచేసి అక్కడ ప్రజల అభిమానాన్ని పొందారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులకు పొంది ప్రజలకుసేవలు అందించాలని కోరుకుంటున్నానని అన్నారు.

## సీనియర్ ఖాతాదారులకు సత్కారం

గాజువాక, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త



సమాజంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండా లన్న లక్ష్యంతో యూకో బ్యాంకు అందరి మేలు కోరు తుందని ఉక్కునగరం బ్రాంచ్ మేనేజర్ బి.సతీష్‌కుమార్ అన్నారు. బ్రాంచ్లో సీనియర్ ఖాతాదారులతో, కూర్మన్న పాలెం శిష్టకరణాల అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లా డారు. విద్య, వైద్యం, స్థిర నివాసం, ఇలా అన్నింటిపై వినియోగదారులకు అనువైన రుణాలను తక్కువ వడ్డీ రేటుకు మంజురు చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో తొలి బ్యాంకుగా యూకో బ్యాంకు నిలిచిందన్నారు. 40ఏళ్లగా యూకో బ్యాంకు ఖాతాలు కలిగిన వారు నేడు చాలా మంది ఉన్నారని, వీటిలో తోకాడ కళ్యాణమండపం ఒకటన్నారు. కార్యక్రమంలో కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ కార్యదర్శి బి.సత్యారావు, అధ్యక్షుడు పీఎస్పీఎన్ గోపాల్, కోశాధికారి గురునాధరావు పాల్గొన్నారు.

## కొణతాలను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ నాయకులు



గాజువాక ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

మాజీ మంత్రి, జనసేన నాయకులు కొణతాల రామ కృష్ణను అనకాపల్లి వారి నివాసంలో గురువారం రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు కేశని శంకరరావు, విశాఖ జిల్లా అధ్యక్షులు పల్లా రమణ, ఉత్తరాంధ్ర బీసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భం గా కొణతాలను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. బీసీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## 60వ వార్డు అశోక్ నగర్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ



గాజువాక, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60వ వార్డు అశోక్‌నగర్‌లో బాబుష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొని బాండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షులు మాత శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు రాంమోహన్ నాయుడు నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## గాజువాక సిఐగా ఎం.శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ

గాజువాక,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త



గాజువాక పోలీస్టేషన్ శాంతిభద్రతల విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా ఎం.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు సిఐగా బాధ్యతలను చేపట్టిన ఎల్.భాస్కర్ బదిలీపై వెళ్లడంతో శ్రీనివాసరావు భాధ్యతలు చేపట్టారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పౌరులకు దగ్గరగా ఉంటూ బాధితులకు అండగా నిలుస్తామని సిఐ శ్రీనివాసరావు తెలిపారు.

## మిరియాల యంత్రాల దరఖాస్తుల గడువు 5వ తేదికి పెంపు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం స్పైసెస్ బోర్డ్ సహకారంతో గిరిజన రైతులకు మిరియాలు వలిచి, శుభ్రపరిచే యంత్రాలు పంపిణీ చేయడానికి గత నెల 31వ తేది లోగా దరఖాస్తు చేసుకోవలిని గతంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించిన విషయం విదితమే. అయితే పలుగురు రైతుల విజ్ఞప్తి మేరకు దరఖాస్తుల గడువును ఈ నెల ఐదవ తేది వరకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. మిరియాలు వలవడానికి, ఎండ బెట్టిన తర్వాత శుభ్రం చేయడానికి ఉపయోగపడే యంత్రాలు 75శాతం రాయితీపై గిరిజన రైతులకు అందిస్తామని చెప్పారు. విద్యుత్తు, డీజిల్, పెట్రోల్‌తో ఈ యంత్ర పరికరాలు వినియోగించుకోవచ్చన్నారు. ఆసక్తి కలిగిన గిరిజన రైతులు ఈనెల ఐదవ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులకు కుల ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు, రైతు పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా నంబరు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను జతపరిచి ఐటిడిఏ కార్యాలయంలో ఉన్న స్పైసెస్ బోర్డ్ ఆఫీసులో గాని, కలక్టర్ కార్యాలయంలో గాని దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఆసక్తి కలిగిన గిరిజన రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పూర్తి వివరాలకు 9381045818 మొబైల్ నెంబర్‌లో సంప్రదించాలని స్పష్టం చేశారు.

## మెగా డీఎస్సీ కాదు... దగా డిఎస్సి...

### రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆదివాసులకు నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం -గిరిజన స్పెషల్ డిఎస్సి 100% రిజర్వేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం మౌనం ఆదివాసి వ్యతిరేక విధానానికి నిదర్శనం



పాడేరు, ఫిబ్రవరి1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది మెగా డీఎస్సీ కాదని నిరుద్యోగులను దగా చేసే డీఎస్సీగా ఉందని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుల పి.అప్పలనర్శ విమర్శించారు. పాడేరు గిరిజన సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్శ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేసిందని సుమారు 5 లక్షల మంది ఎదురు చూస్తుంటే కేవలం తక్కువ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం తగదని అన్నారు. విద్య హక్కు చట్టం క్రింద ఖాళీలైనా టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వైసిపి పార్టీ గత ఎన్నికల హామీలో ప్రతి ఏడాది జనవరిలో మెగా డీఎస్సీ ప్రకటిస్తామని ఎన్నికల వాగ్దానం చేసి 5 ఏళ్లు గడిచివస్తున్న అమలు చెయ్యలేదని ఆరోపించారు. ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర క్యాబినెట్ 6100 పోస్టుల డీఎస్సీ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 40 వేలు టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నదని 40 వేలు పోస్టులు భర్తీ చేయకుండా పోస్టులు కుదించి కేవలం 6100 పోస్టులు ప్రకటించారు. గత ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించలేదని 2014లో చివరి ప్రత్యేక డిఎస్సీ అప్పటి ప్రభుత్వము తీశారని వైసిపి ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్న స్పెషల్ డీఎస్సీ అతీగతీ లేకుండ చేసి ఆదివాసీ నిరుగ్యోగులకు అన్యాయం చేసింది. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో స్పెషల్ డీఎస్సీ ప్రకటించకుండా మరోసారి ఆదివాసీ నిరుద్యోగులకు అన్యాయం చేసింది. జీఓ నెం.3రద్దు తర్వత స్పెషల్ డీఎస్సీ లేకుండ పోయింది. జీఓ 3 రిజర్వేషన్ చట్టబద్ధతకు రాష్ట్ర ప్రభుత్వం ఏటువంటి చర్యలు తీసుకోలేదు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్.సుందరరావు పాల్గొన్నారు.

## ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలని రిలే దీక్షలు : యుటిఎఫ్

పాడేరు, ఫిబ్రవరి1,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు- జిల్లా కేంద్రం పాడేరు ఐటీడీఏ కార్యాలయం ముందు జిల్లా సహా అధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు అధ్యక్షతన రిలే దీక్షలను గురువారం ప్రారంభించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు డిఎ అరియర్లు, సరెండర్ లీవులు, పిఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు, 12వ పి.అర్ సి, విధి విధానాలు ప్రకటించాలని, 30శాతం ఐ.ఆర్ చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నోసార్లు ఉద్యోగుల సంఘాలు వినతులు, విజ్ఞప్తులు చేసిన ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం పాలకులు విఫలం కావడంతోనే నాలుగు రోజుల పాటు రిలే దీక్షలు చేపట్టవలసి వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.దేముడు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కన్నయ్య, సీనియర్ నాయకులు వి.వి. ఈశ్వరరావు, బి.సింహాచలం టి.విజయ్ కుమార్, ఎస్.బాలకృష్ణ, గార నారాయణ, దుడ్డు. ప్రవీణ్, పి.లింగన్న, జె.పద్మనాభం, జి.దుక్కు బంటు. శ్రావణ్, రాంబాబు, టి.మేఘనాథ్, తులసీదాసు దీక్షలో పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులను ఆదుకోవాలని పి.ఓను కోరిన టీడీపి నాయకులు

### డోనర్ ఉంటే ఎంత ఖర్చు అయినా ఆదుకుంటామని పిఓ అభిషేక్ హామీ

పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం కిడ్నీ బాధితుడు మారుమూల బొంగారం పంచాయతీ వంచుర్బా గ్రామంలో బూడిదే సుమన్ గత కొద్ది రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారని ఆదుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని సర్పంచులు బాకూరు వెంకటరమణ రాజు, పాంగి పాండురంగ స్వామి తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చి బూడిదే సుమన్ పరిస్థితిని వివరించాగా వెనువెంటనే పిఓ అభిషేక్ స్పందించి కిడ్నీ ఇచ్చే డోనర్ ఉంటే ఎంత ఖర్చు అయినా ఆరోగ్యశ్రీ ద్వారా సెవెన్ హిల్స్‌లో వైద్యం చేయించాడానికి సిద్ధంగా ఉన్నామని కుటుంబంలో ఎవరైనా కిడ్నీ డోనర్ ఉంటే ప్రభుత్వం ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని పిఓ శానుకూలంగా స్పందించడం బూడిదే సుమన్ ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టీడీపీ యువ నాయకులు తాంగుల మహేష్, త్రినాధ్, జంపరంగి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## యాభై వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉంటే 6,100 పోస్టుల భర్తీపై ఏపీటీఎఫ్ ఖండన

పాడేరు, ఫిబ్రవరి1, ప్రభాతవార్త

ప్రభుత్వం డిఎస్సీ అంటూ ఊరిస్తూ యాభై వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయని నివేదికలు తెలియజేసీ కేవలం 6100 పోస్టలకు పరిమితం చేసిందని అలాగే గతంలో ప్రభుత్వంపై పోరాటం ద్వారా 2సంవత్సరాల అప్రెంటిషిప్‌ను రద్దు చేయించుకోవడం జరిగింది. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాలుగా ఉద్యమాలు చేస్తూంటే గతంలో అనేక ఉద్యమాలు చేసి రద్దు కాబడిన ఈ అప్రెంటిషిఫ్ విధానం మరల అమలు చేయాలని నిర్ణయించు కోవడం ను ఏపిటిఎఫ్‌గా తీవ్రంగా ఖండిస్తున్నామని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రావుల జగన్ మోహనరావు, ప్రధాన కార్యదర్శి దనుర్జయ్ పేర్కొన్నారు. ఈ విధానం వల్ల కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. కావున ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పునరాలోచన చేయాలని లేని పక్షంలో ఉపాధ్యాయ ఆగ్రహానికి గురికావలసి వస్తుందని తెలియజేయటం జరిగిందని ఏపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రావుల జగన్ మోహనరావు, కార్యదర్శి దనుర్జయ్ తెలిపారు.

## శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

చోడవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



చోడవరం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవ స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా చోడవరం మారుతీనగర్ వాస్తవ్యులు రెడ్డి పద్మావతి, భర్త లేటు ఈశ్వరరావు, వారి కుమారులు సతీష్ కుమార్, రవికుమార్, కిరణ్‌కుమార్ కుటుంబ సభ్యులు రూ.50,116లు విరాళంగా ఇచ్చిరని కేశవ స్వామి ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు తెలిపారు. భక్తులు, భాగవతులు ఆలయ అభివృద్ధికి విరాళాలు ఇచ్చి సహకరించమని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జయదేవ్ కోరారు.

## ప్రతి ఒక్కరు రహదారి భద్రత నిబంధనలను పాటించాలి



మాధవధార, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రధాన జంక్షన్ అయిన గాజువాక వద్ద రవాణా శాఖ, పోలీసు సిబ్బందితో కలిసి రహదారి భద్రతకు సంబంధించిన ప్లే కార్డులతో ద్విచక్ర వాహనములు నడిపిన వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రముల వాహనాలు కార్లు నడిపే వారు తప్పని సరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, వాహన చోదకులకు ప్రతి ఒక్కరు రహదారి భద్రతను పాటించాలని అవగాహన కల్పించడం జరిగింది. ఆర్.టి.ఓ జయప్రకాష్, మోటారు వాహనముల తనిఖీదారులు బాలాజీరావు, ప్రవీణ్ కుమార్, కె.శ్రీనివాస్, మాధవి పాల్గొన్నారు.

## శివశక్తి నగర్‌రోడ్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఈ నెల 2న శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి శివశక్తి నగర్ ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని శివశక్తి నగర్‌రోడ్, అయ్యప్పనగర్, వై.ఎస్.ఆర్ కాలనీ, గాయత్రీ విద్య హాస్పిటల్, కార్పెంటర్స్ కాలనీ, వికలాంగుల కాలనీ, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంఘం క్యాలెండర్‌లు డైరీ ఆవిష్కరణ

పీఎం పాలెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంఘం క్యాలెండర్‌లు డైరీలను గురువారం మండల విద్యా శాఖ కార్యాలయంలో మండల విద్యా శాఖ అధికారులు శ్రీనివాసరావు, రమణజీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిటివి సుదర్శన్ పట్నాయక్ ప్రసంగిస్తూ ప్రధానోపాధ్యాయులు సమస్యలు పరిష్కారంనకు రాష్ట్ర అధ్యక్షులు బలివాడ ధనుంజయ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు కృపానంద్ రామారావు కుమార్ దేవానంద్ శ్రీనివాస్ రమణమ్మ అప్పలనారసమ్మ ప్రభాకర్ తదితరులు ప్రశంగించారు.

## 50 యేళ్లు పూర్తి చేసుకున్న గోదావరి ఎక్స్‌ప్రెస్


విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ప్రస్తుతం విశాఖపట్నం -సికింద్రాబాద్ మధ్య భారత దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో నడుస్తున్న గోదావరి రైలు ప్రయాణం మొదలు పెట్టి 50 యేళ్లు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం గోదావరి ఎక్స్ ప్రెస్ 12727, 12728 ట్రైన్ నంబర్లతో విశాఖపట్నం -సికింద్రాబాద్ మధ్య నడుస్తుంది. 1974 ఫిబ్రవరి 1న మొదటిసారిగా ప్రారంభించిన గోదావరి ఎక్స్‌ప్రెస్ వాల్తేర్ - సికింద్రాబాద్ మధ్య ట్రైన్ నంబర్ 7007గా, సికింద్రాబాద్ - వాల్తేర్ మధ్య ట్రైన్ నంబర్ 7008గా ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ ట్రైను18 స్టేషన్లో ఆగుతుంది. ప్రయాణదూరం 710 కిలో మీటర్లు (440 మైల్స్) సగటు ప్రయాణ సమయం 12 గంటల 25 నిముషాలు 17 భోగీలతో ప్రయాణించే ఈ గోదావరి రైలు గంటకు 57 కిలో మీటర్లు (35 మైల్ ఫర్ అవర్)తో ప్రయాణిస్తుంది. ఈ 50 ఏళ్లలో ఎందరో ప్రయాణికులకు ఎన్నో రకాల సేవలు అందించిన ఘనత సాధించిన గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు. ఈ రోజు సాయంత్రం గోదావరి ఎక్స్ ప్రెస్ రైలుకు సిల్వర్ జూబ్లీ వేడుకలు భారత దక్షిణ మధ్య రైల్వే శాఖ చేయనున్నారు.

## కూనవరం తహశీల్దార్ బదిలీ

కూనవరం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కూనవరం మండల తహశీల్దార్‌గా పనిచేస్తున్న అనసూయను కృష్ణా జిల్లాకు బదిలీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో భాగంగా సొంత జిల్లా నుండి ఇతర జిల్లాలకు బదిలీ చేసే ప్రక్రియలో భాగంగా ఈ బదిలీ జరిగింది. గత రెండున్నర సంవత్సరాలుగా ఇక్కడ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారు. గోదావరి వరదల సమయంలో సమర్ధవంతంగా పనిచేసి ప్రజల మన్నలను పొందారు. ఇదిలా ఉండగా ఇక్కడకు నూతనంగా ఆర్వి మురళీకృష్ణ తహశీల్దార్‌గా రానున్నారు. పూర్వపు పశ్చిమగోదావరి జిల్లా లింగంపల్లి మండలం నుండి ఇక్కడకు బదిలీపై రానున్నారు.



## అమ్మవారిని నూతన జెసి

పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యదేవత, మణ్యప్రజల ఇల వేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బావన విశిష్ట గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జెసికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం జెసి భావనకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి, శాలువా కప్పి ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు తదితరులు సత్కరించారు.

## సారా బట్టిపై దాడులు -1000 లీటర్ల సారా పులుపు ధ్వంసం

పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త



ఈ రోజు పాడేరు మండలం మినిములూరు పంచాయతీ, కోడిగుడ్డు గ్రామ కొండల్లో నమ్మకమైన సమాచారం మేరకు సారా బట్టీల్లో ఉన్న 1000 లీటర్ల బెల్లం పులుపును పాడేరు ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ మరియు పాడేరు సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్, సిబ్బంది ధ్వంసం చేసారు. ఈ విధంగా పాడేరు ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ సారా తయారీ నేరమని అలా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఎన్వైకే జిల్లా సలహా మండలి సభ్యులు పాంగి మత్స్య కొండబాబుకు ఆత్మీయ సన్మానం

పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త



నెహ్రూ యువ కేంద్రం (ఎన్ వైకే) జిల్లా సలహా మండలి సభ్యులుగా నియమితులైన బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబును గురువారం బీజేపీ అరకు పార్లమెంట్ కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొని శాలువాతో సన్మానించారు. అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ యువజన విభాగం బలోపేతం చేసేందుకు మరింత పని చెయ్యాలని సూచించారు. కష్ట పడే ప్రతి కార్యకర్తకు బీజేపీలో గుర్తింపు ఉంటుంది అనేందుకు ఉదాహరణగా నిల్చు చెప్పుకోవచ్చు అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంత కుమారి, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణారావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందోలి ఉమా మహేష్, ఎస్ టీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ సందోలి శివకృష్ణ, పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ దుక్కెరి ప్రభాకర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, నాయకులు పాపిటి రాజు, త్రినాధ్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాడేరులో స్పందన : జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

పాడేరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఈ నెల 2వ తేదీ శుక్రవారం జిల్లాలో జరుగనున్న జగనన్నకు చెబుదాం స్పందన ప్రత్యేక కార్యక్రమం పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీ శుక్రవారం యధావిధిగా పాడేరులో జరుగనున్న స్పందనకు ప్రజలు హాజరై వారి సమస్యలను ఫిర్యాదు రూపంలో అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆరోజు జరుగనున్న స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## సిపిఎం పార్టీ పోరాట విధి సమీకరణ

నర్సీపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ నాయకులు బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై నినాదాలు చేస్తూ కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. అనంతరం పోరాట విధి సమీకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.లోకేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే మనువాద్నాన్ని అమలుకు పూనుకుంటున్నారు. బిజెపి ప్రజావ్యతిరేక విధానాల కారణంగా ప్రజలు ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు. ఎన్నడు లేని విధంగా దేశంలో నిరుద్యోగం పెరిగిందని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపిలు తమ రాజకీయ ప్రయోజనాలకు తలొగ్గి బిజెపితో రాజీ పడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రానికి రావలసిన విభజన హామీలు కేంద్రం విస్మరిస్తే అడగలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ప్రజల కోసం నిరంతర పోరాడే సిపిఎం పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఈరెల్లి, చిరంజీవి, టి.ఈశ్వరరావు, శివ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న తహశీల్దార్‌కు ఘనంగా వీడ్కోలు

### ఆయన సేవలు అమోఘం : రెవెన్యూ సిబ్బంది

గూడెంకొత్తవీధి, జనవరి 31 ప్రభాతవార్త



జికెవీధి మండల తహశీల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి శ్రీకాకుళం బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ ఎస్ఎల్వీ ప్రసాద్‌ను గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ తహశీల్దార్‌గా ఆయన చేసిన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో సిబ్బందితో మమేకమై చురుకైన పాత్ర పోషించి రెవెన్యూ సేవల విస్తరణలో మండలంలో ప్రజల మన్నన్నలు పొందిన తహశీల్దార్‌గా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. అనంతరం వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది తహశీల్దార్‌ను దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవ్,సీనియర్ అసిస్టెంట్ చిన్నారావు, మండల సర్వేయర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస పంచాయితీలో నెలరోజుల పాటు తాత్కాలిక ఆధార్ కేంద్రం

### పంచాయితీ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి : సర్పంచ్ కృష్ణవంశీ



గూడెంకొత్తవీధి,జనవరి 31 ప్రభాతవార్త

మండలంలో పెదవలస పంచాయితీ కేంద్రంగా నెల రోజుల పాటు ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ అన్నారు. ఈ అవకాశాన్ని పంచాయితీలో 12 గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నూతన ఆధార్ నమోదు, తప్పులను సరిదిద్దడం, జిల్లాలు మార్చడం వంటి సదుపాయాలు ఈ తాత్కాలిగా ఆధార్ కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, వార్డు మెంబర్, మండల కో-కన్వీనర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నర్సీపట్నం టౌన్ సిఐగా కాంతికుమార్ బాధ్యతలు

నర్సీపట్నం,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



నర్సీపట్నం టౌన్ సిఐగా త్రిపురాన కాంతికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఐ నమ్మి గణేష్ నుండి ఆయన బాధ్యతలు చేపట్టారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఆయన విజయనగరం జిల్లా నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. గంజాయి, నాటుసారా వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై సమావేశం

పీఎం పాలెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు వారి అధ్యక్షతన వారి సమావేశ మందిరం నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం గురించి సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరంగా ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యంనకు తెలిపారు. ఈ సమావేశమునకు జిల్లా విద్యాశాఖాధికారి, ఎల్.చంద్రకళ వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీవార్మింగ్ మాత్రలు పిల్లలు 9న జరిగే కార్యక్రమంలో తప్పనిసరిగా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆ రోజున హాజరు కాని పిల్లలు 16న జరిగే మాప్ అప్ రౌండ్‌లో వేసుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డా.ఎస్.ప్రశాంతి వారు మాట్లాడుతూ ఈ మాత్రలు వేసుకొనడం వలన ఎటువంటి దుష్ప్రభావాలు కలుగవని పిల్లలకు మానసిక, శారీరక పెరుగుదల, రోగ నిరోధక శక్తి పెరుగుదల, రక్తహీనత తగ్గుట జరుగుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు విధ్యా శాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ కలిపి నిర్వహించాలని తెలిపారు. 1 నుండి 19సం.ల వయసు గల బాల బాలికలకు అనగా అంగన్వాడి, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు, కౌమార బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలన నిమిత్తం అల్బెండజోల్ మాత్రలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ఈ మాత్రలు 1సం. నుండి 2 సం. వయస్సు గల పిల్లలకు సగం మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలి. 3 నుండి 19సం.ల వయస్సు గల వారికి పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత అరగంట చప్పరించేటట్లు చూడాలి. హీనా దిక్షిత్, కన్సల్టెంట్, శాంతి ప్రియ, మేనేజర్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ముత్యాల నాయుడు దృష్టికి పలు సమస్యలు....

నక్కపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడును యలమంచిలి వచ్చిన సందర్భంగా గురువారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పలు పంచాయతీలకు సంబంధించిన నిధులు విషయమై ఆయనతో మాట్లాడారు పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని కోరగా సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి ఉన్నతాధికారులతో మాట్లాడి విడుదలకు కృషి చేస్తానని రామకృష్ణ హామీ ఇచ్చారు. ఆయనతోపాటు ఎంపీటీసీ సభ్యులు గంట తిరుపతిరావు ఉన్నారు.


## జోన్-6 జెడ్సీ పొందూరు సింహాచలంకు ఘన సత్కారం



గాజువాక ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

జోన్-6లో పలు వార్డులలో అభివృద్ధి పనులకు పూర్తి సహకారాలు అందించి నందులు జెడ్సీ పొందూరు సింహాచలంను ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి వార్డు సభ్యులు, వార్డ్ వైకాపా ఇంచార్జులు ఘనంగా సత్కరించారు. శాలువా వేసి, పుష్పగుచ్ఛానిచ్చి ఘనంగా సత్కరించారు. జీవీఎంసీ 73వ వార్డ్ కార్పొరేటర్ భూపతి రాజు సుజాత ఆధ్వర్యంలో గాజువాక జీవీఎంసీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సింహాచలం సేవలను కొనియాడారు. నిబద్ధత, అంకిత భావం ఆయన సొంతం అని అన్నారు. జెడ్సీ సింహాచలం మాట్లాడుతూ అందరి సహకారంతోనే తన విధులను సక్రమంగా నిర్వహించానని, గాజువాక ప్రజలకు, నాయకులకు సిబ్బందికి ధన్యవాదములను తెలిపారు. ఈ కార్యక్రమంలో 73వ వార్డ్ కార్పొరేటర్ భూపతిరావు సుజాత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారిటిపూడి పరదేశి, డిసిఎంఎస్ మాజీ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి, 64వ వార్డు అధ్యక్షుడు, ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, ములకలపల్లి వెంకటేష్, ప్రమీల, రామలక్ష్మి, పిట్టారెడ్డి, చిత్రాడు వెంకటరమణ, బొడ్డగోవింద్, లోకనాథం, రావడశివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గాజువాకలో సుబ్బారెడ్డి పర్యటన



గాజువాక ఫిబ్రవరి 1,ప్రభాతవార్త

వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ఈనెల రెండవ తేదీన గాజువాకలో పర్యటించనున్నట్లు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ చందు తెలిపారు. గాజువాక లంక మైదానంలో నిర్వహించనున్న వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా విశాఖ జనసేన పార్టీ నేతల ఆత్మీయ సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

పెదవాల్తేర్ రోడ్‌లో గల పోలమాంబ కళ్యాణ మండపంలో జనసేన పార్టీ నేతల ఆత్మీయ సమావేశం పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలలో జనసేన పార్టీ నుంచి పోటీచేసిన అభ్యర్థి గెలుపులో ప్రతి జన సైనికుడు కీలకపాత్ర వహించాలని పిలుపునిచ్చారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి రాష్ట్ర, నగర, వార్డ్ కమిటీలలో కష్టపడి పనిచేసే వారికి కమిటీలలో స్థానం వుంటుందని హామీ ఇచ్చారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం విశాఖలో టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని కోరారు. గౌరవ పెద్దలు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో జనసేన పార్టీ కీలకమైందని, కింగ్ మేకర్ అని అన్నారు. సమావేశం అనంతరం జనసేన నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ కొణతాల రామకృష్ణకి గజమాల వేసి సన్మానించారు. రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు, జిల్లా జనసేన పార్టీ నాయకులు, ఉత్తరాంధ్ర జిల్లాల మహిళా కో-ఆర్డినేటర్‌లు, వివిధ నియోజకవర్గాల ఇంఛార్జిలు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌లు, కార్పొరేటర్‌లు, 98 వార్డ్‌ల అధ్యక్షులు, జనసేన వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

## మేడ్ ఇన్ ఇండియా గెలాక్సీ ఎస్ 24 సిరీస్

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

శాంసంగ్ ఇటీవల విడుదల చేసిన ప్రతిష్టాత్మకమైన గెలాక్సీ ఎస్ 24సిరీస్ భారతదేశంలో విక్రయించబడుతోంది. మేడ్ ఇన్ ఇండియా గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా గెలాక్సీ ఎస్ 24 ప్లస్, గెలాక్సీ స్మార్ట్ ఫోన్‌లు లైవ్ ట్రాన్స్‌లేట్ ఇంటర్‌ప్రైటర్ చాట్ అసిస్ట్ నోట్ అసిస్ , శాంసంగ్ కీబోర్డులో నిర్మించబడిన ఏఐ హిందీదతో సహా 13 భాషల్లో వాస్తవ సమయంలో సందేశాలను అనువదించగలదు కారులో ఆండ్రాయిడ్ ఆటో స్వయం చాలకంగా ఇన్‌కమింగ్ సందేశాలను సంగ్రహిస్తుంది. గెలాక్సీ ఎస్ 24 సిరీస్ కోసం రికార్డ్ ప్రీ బుకింగ్ లను శాంసర్ పొందింది. ఇది భారతదేశంలో అత్యంత విజయవంతమైన ఎస్ సిరీస్‌గా నిలిచింది.

## వైసిపి అరకు అసెంబ్లీ టిక్కెట్ సాధించిన రేగం'

### పట్టువీడని ప్రయత్నమే 'రేగం' టిక్కెట్ సాధనలో విజయం

పాడేరు/అరకులోయ,ఫిబ్రవరి1,ప్రభాతవార్త



అరకు అసెంబ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ సంపాదించి ఎమ్మెల్యే కావాలనే ఆశయంతో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి 2018 సంవత్సరం అక్టోబర్ నెలలో విజయనగరం జిల్లా కురుపాం నియోజకవర్గం తోటపల్లి గ్రామంలో పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరి అరకు అసెంబ్లీ టిక్కెట్‌కు ప్రయత్నాలు చేసారు.అయితే అప్పటి రాజకీయ సమీకరణలో భాగంగా స్టేట్ బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగానికి రాజీనామా చేసి విస్తృత పార్టీ ప్రచారం నిర్వహిస్తూ ఉన్న చెట్టి పాల్గుణకు అరకు వైసిపి టిక్కెట్ పార్టీ అధిష్టాణం ఇచ్చింది.అయితే నిరాశ చెందకుండా పార్టీ అభ్యర్థి చెటి టపాల్గుణ విజయానికి రేగం మత్సలింగం ప్రచారం చేస్తూ పాల్గుణ ఎమ్మెల్యేగా గెలుపొందటానికి కృషి చేసారు.తర్వాత వచ్చిన స్థానిక ఎన్నికల్లో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి హుకుంపేట వైసిపి జెడ్పీటిసి అభ్యర్థిగా పోటీ చేసి రేగం మత్స్యలింగం గెలుపొందారు.అంతేకాకుండా వైసిపి అధిష్టాణం ఆదేశాలను తుచా తప్పకుండా పాటిస్తూ ఎమ్మెల్యే పాల్గుణ వెంట గడపగడపకుమన ప్రభుత్వం పార్టీ కార్యక్రమాలు చేస్తూ ముందుగకు సాగుతూ వచ్చారు.రానున్న ఎన్నికల్లో ఈ సారి ఎలైగైనా అరకు టిక్కెట్ సాదించాలని పట్టుదలతో ఉంటూ పార్టీ పెద్దలను కలుస్తూ రీజనల్ సమన్వయ కర్తలను తరుచూ కలుస్తూ పార్టీ టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తూ వచ్చారు.అయితే అరకు అసెంబ్లీ వైసిపి సమన్వయ కర్తగా సిట్టింగ్ ఎంపి గొడ్డేటి మాధవిని నియమిస్తూ పార్టీ అదిష్టాణం ప్రకటించింది.దీంతో మాధవి స్థానికురాలు రాదంటూ టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేసిన ఆశావాహులంతా ఏకమై మాధవి అభ్యర్ధిత్వాన్ని వైసిపి శ్రేణుఅంతా ఉమ్మడిగా మాధవి వద్దు స్థానికులు ముద్దు అంటూ తీవ్రంగా నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.అంతేకాకుండా స్థానికులుగా ఉండే వైసిపిలో నాయకుల్లో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా సమిష్టిగి ఆ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని పార్టీ రీజనల్ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి వద్ద.పార్టీ పెద్దలు వద్ద స్పష్టం చేసారు.దీంతో వైసిపి అధిష్ఠాణంపునరాలోచనలో పడింది.దాంతో అరకు టిక్కెట్ ఎవరికి ఇస్తే బాగుంటుందనే పార్టీ అదిష్టాణం రీ సర్వే చేయించింది.అరకు టిడిపి టిక్కెట్ కొండదొర సామాజిక వర్గానికి కేటాయించడంతో అదే వర్గానికి చెందిన సామాజిక నేతకు టిక్కెట్ ఇస్తే బాగుంటుందని ఒక నిర్ణయానికి వచ్చారు.అంతేకాకుండా భీమిలీలో నిర్వహించిన వైసిపి ఎన్నికల శంఖారావంకు రేగం మత్స్యలింగం పెద్ద ఎత్తున వాహనాల్లో పార్టీ శ్రేణులను తరలించి అధిష్టాణం దృష్టిలో పడ్డారు.దీంతో మంగళవారం సిఎంఒ కార్యాలయం నుంచి హుకుంపేట జెడ్పీటిసి రేగం మత్స్యలింగంకు పిలుపు రావడంతో హుటాహుటిన వెల్లి సిఎం వైఎస్ జగన్‌ను కలిసారు.దీంతో సిఎం జగన్ అరకు టిక్కెట్ ఇస్తున్నట్టు వెల్లడించడం దీంతో బుధవారం మంత్రి బొత్స సత్యనారాయణ,ప్రభుత్వ ముఖ్యసలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఐదవ విడత సమన్వయ కర్తలను ప్రకటిస్తూ అరకు వైసిపి సమన్వయ కర్తగా రేగం మత్స్యలింగంను ప్రకటించడంతో రేగం మత్స్యలింగం అనుకున్నది ఆయన పట్టుదల నెరవేర్చుకున్నట్టయింది.అరకు ఎమ్మెల్యే టిక్కెట్ సాదించడానికి గౌరవ ప్రధమైన ఉపాధ్యాయ వృత్తిని సైతం రాజీనామా చేయడం ఐదేళ్లలో తాను అనుకున్న లక్ష్యాన్ని సాదించి పార్టీలో పట్టును సాధించారు.

### బయోడేటా

**పేరు:** రేగం మత్స్యలింగం, **పుట్టినతేది:** జూన్ 5 వతేదీ, 1966 హుకుంపేట జెడ్పీటిసి, **విద్యార్హత:** ఎంఎ, పిఎంఐఆర్, ఎల్‌డబ్ల్యు, **స్వగ్రామం:** కొంతిలి, హుకుంపేట మండలం, **తల్లితండ్రులు:** రేగంబొజ్జన్న, రేగం అమ్మన్న, వ్యవసాయం, అల్లూరిసీతారామరాజు జిల్లా

రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా పనిచేస్తూ ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమాలు చేసారు.2009లో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా,రాష్ట్ర అధ్యక్షులుగా 2014 సంవత్సరం నుంచి 2018 సంవత్సరం వరకూ బాధ్యతలు నిర్వహించారు.అలాగే కొండ దొర సంక్షేమ సంఘాన్ని రేగం మత్స్యలింగం స్థాపించి గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు.2000 నుంచి 2003 వరకూ లోక్‌సత్తా పాడేరు డివిజన్ అధ్యక్షులుగా వ్యవహారించారు. విశాఖ జిల్లా అఖిల భారత ఆదివాసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా 1990 నుంచి 1994 సంవత్సరంవరకూ నిర్వహించారు.పాడేరు డివిజన్ ఎస్టీ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షులు వ్యవ1988 నుంచి 1990 వరకూ నిర్వహించారు.ఈయన తాత రేగం భీమేశ్వర్వరావు స్వతంత్ర్య సమరయోధులు.ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకూ హుకుంపేట మండలం కొంతిలి ప్రాధమిక పాఠశాలలోనూ విద్యాభ్యసం చేయగా 8వ తరగతి నుంచి 9వ తరగతి వరకూ పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలనూ, పదవ తరగతి అరకు హౌస్కూల్ లోనూ పాడేరులో ఇంటర్మీడియెట్ చదువుకున్నారు.1992 సంవత్సరంలో ఎయూలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్,ఎయూ విశాఖలో ఎంఎ 1995 నుంచి 1997 వరకూ విద్యనభ్యసించారు.1986 నుంచి 1988 వరకూ డుంబ్రిగుడ మండలం గుంటసీమలో లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట ఆశ్రమ పాఠశాలలో ఏడాది పాలు ఉపాధ్యాయుడుగా విధులునిర్వహించగా రెండేళ్ల పాటు హుకుంపేట పాఠశాలలో 1990 సంవత్సరంలో విశాఖ నేవల్ అర్మమెంట్ డిపో ఎన్ఎడిలో చిద్రన్స్ ఎడ్యుకేషన్‌లో క్లర్క్‌గా విధులు నిర్వహించారు.1994 సంవత్సరంలో మళ్లీ ఉపాధ్యాయులుగా వృత్తిని చేపట్టారు.అప్పటి నుంచి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ రాజకీయాల్లో యూనియన్ ప్రతినిధిగా బాధ్యతలునిర్వహిస్తూ వస్తూ ఉన్నారు. ఉపాధ్యాయ వృత్తికి రేగం మత్స్యలింగం రాజీనామా చేసి హుకుంపేట జెడ్పీటిసిగా కొనసాగుతూ ఉన్నారు. రేగం మత్స్యలింగం కొండదొరసామాజిక వర్గానికి చెందటంతో ఈయన అభ్యర్థిత్వానిపై వైసిపి అధిష్టాణం మెగ్గుచూపుతూ అరకు అసెంబ్లీ వైసిపి సమన్వయకర్తగా నియమించింది.

### అల్లూరి జిల్లా ఎంఈఓ-2 సంఘం జిల్లా అధ్యక్షులుగా

## జి.పుష్ప, ప్రధానకార్యదర్శిగా కె.ఈశ్వరరావు ఎన్నిక





పాడేరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా మండల విద్యాశాఖ అధికారుల సంఘం-2 నూతన కార్యవర్గం ఎన్నికలు గురువారం పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎఎస్ఆర్ జిల్లా ఎంఈఓ-2 సంఘం నూతన జిల్లా అధ్యక్షులుగా జి.పుష్ప (పెదబయిలు ఎంఈఓ) జిల్లా ప్రధానకార్యదర్శిగా కె.ఈశ్వర రావు (హుకుంపేట ఎంఈఓ),జిల్లా కోశాధికారిగా సిహెచ్ సరస్వతీదేవి(పాడేరు ఎంఈఓ), అసోషియేట్ ప్రెసిడెంట్ బోదంనాయుడు (చింతపల్లి ఎంఈఓ),అదనపు సెక్రటరీ భారతీదేవి (అరకువేలీ ఎంఈఓ)ఉపాధ్యక్షులుగా పి.మల్లేశ్వరరావు (గంగవరం ఎంఈఓ),కార్యదర్శిగా లక్ష్మీనారాయణ (చింతూరు ఎంఈఓ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్టు జిల్లా అధ్యక్షురాలు జి.పుష్ప తెలిపారు.ఈ ఎన్నికల్లో జిల్లాలో ఉన్న ఎంఈఓ-2 లు పాల్గొన్నారు.

## లచ్చన్నపాలెం వాలంటీరు హత్య- పలు అనుమానాలు వ్యక్త పరుస్తున్న పోలీసులు

మాకవరపాలెం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం గ్రామ సమీంలో వాలంటీరుగా పనిచేస్తున్న నడింపల్లి హరినాథ్(25) హత్యకు గురైయ్యాడు. ఈమేరకు గురువారం ఉదయం అచ్చన్నపాలెం సమీప తోటల్లో హరి మృతదేహం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి ఎస్సై రామకృష్ణారావు తన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. హరి మృతిచెందిన విధానం బట్టి ఎవరో ఉద్దేశపూర్వకంగా తలపై భలంగా రాయితో కొట్టి చంపినట్లు తెలిస్తుంది. కాగా తోటి వాలంటీర్లు అందించిన సమాచారం ప్రకారం ముందురోజు బుదవారం తమతోపాటు ఫించను డబ్బులు తీసుకొని వచ్చాడని రాత్రి సమయంలో ఫోన్ చేస్తే సమాదానం రాలేదన్నారు.కాగా మృతిని హత్యకు సంబందించి ప్రదమికంగా అక్కడ ఉన్న అధారాలను ,పోలీసులు సేకరిస్తున్నారు. మృతిని మోఖంపై ఒక అయుధంతో భలంగా కొట్టినట్లు స్పష్టమౌతుంది. సంఘటనా స్థలంలో మృతదేహం వద్ద చితికిన గాజు ముక్కలు కంమోలు కనిపించాయి.వాలంటీరు హరికి వివాహేతర సంభందం ఉందన్న అనుమానం కూడా వ్యక్తపరుస్తున్నారు.సచివాలయం వాలంటీరుగా పనిచేస్తున్న హరి నలుగురితో ఎంతో ఉత్సహంగా ఉండేవాడని తోటి వాలంటీర్లు చెబుతున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన విశ్వబ్రాహ్మణ కులంలో పుట్టిన హరి తల్లి పోషణలో పెరి ఇప్పుడిప్పుడే కుటుంబానికి అధారం అవుతున్న తరుణంలో నిర్ధాక్షణంగా ఎవరో అనా యయంగా హత్యచేసారని తల్లి రోధిస్తుంది. కాగా సంఘటనా స్థలానాకి నర్సీపట్నం ఎఎస్పి అదీఫ్‌రాజ్‌సింగ్ రాణా సి.ఐ హరి చేరుకొని పరిస్థితిపై అరా తీస్తున్నారు.

## బదిలీ తహశీల్ధార్‌కు సిబ్బంది నాయకులు ఘనసత్కారం



మాకవరపాలెం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాకు బదిలీపై వెళుతున్న ఎంవివి ప్రసాద్‌కు రెవిన్యూ సిబ్బంది, మండల నాయకులు ఘణంగా విడ్కోలు తెలిపారు. ఈమేరకు గురువారం మాకవరపాలెం తహశీల్ధార్‌గా సుమారు రెండు సంవత్సరాలు దిగ్విజయంగా తన సేవలు మండలానికి అందించిన ప్రసాద్ ఎన్నికల పక్రియలో భాగంగా బదిలీ అయ్యారు. దీనికిగాను గురువారం సాయింత్రం డి.టి,శంకర్‌రావుతో సహ కార్యాయలం సిబ్బంది గ్రామ రెవిన్యూ అధికారులు సర్వే డి.టి కృష్ణమూర్తి అర్,ఐ జెట్టి తదితరులు శాలువతో సత్కరించారు.ప్రజాప్రతి నిధులు ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండలపార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు వైసిపి నాయకులు కన్నూరినాయుడు(బంకునాయుడు) వైస్,ఎంపిపి తుల్లి రాజారావు మూత్ అధ్యక్షులు పిల్లా శ్రీను తదితరులు తహశీల్ధార్ ప్రసాద్‌ను శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా తహశీల్ధార్ మాట్లాడుతూ మాకవరపాలెం మండల ప్రజలు ఎంతో మంచివారని తనకు తగిన రీతిలో రెవిన్యూ పరమైన సమస్యలు పరిస్కరించడంతో సంతృప్తిగా పనిచేసినట్లు భావిస్తున్నానన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయం తగ్గించే నిమిత్తం శుక్రవారం నాడు ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ ఫీడర్లు చిల్డ్రన్ పార్క్ ఫీడర్ , 11కేవీ ఏ ఎస్ ఆర్ నగర్ ఫీడర్లు, విద్యుత్ మరమ్మత్తులు చేయు నిమిత్తం ఈ క్రింది పేర్కొన్నా ప్రాంతాలలో ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుంది ఏ ఎస్ ఆర్ నగర్ ఏరియా, వాల్తేర్ ఆఫీసర్ ఏరియా, మైత్రి ఇన్నా ఏరియా, వుడా చిల్డ్రన్ పార్క్ ఏరియా అంతరాయం వుంటాయని ఈఈ జోన్ 1 విశాఖపట్నం, బి సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## బమ్మిడి శిల్పాకు డాక్టరేట్ ప్రదానం



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్‌రెడ్డి, బమ్మిడి శిల్పాకు డాక్టరేట్ డిగ్రీ అందించారు. హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్టడీ విత్ రిఫరెన్స్ టూ సెలెక్ట్ డిగ్రీ కాలేజీ ఇన్ ప్రైవేట్ సెక్టార్ విశాఖపట్నం అనే అంశంపై పరిశోధనకు గాను ఆమెకు పిహెచ్‌డి డిగ్రీ (డాక్టరేట్) లభించింది. ఈకార్యక్రమానికి ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ సి విశ్వనాథ రెడ్డి, సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ రీసెర్చ్ గైడ్ ప్రొఫెసర్ టి సుబ్బారాయుడు, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ పి వెంకటేశ్వర్లు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ కన్వీనర్ ప్రొఫెసర్ జాలాది రవి, ఇతర అధ్యాపకులు, సహ పరిశోధకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆతిథ్య సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి కుటుంబ సభ్యులు ఆమె బంధువులు తోటి పరిశోధకులు స్నేహితులు అభినందించారు.

## పశ్చిమ జనసేన, తెలుగుదేశంపార్టీ కో-ఆర్డినేటర్‌గా విశ్వనాథుల దినకర్



జగదాంబ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు చేతుల మీదుగా పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతానికి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలకు తెలుగుదేశంపార్టీ జనసేన పార్టీలకు తెలుగుదేశం పార్టీ తరుపున కోఆర్డినేటర్గా విశ్వనాధుల దినకర్‌ని నియమించారు. ఈ సందర్భంగా విశ్వనుథుల దినకర్‌మాటాడుతూ పశ్చిమనియోజకవర్గం శాసన సభ్యులు ఎమ్మెల్యే గణబాబుకు, పల్లాశ్రీనివాస్‌కు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమనియోజక వర్గంలో తెలుగుదేశంపార్టీకి జనసేన పార్టీకి సమన్వయం చేసుకుంటూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు కృషిచేస్తానని తెలియచేసారు.

## అట్టహాసంగా ప్రారంభమైన నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు తాలపుట్టి బిర్యాని హోటల్

### నటుడు శివాజీ విశాఖ ఎంపీ సత్యనారాయణ హాజరు

### -బిర్యాని ప్రియులకు అడ్డాగా మారనున్న చెన్నై తలపుట్టి బిర్యాని హోటల్



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ఆహా అనేలా అదిరే బిర్యాని రుచులకు కేరాఫ్‌గా నిలిచిన తాలపుట్టి బిర్యాని పాయింట్ ఇప్పుడు విశాఖ కు తరలివచ్చింది. ఏపీకి తలమానికంగా నిలిచి పర్యాటకులతో ఆహ్లాదభరితంగా ఉండే విశాఖలో సరకొత్త రుచులతో బిర్యాని టెస్ట్ ను అందించేందుకు ఇప్పుడు తాలపుట్టి బిర్యాని సాగరతీరానికి తరలివచ్చి సిద్ధమైంది. హైదరాబాద్ లో బిర్యానీ అందించి భోజన ప్రియులను సంతృప్తి పరిచేందుకు పసందైన రుచులతో సిద్ధమైంది మూడు బ్రాంచ్ లు విశాఖ నగరంలో క్యూ మార్ట్ రామ్‌నగర్ లాసన్స్ బై కాలనీ మధురవాడ మూడు ప్రాంతాల్లో ఈ బ్రాంచ్ లను ఏర్పాటు చేసిన బిర్యానీ రుచుల సాగర తీర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంచారు నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు అంటేనే ఫేమస్.సినీ నటుడు శివాజీ ప్రారంభించారు. ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కార్పోరేటర్ సుధారాణి పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బిర్యాని రుచులను అందించడంలో ప్రత్యేకతను చాటుకుంటున్న హర్షం వ్యక్తం చేశారు. విశాఖకు వున్న ప్రధాన్యత దృష్ట్యా వచ్చే పర్యాటకులు ప్రజలకు వ్యాపార వేత్తలకు నచ్చి మెచ్చే రీతిలో నాణ్యమైన బిర్యాని రుచులను అందించి మరింత కీర్తిని సాధించాలని ఆకాంక్షించారు. నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు అధినేత కిరాక్ ఆర్పీ మాట్లాడుతూ తమ సంస్థల ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రత్యేక గుర్తింపు సాధించామని తెలిపారు.ఫ్రాంచైజ్ కావాలంటే 9542254955, 8309254955 ఈ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ 63వ జయంతి



జగదాంబ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విఎంఆర్‌డిఏ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ద్రోణంరాజుశ్రీనివాస్ జయంతి వేడుకలు వివేకానంద సంస్థలో లయన్స్‌క్లబ్ సహకరంతో మెగారక్తదానం శిబిరం ఏర్పాటు చేసారు.ద్రోణంరాజు శ్రీనివాస్ అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం జరగిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతి ధులుగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, వైఎస్సార్సీపి విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలాగురువులు, వైఎస్సార్సీపి రాష్ట్ర మహిళ విభాగం ఉపాధ్యక్షులు పేడాడరమణీకుమారి,గ్రంధాలయ చైర్మన్ కొండా రాజీవ్, షేక్‌కార్పొరేషన్ చైర్మన్ షబీరా బేగం,కార్పొరేటర్లు ఉరుకూటి నారయణరావు,, దూరిఅప్పల రత్నం, బిపిన్‌జైన్, సీనియర్ నాయకులు డా.జహీర్ అహ్మద్, మాజీ వుడా చైర్మన్ పియస్.యన్.రాజు ఎస్‌కెఎంఎల్ చైర్మన్ కొల్లి ధనలక్ష్మి,మాజీ కార్పరేటర్లు జగ్గుపల్లిఅప్పలరాజు, పోలిపిల్లిజ్యోతి,టర్నర్ చౌల్ట్రీ మాజీచైర్మన్ లింగం శ్రీనివాస్,పల్లాదరాగరావు, దక్షిణ నియెజకవర్గం సీనియర్‌నాయకులు, ద్రోణంరాజు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ శ్రేణులతో ముఖ్య సమావేశం నిర్వహణ

### జనసేన నాయకులు వంశీకృష్ణ యాదవ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

పొలమాంబ గుడి ఆవరణలో గల ఫంక్షన్ హాల్ లో జీవీఎంసీ 98వ వార్డు ల పరిధిలో అన్ని వార్డులు గల జనసేన పార్టీ శ్రేణులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు వంశీకృష్ణ యాదవ్ ఆద్వర్యంలో ఈ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అనంతరం ఇటీవల జనసేన పార్టీ లో చేరిన కొణతాల రామకృష్ణ ఇంటర్డక్షన్ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర జనసేన పార్టీ జిల్లా జనసేన పార్టీ నాయకులు, ఉత్తరాంధ్ర జిల్లాల మహిళా కోఆర్డినేటర్‌లు వివిధ నియోజకవర్గాల ఇంచార్జిలు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు, కార్పొరేటర్‌లు 98వ వార్డుల అధ్యక్షులు జనసేన వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.




## విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు జయంతి కార్యక్రమాలు

### విశాఖ డైరీలో మెగా వైద్య శిబిరం



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విశాఖ డైరీలో విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని విశాఖ డయిరీ ఎండి ఎస్‌వి రమణ ప్రారంభించి మాట్లాడుతు ఈ రక్తదాన శిబిరాన్ని పేదలకు కొరకు, రక్తదానం చేసిన వారిని అభినందించారు. రైతులు, డయిరీ ఉద్యోగులు పక్షపాతి స్వర్గీయ ఆడారి తులసిరావు అని కొనియాడారు.ప్రతి ఒక్కరైతు ఆర్థికంగా ఎదిగి సంక్షేమంగా ఉండాలన్న తపనతోనే ఎప్పుడు ఆడారి తులసిరావు ఆలోచన చేసేవారు అని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ జన మేనేజర్ విజయరావు ప్లాంట్ జీఎం వెంకట్ మార్కెటింగ్ జీఎం పిఆర్‌ఓ గోవింద్, పీఅండ్ ఏ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కెకె రాజు






విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసికుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబందిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## సామర్థ్యం పెరిగిన నక్కపల్లి పోలీస్ స్టేషన్

### స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా అంబటి బాధ్యతలు స్వీకరణ



నక్కపల్లి, ప్రభాతవార్త

అటు పారిశ్రామికంగా ఇటు జాతీయ రహదారి రాష్ట్రంలోనే ఉంచుకుని ఇప్పుఇ వరకు ఉన్న నక్కపల్లి పోలీస్ స్టేషన్ సామర్థ్యాన్ని పోలీస్ ఉన్నతాధికారులు పెంచారు. గత 8 ఏళ్ల క్రితం నక్కపల్లి పోలీస్ స్టేషన్లో అడ్డురోడ్డు కేంద్రంగా సర్కిల్‌గా ఏర్పాటు చేసిన ఆ సర్కిల్ పరిధిలో నక్కపల్లి, కోటవురట్ల, ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్లో అనుసంధానంగా ఉండేవి. అటువంటిది నక్కపల్లి మండలంలో ఉండే పరిస్థితులు బట్టి నక్కపల్లి పోలీస్ స్టేషన్‌కు సిఐ నేతృత్వంలో ఇరువురు ఎస్సైలు ఉండేటట్టు నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు ఇటీవల పదోన్నతి పొందిన అంబటి విజయ్ కుమార్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్థాయిలో బుధవారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన సిఐ అంటి విజయ్‌కుమార్‌ను పలువురు స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ మేరకు సిఐ అంబటి విజయ్‌కుమార్ మాట్లాడుతూ నక్కపల్లి స్టేషన్ సామర్థ్యం మారిన సందర్భంగా ప్రజల వద్దకే పోలీసులు అనే విధంగా నేరాల సంఖ్య తగ్గిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కృషి చేస్తూ ఫ్రెండ్లీ పోలీస్ అనే విధంగా ముందుకు నడిపిస్తామని స్థానిక విలేకరులకు తెలిపారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులు కలవడానికి విజయ్‌కుమార్ వెళ్లారు.

## మేయర్‌ను కలిసిన జీవీఎంసీ అదనపు కమిషనర్ విశ్వనాధన్



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విశాఖపట్నం, నరగపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కె ఎస్ విశ్వనాధన్ మర్యాద పూర్వకంగా నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో కలిసి పుష్పగుచ్ఛంగా అందించారు ఈసందర్భం గా విశాఖ జిల్లా జాయింట కలెక్టర గా నగరానికి ఎన్నొ సేవలు అందించి జీవీఎంసీ అదనపు కమిషనర్ గా బదిలీపై వచ్చిన విశ్వనాధన్ ను మేయర్ అభినందిస్తూ నగర ప్రజలకు మెరుగైన మరిన్ని సేవలు అందించాలని ఆమె కోరారు.

## సమ్మె నుండి విధుల్లోకి చేరిన వెలుగు ఉద్యోగులు

రంపచోడవరం / రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఏ ఎదురుగా సమస్యలను పరిష్కరించాలంటూ నిరసన దీక్షలు చేపట్టిన వెలుగు (సెర్ప్) ఉద్యోగులుగురువారం నుండి సమ్మెను విరమించి విధుల్లోకి చేరుతున్నట్లు రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్‌గనోరేకు వినతిపత్రం ఇచ్చారు.శుక్రవారం నుండి విధులకు యదావిధిగా హాజరవుతారని ఏపిడి శ్రీనివాసరావును ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా తెలిపారు. రంపచోడవరం, చింతూరు ఐటిడిఏల పరిధిలోగల 70 మంది సిసి, ఏపియంలు, కార్యాలయసిబ్బంది కలిపి 92 మంది సమ్మెలో ఆరు రోజులు పాటు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కారుణ్యనియామకాలు అమలు చేయాలని, పలుసమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని దీక్షలను చేసారు. రాష్ట్రస్థాయి కమిటీతో మంత్రులు జరిపిన చర్చలు నేపద్యంలో సమ్మె నుండి ప్రస్తుతం వైదొలగడటం జరిగింది, 92 మంది ఉద్యోగులు విధుల్లోకి చేరారని ఏపిడి అన్నారు.



## ఆహుతులను ఆకట్టుకున్న విద్యార్థుల సంగీత ప్రదర్శనలు




జగదాంబ, ఫిబ్రవరి 1.ప్రభాతవార్త

త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు చాలా మంది విద్యార్థులు బృందాలుగా పాల్గొన్నారు. శ్రీశ్రీ మ్యూజిక్ అకాడమి, హంసా అకాడమి, విద్యాదరి స్కూల్‌ఆఫ్‌మ్యూజిక్, శ్రీసువే సంగీత విద్యాలయం విద్యార్థులు బృందాలుగాచక్కటి ప్రతిభ కనబరిచారు. సాక్సోఫోన్‌పై శ్రీకాకుళం జిల్లా మారుమూల గ్రామం తండెం వలస, గాడిముడిదాం నుండి వచ్చి కామరాజు హరికృష్ణ అద్భుతంగా వాయించి శ్రోతల మన్ననలను పొందారు. సాంప్రదాయసంగీతం గ్రామాలలో నుండి మళ్ళీ రావడం చాలా శుభసూచకమని విఎంఆర్‌డిఎ అధ్యక్ష, కార్యదర్శులు మెచ్చుకున్నారు. వైద్య వృత్తిలో తీరిక లేకపోయనా సంగీతం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని చక్కటిసందేశాన్ని ఇస్తు వీణ వాయించేరు. డాక్టర్ వెంపటి రామనరసింహం.అతి పిన్న వయస్సు ఉన ఆదిత్య గాయత్రివరేణ్య, ఋష్ణశృతి, ప్రీతి,మహతి వయోలిన్ పంచకం వాయించి అందరి మన్ననలు పొందారు.సీనియర్ కచేరీలలో ఈ ఏడాది సంగీత కళాభారతి పురస్కా గ్రహీత ముట్నూరు జలజాక్షి వారిఅనుభవాన్ని రంగరించి అద్భుతమైన అతు ్యత్తమమైన కచేరిని అందించారు.ఈ రోజుపది నిమిషాలవి 64 కచేరీలు, 15నిమిషాల కచేరిలు1, సీనియర్ విభాగంలో 5 కచేరీలు జరిగాయి. మొత్తంగా 175 మంది కళాకారు పాల్గొన్నారు. సాక్సోఫోన్ శ్రీకాకుళం కళాకారులు అద్భుతంగా వాయించి మెప్పించారు. ఈరోజు వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం, తణుకు, హైదరాబాద్ నుంచి పాల్గొన్నారు. సీనియర్ కచేరిలలో డాక్టర్.పతులరమ కచేరి అత్యున్నతమైన స్థాయలో జరిగింది.సంగీత కళాభారతి బిరుదు గ్రహీత ముట్నూరిజలజాక్షి కచరి శ్రోతలను మంత్ర ముగ్ధలను చేసింది.ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎన్‌రాజు, డాక్టర్ రాంబాబు,పైడా కృష్ణప్రసాద్,పంతులగోపాలరావు, ఎంఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీసీలను గుర్తించే రాజకీయ పార్టీలకు మా మద్దతు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

కేవలం ఎన్నికల సమయంలో బీసీలను వాడుకుంటున్న ఆయా రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పే విధంగా రాజ్యాధికారమే లక్ష్యంగా అన్ని బీసీ సంఘాలు ఏకత్రాటిపైకి వచ్చి ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు కోరారు. గురువారం నగరంలోని బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయితే కేవలం కొంత మంది బీసీ సంఘాల నాయకులు వారి పదవులను కాపాడుకోనేందుకు ఆయా రాజకీయా పార్టీలతో కలసి ఉన్నసమయంలో బీసీలకుఎన్ని అవమానాలు జరిగినా పట్టించుకోకుండా తీరా పదవులు కొల్పోయిన తర్వాత బీసీలంతా ఐక్యంగా ఉండాలంటూ ఆరోపించడం సరికాదున్నారు. జనభాలో 50శాతం పైగా వున్న బీసీలను దళిత, ఆదివాసి మైనార్టీ ప్రజలను నము ్మకుంటే బీసీ నాయకులుకు ఆత్మగౌరవం రాజ్యాధికారం సామాజిక న్యాయం లభిస్తుందనే విషయాన్ని నేటి బీసీల నేతలంతా గుర్తించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు ఏ రాజకీయ పార్టీ అయితే సముచిత స్థానం కల్పించి పదవులను కేటాయిస్తుందో వారికే బీసీ సంఘ నేతలంతా మద్దతు తెలియజేయాలని కోరారు. ఈసమావేశంలో సంఘవం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాస్‌రావు ఉత్తరాంధ్ర పొలిటికల్ జేఏ సి కన్వీనర్ గొర్లె శ్రీనివాసనాయుడు, ఉత్తరాంధ్ర అధ్యక్షులు కర్రీ దనంజయనాయుడు, విశాఖ అధ్యక్షులు పల్ల రమణయాదవ్, గౌరవ అధ్యక్షులు కామన వెంకటసుబ్బారావు, కార్యదర్శి ప్రసాద్, బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాసనాయుడు బిసి ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి సంసద్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వాడ పోలీస్ స్టేషన్ నూతన సీఐకి అభినందనలు

### బదిలీ అయినా సీఐకి వీడ్కోలు -ఆగనంపూడి అఖిలపక్ష నాయకులు

అగనంపూడి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

దువ్వాడ పోలీస్ స్టేషన్లో నూతనంగా సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన వివి సీఎం ఎర్రమనాయుదుని బదిలీ అయినా సీఐ బి శ్రీనివాసరావుని అగనంపూడి అఖిలపక్ష నాయకులు దుశాలువాలు కప్పి పూల బోకేలు అందజేసి ఘనంగా సన్మానించారు. బదిలీ అయినా సీఐ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ నా యొక్క విధి నిర్వహణకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన దువ్వాడ సర్కిల్ ప్రాంత రాజకీయ నాయకులకు ప్రజా సంఘాలకు మా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన సీఐ వివి సీఎం ఎర్రమనాయుడు మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ప్రశాంతంగా జనజీవనం సాగించుటకు శాంతి భద్రతలు కల్పించే నావిధి నిర్వహణకు అందరూ సహకరించాలని అన్నారు. విశాఖ పార్లమెంట్‌రీ టీడీపీ అధికార ప్రతినిధి నెల్లి శ్రీనివాసరావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశాఖ నగర వైసీపీ బీసీ సెల్ నాయకులు తోకాడ రాము, విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు, 79వ వార్డు సీనియర్ నాయకులు బుల్లెట్ రాజు, విశాఖ జిల్లా లైన్‌స క్లబ్ చైర్‌పర్సన్ కడిమి హనుమంతరావు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి వల్ల ఉమ్మడి విశాఖ జిల్లాకు ఒరిగింది ఏమీ లేదు

### టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

రాబోయే ఎన్నికలకు సిద్ధం అంటూ విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం పరిధిలోని సింగివలస నుంచి సమరసంఖం పూరించిన జగన్‌రెడ్డి విశాఖ గురించి గానీ ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేస్తా, అంటూ నాలుగు సంవత్సరాలు మాయ మాటలు అసత్య మాటలు చెప్పిన జగన్‌రెడ్డి ఉత్తరాంధ్ర ను ఉద్ధరించడానికి మూడు రాజధానులు అంటూ ఉత్తరాంధ్రకు చేసింది ఏమిలేదన్నారు.ఫ్యాక్టరీలను ఇతరులకు తరిమివేసి కక్షలు కార్పన్యంతో ఉత్తరాంధ్రను సర్వనాశనం చేశారు. మెట్రో రైల్ ప్రాజెక్టు అని చెప్పి దానికి నెల క్రితం వరకు బీపిఆర్ ఆమోదించలేదని తీరా ఇప్పుడు ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కేంద్రానికి పంపారని ఇదంతా ఎన్నికల మాయ తప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదన్నారు. ఆధాని డేటా సెంటరను టీడీపీ హాయామంలో కేటాయించిన భూమిని జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే రద్దు చేశారని ఆ తర్వాత ఆయనే భూమిచ్చి గత ఏడాది మే నెలలో శంకుస్థాపన చేశారని అక్కడ ఇప్పటికీ పనులు మొదలుపెట్టలేదని అన్నారు. విశాఖలో భారీ పెట్టుబడులు సదస్సు నిర్వహించిన కోట్లాది రూపయాలు ఖర్చు చేసినా విశాఖకు ఒరిగింది. ఏమీ లేదన్నారు. 500కోట్లు పెట్టి జగన్‌రెడ్డి కోసం రాజదర్బార్ లాంటి భవనాన్ని రుసుకొండ లో ఏర్పాటు చేసుకున్నాడని ప్రజల సొమ్ముతో వృధాగా నిర్మాణాలు చేశారని అంతకు మించి విశాఖ కు చేసింది ఏమీ లేదని ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతువని జగన్ మోహన్‌రెడ్డి ఏమి సాధించానని ఎన్నికలకు సిద్ధం అంటున్నావు జగన్‌రెడ్డి అని అన్నారు.

## కేన్సర్ వ్యాధిగ్రస్తుడు కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణీ




అగనంపూడి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

పాత అగనంపూడిలో అద్దె ఇంట్లో భార్య ఇద్దరు ఆడపిల్లలతో వుంటున్న చొడవరపపు గణేష్ కేన్సర్ వ్యాధితో బాధపడుతు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపి సర్వహిత చారిటబుల్ ట్రస్ట ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా నిత్యావరసర సరుకులు అందజేసారు. అలాగే వారికి కొంత ఆర్థిక సహాయం చేస్తామని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. ట్రస్ట్ చైర్మన్ ఎమ్ మస్తాన్ రెడ్డి, ప్రధాన సలహాదారుడు పట్టా రామ అప్పారావు, వ్యవస్థాపకుడు గుదే సుశీల, గజేంద్రరావు, సహాయ కార్యదర్శి లక్కరాజు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద ఔషధ పరిశోధనలలో సిసిఆర్ఎఎస్ కృషి

### గీతం అంతర్జాతీయ సదస్సులో ఆయుష్ డైరెక్టర్ డాక్టర్ బాబు



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

దేశంలోని ఔషధ పరిశోధనలు సామాన్యప్రజలకు చేరువ కావడానికి కేంద్ర ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చి ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ (సిసిఆర్ఎఎస్) విశేషంగా కృషి చేస్తోందని సెంట్రల్ ఆయుర్వేదిక్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జి బాబు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో ఆరోగ్య రక్షణకు సంబంధించిన పరిశోధనలకు గల అవకాశాలు, సవాళ్ళు అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సును గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఆయుష్ 64 ఔషధం దేశ వా ్యప్తంగా ప్రజలకు వినియోగంలోకి తెచ్చామని అదే తరహాలో ఆయుష్ 84 ఆయుష్-56 , ఆయుష్ 64 ఔషదాలను వివిధ రోగాల నివారణకు వాడటం ఆయుర్వేదంపై ప్రజలకు గల నమ్మకాన్ని తెలియజేస్తోందన్నారు. కలకత్తాలోని తమ ఆయుష్ అనుబంధ విభాగం ఔషధ పరిశోధనలతో పాటు 40రకాలు ఔషధాల తయారీ పై దృష్టి సారించిందన్నారు. కలకత్తాతో సహ దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆయుష్ అసుపత్రిలు రోగనిర్ధారణ పరీక్షా కేంద్రాలకు ఆదరణ పెరుతోందన్నారు. ఔషద పరశోధనలను ప్రోత్సహించడానికి దేశంలోని ఐఐటీలు సిఎస్ఐ ఆర్ ప్రయోగశాలలు నైపర్ వంటి ప్రఖ్యాత సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార మ్శీలో జరుగుతున్న పరిశోధనలను ఆయన అభినందించారు. గౌరవ అతిధిగా హాజరైన భారత ప్రభుత్వ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ డాక్టర్ ఎ రామకిషన్ మాట్లాడుతూ భారత ఔషధ పరిశ్రమ 53మిలియన్ డాలర్ల వృద్ధి సాధించిందని ప్రపంచంలోని ఔషధ ఉత్పత్తులకు కేంద్రంగా మారిందన్నారు. ఔషధ ఉత్పత్తులలో నూతన అవిష్కరణలవైపు దేశం అడుగులు వేస్తోందని దీనికి విద్యాలయాలలోని యువ పరిశోధకులు సహకారం అవసరమన్నారు.నూతన ఔషధాల పరిశోధనలకు ముందుకు వచ్చేవారికి తమ సహకారం ఉంటుందన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ దేశ ఆరోగ్య రంగం వైద్య పరిశోధనలలో సహితం బలోపేతంగా తయారువుతోందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన ప్రొఫెసర్ జగత్తరణ్‌దాస్ మాట్లాడుతూ ఔషదాల కోంస ప్రపంచదేశాలు ప్రస్తుతం భారతదేశంవైపు చూస్తున్నాయని పరిశోధకులు మానవాళికి మేలు చేసే దిశగా అధ్యయనాలు చేపట్టాలన్నారు. కోవిడ్ సమయంలో స్వల్పకాలంలో అభివృద్ధి చేసిన వ్యాక్సిన్ ల ద్వారా భారత దేశ ఔషధ పరిశోధనలకు మంచి గుర్తింపు లభించిందన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రాజా, ప్రొఫెసర్ జి శివకుమార్, సదస్సు కన్వీనర్ డాక్టర్ పార్థారాయ్ కోకన్వీనర్ డాక్టర్ పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.









## తాత చేతుల మీదుగా
# మెడల్ అందుకున్న మనవరాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త


అకడమిక్ లోనూ, స్కూల్‌లో జరిగిన ఆటల పోటీల్లో భాగంగా రన్నింగ్ రేసులో రెండో బహుమతి సాధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మనవరాలు (విజయ్,సువర్ణల గారాలపట్టి) నిహితకి మెడల్‌ను తాత అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా అందుకున్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 2 ఫిబ్రవరి, 2024


# త్వరలో 6100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్

## టీచర్ అభ్యర్థులకు తీపికబురు : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో టీచర్ అభ్యర్థులకు తీపికబురు అందించిందని 6100పోస్టులతో ఒకటి రెండు రోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు రాష్ట్ర వ్యాప్తంగా 185కేంద్రాల్లో 15రోజుల పాటు డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ విద్య అమలుకు శ్రీకారం**

విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి దేశానికి ఆదర్శంగా మిగతా 8లో



# టీడీపీలో టికెట్ల జోష్

విశాఖ, అనకాపల్లి లోక్‌సభ సీట్లకు భరత్, దిలీప్ -విశాఖ ఉత్తరం నుంచి బండారు అప్పలనాయుడుకు ఛాన్స్ -గండిబాబ్జిని మాడుగులకు మార్చే అవకాశం -మొదటి జాబితాలోనే గంటా, గణబాబు, వెలగపూడి, అనిత, విజయ్ పేర్లు



8లో

# కోటపాడులో కోటి కాంతుల సంక్షేమ బావుటా



8లో

కోటపాడులో గడపగడపకు పర్యటించిన డిప్యూటీ సీఎం బూడి





రాజ్యసభ సభ్యులు కె.విజయసాయి రెడ్డికి గురువారం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలుకుతున్న వైసీపీ శ్రేణులు -విశాఖపట్నం, ప్రభాతవార్త

# స్వచ్ఛ భారత్‌లో మేజర్ పోర్టులలో విశాఖ పోర్టు ఆథారిటీకి అవార్డు

## కేంద్ర పోర్టు, నౌక, జలరవాణా మంత్రిత్వశాఖలో మూడో స్థానంలో విశాఖ పోర్టు



8లో



రాజ్యసభ సభ్యులు గురుతుల్యులు విజయసాయిరెడ్డిని స్థానిక విమానాశ్రయంలో గురువారం ఉదయం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సీపీ మహిళా జోనల్ ఇంచార్జి డైరెక్టర్ ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బెందాళం పద్మావతి కలిశారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

# సిగ్గుపడాలి జగన్మోహన్‌రెడ్డి ....

కబ్జాల గుప్పిట్లో విశాఖ భూమాతను బంధీ చేసి -రైల్వే జోన్ కోసం 53ఎకరాల భూమిని ఇవ్వలేకపోయారు -విశాఖ విముక్త ప్రాంతంగా చేసుకునేందుకు ఇప్పటికే ప్రజలు సిద్ధమైపోయారు -ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



8లో

# విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహ ఆవిష్కరణ

## కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



8లో



పదోన్నతిపై బదిలీ అయిన నర్సీపట్నం ఏఎస్‌పి అధిరాజ్ సింగ్ రాణాని కలిసిన చింతకాయల రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు -విశాఖపట్నం, ప్రభాతవార్త

# డాల్ఫిన్ హిల్స్, యారాడ బీచ్ ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్



8లో

# ఘనంగా విశాఖ జనసేన పార్టీ నేతల ఆత్మీయ సమావేశం

## మాజీ మంత్రి కొణతాల రామకృష్ణని గజమాలతో సన్మానం చేసిన నగర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్



5లో

# 2023లో విశాఖ విమానాశ్రయం నుంచి 28.97 లక్షల మంది ప్రయాణం

## అభివృద్ధిరేటు 23 శాతం -9 నుండి హైదరాబాద్‌కు కొత్తదేశీయ విమాన కనెక్షన్-9 నుండి థాయ్‌లాండ్‌కి వారానికి మూడుసార్లు నేరుగా విమానం




8లో

# స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం

## ఎడ్ల పందాలు, పొట్టేలు పందాలు, సాంస్కృతిక కార్యక్రమాలు -ఎడ్ల పందేల విజేతలకు బహుమతులు అందజేసిన డిప్యూటీ సీఎం బూడి



8లో

# స్వచ్ఛ భారత్‌లో మేజర్ పోర్టులలో విశాఖ పోర్టు ఆధారిటీకి అవార్డు

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు ఆధారిటీ సిగలో మరో కలికితురాయి చేరింది కేంద్ర పోర్టులు నౌకా, జలరవాణా మంత్రిత్వ శాఖలో చేపట్టిన స్వచ్ఛతా పఖ్వాడలో విశాఖపోర్టు మూడో స్థానం, మేజర్ పోర్టులలో ఏకైక పోర్టుగా అవార్డును అందుకుంది. న్యూఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ చేతుల మీదుగా విశాఖపోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు గురువారం అవార్డును అందుకున్నారు. చైర్‌పర్సన్‌తో పాటు పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ చీఫ్ ఇంజనీర్ హరియా ఉన్నారు. స్వచ్ఛత పఖ్వాడాలో భాగంగా కేంద్ర పోర్టులు నౌకా, జలరవాణా మంత్రిత్వ శాఖలో కొన్ని సూచనలను అమలు చేయాలని నిర్ధేశించింది ముఖ్యంగా పాఠశాలలు గ్రామాల దత్తత, సమూహాలకు నీటి శుద్ధి, పరిశుభ్రత, స్వచ్ఛత ఆడిటల నిర్వహణ, స్వచ్ఛతా అభియాన్‌లో భాగంగా సరికొత్తగా నూతన పనులు,కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను మంత్రిత్వ శాఖ పరిగణలోకి తీసుకుంది అన్ని మేజర్ పోర్టులలోనూ స్వచ్ఛతా పఖ్వాడా అమలు తీరును తెలుసుకునేందుకు బృందాలను ఏర్పాటు చేసింది. వీటిలో ఒక బృందం విశాఖపట్నం పోర్టులో మే 2023లో పర్యటించి స్వచ్ఛపఖ్వాడ అమలు తీరును పరిశీలించి మంత్రిత్వ శాఖకు నివేదికను అందజేసింది. విశాఖపట్నం పోర్టు స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి వివిధ కార్యక్రమాలను అమలు చేసింది వీటిలో డాక్ ఏరియా పరిశుభ్రత, షెడ్స్ మరమ్మత్తులు నిరుపయోగంగా అపరిష్కృతంగా ఉన్న వస్తువలను డిస్పోజ్ చేయడం అన్ని బోర్డులు దిక్సూచీలకు ఒకే విధమైన రంగుల విధానాన్ని అమలు చేయడం పోర్టు రహదారుల మరమ్మత్తులు, శుభ్రపరచడం టాయిలెట్‌ల ఆధునీకరణ, డస్ట్ బిన్‌ల ఏర్పాటు పరిశుభ్రతా, చేయదగిన చేయకూడని పనులుకు సంబందించి సందేశాలతో కూడిన బోర్డుల ఏర్పాటు డ్రైనేజ్ వర్షపునీటి నిర్వహణ, మరమ్మత్తు పనులు, బహిరంగ ప్రదేశాలలో మొక్కలు నాటడం పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించేందుకు పోర్టు సిబ్బందికి నిరంతరం శిక్షణ వంటికార్యక్రమాలు ఉన్నాయి. స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా విశాఖపోర్టు ఆధారిటీ మూడో స్థానం పొందడంపై పోర్టు చైరపర్సన్ డా. ఎం అంగముత్తు పోర్టు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# త్వరలో 6100పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్

7వ పేజీ తరువాయి..

నిలిచిన జగన్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ (ఇంటర్నేషనల్ బాకలారేట్) విద్య అమలుకు శ్రీకారం చుట్టిందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఎస్సీఈఆర్టీ ఐబీ బోర్డు ఒప్పందం జరిగిందని అన్నారు. ఈ మేరకు ఈ ఏడాది ఉపాధ్యాయులు అధికారులకు ఐబీపై శిక్షణ అందించనన్నుట్లు తెలిపారు. 2025 సంవత్సరం నుంచి ఒకటో తరగతిలో ఐబీ సిలబస్ ప్రారంభం కానుందని ఉమ్మడిగా సర్టిఫికేట్ అందించినట్లు అన్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయికి ప్రభుత్వ విద్య తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేనిని అన్నారు.

### ఇంధన రంగంలో పెట్టుబడుల ప్రవాహం

రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతంలో భారీగా సోలార్ విండ్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయని ఇంధన రంగంలో రూ 22,302 కోట్లు పెట్టుబడులతో 5300 మందికి ప్రత్యక్షంగా వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని విజయసాయిరెడ్డి తెలిపారు.

# సిగ్గుపడాలి జగన్మోహన్‌రెడ్డి ....

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విశాఖలో మీకు వీరవిధేయత ప్రదర్శించే అస్మదీయులకు కావాల్సినంత దోచి పెట్టేశారు. కానీ రైల్వే జోన్ కోసం మాత్రం 53ఎకరాలు భూమి దొరకలేదు అని ఎద్దేవా చేశారు. విశాఖలో మీ విలాస రాభవనాల కోసం వందల కోట్లతో కట్టుకున్న రాజకోటకు మాత్రం భూమి దొరకుతుంది. కానీ రైల్వే జోన్ కోసం మాత్రం భూమి దొరకలేదు అని ప్రశ్నించారు. ఈ గడిచిన ఐదేళ్లలో మీరు మీ నాయకులు విశాఖలో ఎవరెవరూ ఎంతెంతా దాచుకున్నారో దోచుకున్నారు లెక్కలతో సహా చెప్పడినికి మేము సిద్ధం అనివిశాఖ రైల్వే జోన్ కోసం 53ఎకరాల భూమిని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగామని ఏపీ ప్రభుత్వం ఇంకా భూమి అప్పగించలేదు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. జోన్ ఏర్పాటు కోసం డీపీఆర్ కూడా సిద్ధమయింది. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు భూమి ఇస్తే అప్పుడు పనులు మొదలు పెడతాని అశ్విని వైష్ణవ్ క్లియర్‌గా బెబుతున్నారు. విశాఖకు రైల్వే జోన్ రాకపోవడానికి కారణం మీరేనని కేంద్రం స్పష్టంగా చెబుతుంది ఇప్పటికైనా కళ్ళు తెరవండి జగన్మోహన్‌రెడ్డి రైల్వే జోన్ అనేది ఉత్తరాంధ్ర ప్రజల మూడు దశాబ్దాల కల... మీరు ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలతో ఆడుకోవద్దు అని హితవు పలికారు. విశాఖలో మీరు దోచుకోవడం పై పెట్టిన శ్రద్ధ అభివృద్ధి పైన పెట్ట ఉంటే ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల రైల్వే జోన్ ఎప్పుడో వచ్చి ఉండేది విశాఖ రైల్వే జోన్ కోసం 53ఎకరాలు స్థలం ఇవ్వకుండా రైల్వే జోన్ రాకుండా ఉండడానికి కారణమైన మీరు....వచ్చే ఎన్నికలకు మీరు సిద్ధమా అని ఏ మొహం పెట్టుకుని అడుగుతున్నారు అని? చరిత్రలో మీరు విశాఖ ద్రోహిగా మిగిలిపో యారు...విశాఖను వైకాపా విముక్త ప్రాంతంగా చేసుకునేందుకు ఇప్పటికే విశాఖ ప్రజలు సిద్ధమైపోయారు. రాబోయే ఎన్నికల్లో మీ ప్రభుత్వం పతనం ఇదే విశాఖ నుంచే ప్రారంభం అవుతుం దని గుర్తుంచుకోండి జగన్మోహన్‌రెడ్డి బాయ్ జగన్...బాయ్ బాయ్ జగన్ అని హాస్యస్పదంగా అన్నారు.

# విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహ ఆవిష్కరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



అంగరంగ వైభవంగా విశాఖ డయిరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహ ఆవిష్కరణ వారి జ్ఞాపకార్థం తులసీతీర్థం నందు స్వర్ణభూమి పెండి పొలం నందు నిర్వహించిన వరస మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త విశాఖ డయిరీ మాజీ చైర్మన్ తులసిరావు తనయుడు ఆడారి ఆనంద్‌కుమార్, విశాఖ డెయిరీ బోర్డు డైరెక్టర్ ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమకుమారి కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా భూలోకమాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతరం రాములవారి భజన చెకట సింహాద్రి అప్పన్న తోడపెద్దు...చిరతలు కోలాటం ఆరకు దింసా నృత్యాల, కేరళ డప్పుల వాయిద్యాల నడుమ ఆడారి తులసీరావు చిత్రపటాన్ని గుర్రపు బండిపై పురవీధులలో ఊరేగిస్తూ ఆశేష జనవాహిని మధ్య తులసీ తీర్థమును తీసుకువెళ్ళారు. అనంతరం తులసి తీర్థం నందు ఆడారి తులసిరావు విగ్రహ ఆవిష్కరణ తనయుడు ఆడారి ఆనంద్‌కుమార్ చేతు లమీదుగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వ్యక్తి స్వర్గీయ తులసీరావు అని అన్నారు. ఆదివిధంగా ఆయన బాటలోనే రైతులు డయిరీ ఉద్యోగులు వినియోగదారుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. అటు జగ...జటు తండ్రి ఆశయాలను అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ అని స్థానికులు కొనియాడారు. ఆడారి ఆనంద్‌కుమార్ ఎక్కడుంటే అక్కడ ప్రజల జీవితాల్లో ఆనందం ఉంటుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కన్నబాబు రాజు విశాఖ పార్లమెంట్ పరిశీలకులు ప్రసాద్‌తో కలిసి ఆయన ఆడారి తులసిరావు పూలమాల వేశారు. విశాఖ డెయిరీ బోర్డు డైరెక్టర్లు అధికారులు ఉద్యోగులు ఉత్తరాంధ్ర జిల్లాల పాల ఉత్పత్తిదారులు రైతులు పశ్చిమ నియోజకవర్గం వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు మండల కమిటీ నాయకులు సచివాలయ కన్వీనర్లు గృహసారధులు సీటుల ఆర్‌సీలు అభిమానులు పాల్గొన్నారు.

# కోటపాడులో కోటి కాంతుల సంక్షేమ బావుటా

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

వృద్ధాప్యంలో ఉన్న తమ జీవితాలకు ఈ ప్రభుత్వంలో పొందుకుంటున్న 3వేల రూపాయలు పింఛను నెలంతా గౌరవంగా జీవించేందుకు ఎంతగానో తోడ్పడుతున్నాయని తమకు న్యాయం చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి తమకు పెద్ద కొడుకుతో సమానమని జగన్ బాబు తీర్చుకోలేనిది పలువురు వృద్ధులు గడపగడపకు విచ్చేసిన పంచాయితీ రాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడుకి తెలిపారు. కోటపాడులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఉన్న అర్హత సమస్యలను త్వరతగతిన తీర్చేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని నాయకులకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పలకరించి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఎటువంటి ఆధారంలేకుండా దయనీయమైన అవస్థలో ఉండి మంత్రికి వారి సమస్యను ఏకరువు పెట్టగా మంత్రి స్పందించి ప్రభుత్వ తరఫున సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పింఛను అమలు అయ్యేందుకు ప్రతినెల పింఛను మొత్తాన్ని సొంతంగా అందిస్తానని హామీ ఇచ్చారు అనంతరం గ్రామంలో 5లక్షల రూపాయల ఎంపీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో రావాలమ్మ తల్లిగుడి వరకు నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును 18లోల రూపాయలతో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మండపాన్ని 1.20కోట్ల రూపాయల నిధులతో 1 నుంచి 7వ వార్డు వరకు అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజ్ కాలువలను 10లక్షల రూపాయలతో దిగువ యాతపేట నుంచి నిర్మించిన సీసీ డ్రైనేజ్ వ్యవస్థ 20.80లక్షల రూపాయల నిధులతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ నూతన భవనాన్ని, జల్ జీవన్ మిషన్‌లో భాగంగా 2.20లక్షల రూపాయల అంచనాలతో ఏర్పాటు నూతన వాటర్ ట్యాంక్ ను ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ ఎంపీపీ రెడ్డి, జగన్మోహన్ మండల దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, పార్టీ అధ్యక్షులు బూరు బాబురావు గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి లో స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం పరస తులసీతీర్థం లో జరిగింది. ఎడ్ల పందాలు పోట్లేలు పందాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఎడ్ల పందాలను డిప్యూటీ సీఎం మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆడారి ఆనంద్‌కుమార్ విశాఖ పార్లమెంట్ పరిశీలకులు మల్ల విజయప్రసాద్ ప్రారంభించి వీక్షించారు. ఈసందర్భంగా మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకునే విధంగా ఈకార్యక్రమం ఆనంద్‌కుమార్ చేపట్టడం ఆనందదాయకమన్నారు. రైతులు వ్యవసాయం చేయడం కాకుండా క్రీడల్లో కూడా ఏ మాత్రం తీసిపోరని ఆయన అన్నారు. ఎడ్ల పందాలు పొట్టేల పందాల్లో అందరూ ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అద్భుతమైన ప్రదర్శనలతో సూపర్ జోడి

ఆరిలోవ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

జీ తెలుగు ప్రారంభించిన నాన్‌స్టాప్ షో సూపర్ జోడీ, సెలబ్రిటీ డ్యాన్స్‌రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించిందని మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్‌తో సూపర్ జోడీ షో ప్రేక్షకుల ముందుకు రాబోతుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రతి ఆదివారం ఎపిసోడ్‌తో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న, ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని అన్నారు.

# 2023లో విశాఖ విమానాశ్రయ నుంచి 28.97 లక్షల మంది ప్రయాణం

జగదాంబ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విశాఖపట్నం విమానాశ్రయం 2022లో 22.28 లక్షల మంది ప్రయాణికులతో పోలిస్తే 2023లో 28.97 లక్షల మంది ప్రయాణికలను వారి వారిగమ్యస్థానాలకు చేర్పించిందని దీని వృద్ధిరేటు 23 శాతమని ఎయిర్‌ట్రావెలర్స్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ సింబియోసిస్ నరేష్‌కుమార్ తెలిపారు. గురువారం నగరంలోని ఒ హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం విమానాశ్రయం 9వ తేదీ నుండి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ద్వారా హైదరాబాద్‌కు కొత్త దేశీయ విమాన కనెక్షన్‌ను కలిగి ఉందన్నారు. ఏప్రిల్ 26 నుండి వారానికి మూడు సార్లు మలేషియా (కౌలా లంపూర్)కి డైరెక్ట్ ఫ్లైట్.ఎయిర్ ఏషియా,ప్రారంభధర రూ.4,999.వెబ్‌సైట్‌లో సేల్స్ బుకింగ్ ప్రారంభమయ్యిందన్నారు. ఏప్రిల్ 9 నుండిథాయ్‌లాండ్ (బ్యాంకాక్)కి నేరుగా విమానం ధర రూ.7,999. ఇది వారానికి మూడుసార్లు. టిక్కెట్లవిక్రయాలు ప్రారంభమయ్యాయన్నారు. ఏప్రిల్ నుండి వైజాగ్ విమానాశ్రయం-డిజి.యాత్ర,ఇన్‌లైన్ బ్యాగేజీ స్క్రీనింగ్ మరియు పది కొత్త అదనపు కౌంటర్లు.ఎయిర్‌కార్గో అంతర్జాతీయ కార్యకలాపాలు ఏప్రిల్ నుండిప్రారంభం కానున్నాయి. ఏజెన్సీ షార్ట్‌లిస్ట్ చేయబడిందని మరియు ఆమోదాలు ఇవ్వబడ్డాయన్నారు. సెక్యూరిటీ క్లియరెన్స్ కోసం వేచి ఉందన్నారు. మొదటి అంతస్తులో కొత్తవిఐపి కస్టమర్ లాంజ్ సిద్దంగా ఉంది. వచ్చే వారం కార్యకలాపాలను ప్రారంభించడానికి సిద్దంగా ఉందని ఎపిఎటిఎ వైస్‌ప్రెసిడెంట్ ఒ.నరేష్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో కె.కుమార్‌రాజా ఎపిఎటిఎ అధ్యక్షుడు, డిఎస్.వర్మ ఆపటా వైస్‌ప్రెసిడెంట్, ఎపి టూర్స్ అండ్ ట్రావెల్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాజారామ్ ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఇన్‌చార్జ్.సెక్రటరీ శ్రీనివాస్‌కుమార్,ధీరజ్ వైస్‌ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# డాల్ఫిన్ హిల్స్, యారాడ బీచ్ ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

విశాఖ నగరంలో మిలాన్ 2024కార్యక్రమాలు జరుగనున్న సందర్భంగా యారాడ ప్రాంతంలో డాల్ఫిన్ హిల్స్ యారాడ బీచ్ ప్రదేశాల నందు పరిశుభ్రతా పనులు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత వర్మ అధికారులను ఆదేశించారు గురువారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ కే ఎస్ విశ్వనాధన్, నేవెల్ కమాండర్ సివిల్ మిలిటరీ లైసెన్స్ ఆఫీసర్ కిషోర్‌తో కలిసి యారాడ ప్రాంతంలో డాల్ఫిన్ హిల్స్ వై జంక్షన్ లైట్ హౌస్ డాల్ఫిన్ హిల్స్ నుంచి యారాడ బీచ్ వరకు హెల్త్ నిర్వహణను చేపట్టి త్వరితగతంగా సంబందిత పనులను పూర్తిచేయాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా. నరేష్‌కుమార్ ను కమిషనర్ ఆదేశించారు జీవీఎంసీ పరిధిలో గల యారాడ బీచ్ ప్రాంతాల్లో కూడా పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం పర్యవేక్షక ఇంజనీర్ రామ్మోహన్‌రావు, సహాయ వైద్యాదికారులు డాక్టర్ సునీల్ కుమార్, డా.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఉద్యోగస్తులు, వ్యాపారస్తులను నిరాశపరిచిన బడ్జెట్

## 2047కల్లా అభివృద్ధిచెందిన దేశంగా ఇండియా -40వేల రైల్వేస్టేషన్లు, కోచ్‌లు అభివృద్ధి : ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్

జగదాంబ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



ప్రజల ఆదరణ పొందిన విధానాలను ఆశ్రయించకుండా ఆర్థిక సంస్కణలపై దృష్టిసారించి దీర్ఘకాలిక ప్రయోజనాలతకూడిన వృద్ధిని దృష్టిలో ఉంచుకునే బడ్జెట్ అని ఎపిచాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ విశాఖపట్నం మాజీ అధ్యక్షుడు పైడాకృష్ణప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఎపి చాంబర్స్ ఆఫ్ కామర్స్ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40,000 రైల్వేకోచ్‌లు వందేభారత్ ప్రమాణాలకుఅనుగుణంగా మార్చడానికి అభివృద్ధి చేయాలని నిర్మలాసీతారామన్ చెప్పడం చాలా మంచి పరిణామమన్నారు. దీని వల్ల అన్ని ప్రాంతాల నుండి ప్రయాణి కులు పెరిగి రైల్వేకు ఆదాయం పెరుగుతాదన్నారు.2047కల్లా ఇండియా అభివృద్ధి చెందిన దేశంగా తయారౌతాదని, ఈ పదేళ్ళలోమూడు రెట్లు అభివృద్ధి పెరిగింద న్నారు. ఇన్‌కంటాక్స్ సమర్పించేవారు ఎక్కువగా ఉండడంతో ఇప్పటికి రెండున్నర శాతం పెరిగింద న్నారు. ఇది మంచి పరిణామం అన్నారు. దీని వల్ల దీని వల్ల ఇన్‌కమ్‌టాక్స్ చెల్లించే వారు దేశవ్యాప్తం గా పెరిగేందుకు ధన్యవా దాలు తెలిపారు.1962 నునంచి ఇన్‌కంటాక్స్ చెల్లించే కేసులు 25 వేలవరకు ఉన్నాయని, వీటిని ప్రభుత్వం విత్‌డ్రా చేసుకుందని తెలపడం శుభపరిణామం అన్నారు. దీని వల్ల కోటి మంది రికవర్ అవుతారన్నారు. దీని వల్ల అధికారులు దృష్టికేంద్రకరించడానికి వీలుంటుందన్నారు. సోలార్‌పవర్ ని ప్రతి ఇంటిలో ప్యానెల్ ఏర్పాటు చేసుకోవాలని, దీని ద్వారా సోలార్‌ను వినియోగించు కోవాలన్నారు. సోలా రైజేషన్ ద్వారా ఒక కోటిగృహాలు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సంక్షోభాన్ని నివారం చడంలో సహాయపడుతుందని ఇది మంచి పరిణామమన్నారు. బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో పది సంవత్సరాల్లో 40 వేల రైల్వే స్టేషన్లు,రైళ్ళను అప్‌గ్రేడ్ చేసారన్నారు. దీని వలన రైల్వే ప్రయాణికులు గమ్యం చేరడానికి సమయం ఆదా అవుతుందని, ఈ రకంగా లాంగ్ టెర్మ్ బెనిఫిట్స్ ఎక్కువగా ఉండడం వలన సౌకర్యం కల్గుతుందని, ఈ బడ్జెట్ అందరికి ఉపయోగకరమని పైడా కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.

# విశ్రాంతి ఉపాధ్యాయుడు మృతి పట్ల పలువురు సంతాపం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ కొండ లింగంపర్తి గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు (రిటైర్డ్ టీచర్) దూరిపల్లి బాబూరావు బుధవారం రాజమహేంద్రవరంలో ఒ్రపవేటు హాస్ప టల్‌లో అనారోగ్యంతో వైద్యసేవలు పొందుతూ మరణించారు. గురువారం అల్లూరి జిల్లా అడ్డతీగల మండలం గొండోలు గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. భారీ ఎత్తున ఉపాధ్యాయులు, ప్రజాప్రతి నిధులు, ఆదివాసీనేతలు బాబూరావు కుటుంబీకులను పరామర్శించి సంతాపం తెలిపి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతుని బాబూరావుకు భార్య కుమారి, కుమారుడు ప్రసన్న, కుమార్తెలు నిరీక్షణ, శిరీషలు ఉన్నారు. రాజవొమ్మంగి మండలంలో కరుదేవ పాలెం, వణకరాయి, వంచంగి గ్రామాల్లో గల పాఠశాలలోఉపాధ్యాయులుగా విధ్యాభోదన చేసారు.

# టిడిపిలో టిక్కెట్ల జోష్

జగదాంబ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త

ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా టిక్కెట్ల ఖరారు ప్రక్రియ ప్రారంభించడంతో ఆ పార్టీ వర్గాల్లో సందడి నెలకొంది. ఇప్పటి వరకు అధికార పార్టీయే అభ్యర్థుల జాబితాలు ప్రకటిస్తూ వస్తోంది. ఉమ్మడి జిల్లాలో విశాఖపట్నం, అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థులుగా ఎం.భరత్, దిలీప్ చక్రవర్తి పేర్లు టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఖరారు చేసినట్ట సమాచారం. భరత్ 2019 ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీచేసి విజయానికి ఆమడ దూరంలో ఆగిపోయారు. వైసిపి అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ చేతిలో కేలం 4,414 ఓట్ల (0.35శాతం) స్వల్ప తేడాతో ఓటమి చవిచూసారు. జనసేన అభ్యర్థిగా పోటీచేసిన వివి లక్ష్మీనారాణ 2.88 లక్షల ఓట్లు సాధించడం, అసెంబ్లీ నియోజక వర్గాల్లో టిడిపికి ఓటువేసిన ఓటరు లోక్‌సభకు లక్ష్మీనారాయణకు క్రాస్ ఓటింగ్ వేయడంతో భారీ మెజారీటీతో గెలవాల్సిన భరత్ చాలా తక్కువ ఓట్లతో ఓడిపోయారు. ఇప్పుడు జనసేన పొత్తుతోనే టిడిపి ఎన్నికలకు వెళ్తున్నందున ఈ ధఫా ఎన్నికల్లో భరత్‌క 2 లక్షల ఓట్ల మెజారీటి ఖాయమని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మరో వైపు అనకాపల్లి లోక్‌సభ నుంచి టిడిపి తరుపున దిలీప్‌చక్రవరిత గట్టి అభ్యర్థిగా పార్టీ భావిస్తోంది. సంఖ్యాపరంగా ప్రధానమైన కాపు సామాజిక వర్గానికి చెందిన చక్రవరిత ఇప్పటికే నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కార్యకలాపాలను ప్రారంభించారు. గత ఎన్నికల్లోఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన ఆడారి ఆనంద్‌కుమార్ విశాఖ పశ్చిమ నియోజకవరం వైసిపి అభ్యర్థిగా ఈసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. టిడిపి టికెట్ కోసం ప్రయత్నించిన మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్‌కు నర్సీపట్నం అసెంబ్లీ టిక్కెట్ ఖరారు చేసినట్టు తెలుస్తుంది. ఇదే సమయంలో జనసేనతో సీట్ల సర్దుబాటు కూడా ఒకకొలిక్కి వచ్చిందని పార్టీ వరాగలు చెబుతున్నాయి. అనకాపల్లి లోక్‌సభ పరిధిలోని పెందుర్తి నుంచి జనసేన తరుపున మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పేరు ప్రకటన ఇక లాంఛనమే అంటున్నాయి. పెందుర్తి నుచి 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికైన రమేష్‌బాబుకు ఆ నియోజకవర్గం పైగట్టి పట్టుఉంది. టికెట్‌పై జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఇచ్చిన స్పష్టమైన హామీతోనేరమేష్‌బాబు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇదే సమయంలో టిడిపి తరుపున పెందుర్తి టిక్కెట్టుపై ఆశలు పెట్టుకున్న మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తిని శాంతింప చేయడానికి ఆయన కుమారుడు బండారు అప్పలనాయుడికి విశాఖ ఉత్తరం టిక్కెట్ ఇవ్వనున్నట్టు పార్టీలో విస్తృత ప్రచారం నడుస్తుంది. ఇదే గనుక జరిగితే కుల సమీకరణల్లో అదే సామాజిక వర్గానికి చెందిన టిడిపి విశాఖ దక్షిణం ఇన్‌చార్జిగా గండి బాబ్జిని మాడుగులకు పంపిస్తారని తెలుస్తుంది. అప్పుడు దక్షిణం నుంచి ఎవర్నిపోటీ చేయిస్తారనేది ఆసక్తికర అంశం. ఈ నియోజకవర్గం నుంచి జనసేన తరుపున ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పోటీచేస్తారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. మరో వైపు గాజువాక సీటు సస్పెన్స్ ఆరి వరకు కొనసాగే అవకాశం కనిపిస్తుంది. 2019 ఎన్నికల్లో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఇక్కడి నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఈసారి కూడా పవన్ ఇక్కడి నుంచేపోటీ చేస్తారనే ప్రచారం నడుస్తుంది. అదే నిజమైతే గాజువాక టిడిపి టికెట్‌పై ఆశలు పెంచుకున్న పల్లా శ్రీనివాస్‌కు నిరాశ తప్పదు. దక్షణం సీటు జనసేనకు ఇచ్చినట్టయితే గాజువాక టిడిపి టిక్కెట్ పల్లాకు ప్రకటించడం ఖాయమే. విశాఖ తూర్పు పశ్చిమ నుంచి టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పిజివిఆర్ నాయుడు (గణబాబు), భీమిలి నుంచి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి లోక్‌సభ పరిధిలోని పాయకరావుపేట నుంచి టిడిపి మహళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత పేర్లు ఖరారు చేసి మొదటి జాబితాలో ప్రకటించే అవకాశం ఉంది. చోడవరం, యలమంచిలి, అనకాపల్లి టిడిపి సీట్లు కేటాయింపు ఆలస్యం అయ్యే అవకాశం కనబడుతుంది. అనకాపల్లి టికెట్ తనకే ఖరారవుతుందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ ధీమాగా ఉన్నప్పటికి, జనసేనలోకి ఎంట్రీ ఇచ్చి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ నుంచి గట్టి పోటీ ఎదురవ్వచ్చు. అనకాపల్లి లోక్‌సభకు జనసేన నుంచి కొణతాల పోటీ చేస్తారని భావించనా. దిలీప్ చక్రవర్తికి టిడిపి ఆ టికెట్ ప్రకటించడంతో కొణతాల అనకాపల్లి అసెంబ్లీకి పోటీచేసే అవకాశాలున్నాయి. అలాగే యలమంచిలి టిడిపి టికెట్‌ను ప్రగడ నాగేశ్వరరావు ఆశిస్తున్నప్పటికి, జనసేన నాయకుడు సుందరపు విజయ్‌కుమార్ నుంచి తీవ్ర పోటీ ఉంది. పొత్తులో సీట్లు చెబితే తప్ప ఈ నియోజక వర్గాల్లో టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఎవరు బరిలోకి దిగుతారనేది స్పష్టం కాదు.

# ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, విశాఖపట్టణంలో సింహాచలం అనే ప్రాంతంలో, నగర నడిబొడ్డు నుండి 11 కి.మీ. దూరంలో తూర్పు కనుమలలో పర్వతంపైన ఉన్న ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రాన విశాఖ పరిసర ప్రాంతాల్లో ప్రజలు సింహాద్రి అప్పన్నగా పిలిచే వరాహ లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. ఈ దేవాలయం సముద్రమట్టానికి 244 మీ ఎత్తున సింహగిరి పర్వతంపై ఉంది. ప్రస్తుత ఆలయాన్ని 13వ శతాబ్దంలో ఒడిషాకు చెందిన తూర్పు గంగా రాజు లాంగుల నరసింగ దేవ కళింగ వాస్తుశిల్పం ప్రకారం నిర్మించారు, 1268లో అతని కుమారుడు భానుదేవ చేత ప్రతిష్ఠించబడింది. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాలలో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (52 కోట్ల రూపాయలు) కలిగిన దేవాలయం. సంవత్సరానికి 12 గంటలు మాత్రమే ఈ దేవుని నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. మిగిలిన సమయంలో ఈ విగ్రహం చందనంతో కప్పబడి ఉంటుంది. నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతీ సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ తదియ నాడు (మే నెలలో) వస్తుంది. సింహాచలం చరిత్ర ఆధారాలతో సహా పదకొండవ శతాబ్దం వరకు కనిపిస్తుంది.




కాని భారత ఇతిహాసాల ప్రకారం ఇది ఇంకా పురాతనమైనదై ఉండవచ్చు. సింహాచలం అంటే సింహం పర్వతం అని అర్థం. ఇక్కడ మహావిష్ణువు దశావతారాలలో నాల్గవదైన లక్ష్మీ నరసింహ అవతారమూర్తిగా వెలశాడు. ఇతిహాసం ప్రకారం రాక్షస రాజు హిరణ్యకశిపుడు విష్ణువుకు బద్ధవైరి. తన కుమారుడైన ప్రహ్లాదుడిని పుట్టుకతోనే విష్ణు భక్తుడు. అనేక విధాల ప్రయత్నించి, కుమారుని విష్ణు విముఖుణ్ణి చెయ్యలేకపోతాడు. చివరికి చంపించేందుకు కూడా ప్రయత్నిస్తాడు. కానీ ప్రతిసారీ ప్రహ్లాదునిని విష్ణుమూర్తి రక్షిస్తాడు. విసిగిన హిరణ్యకశిపుడు విష్ణువు సర్వవ్యాప్తమని చెబుతున్నావు కదా, ఏడీ ఈ స్తంభంలో ఉన్నాడా? చూపించుమని స్తంభాన్ని పగలగొట్టగా విష్ణువు నరసింహస్వామిగా స్తంభాన్ని చీల్చుకొనివచ్చి, హిరణ్యకశిపుని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించాడు. స్థలపురాణం ప్రకారం ప్రహ్లాదుడు ఇక్కడ మొట్టమొదటగా వరాహనరసింహ స్వామి విగ్రహన్ని ఆరాధించాడు. ఆ తరువాతి కాలంలో చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే రాజు విమానం మీద వెళ్ళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. అతడికి పుట్టలో కప్పబడి ఉన్న వరాహనరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగే టట్లు చేయమని ఆకాశవాణి పురూరవుడికి చెబుతుంది. ఆకాశవాణి పలికిన పలుకుల మేరకు పురూరవుడు వరాహనరసింహ స్వామికి దేవాలయాన్ని నిర్మించాడు. ఆ సాంప్రదాయం ఇప్పటికీ పాటించడుతోంది. స్వామిలోని వేడిని చల్లార్చడానికి చందనంతో పూత పూస్తుంటారు. వరాహం నరుడు, సింహం రూపాలు కలిసిన ఈ నరసింహుని అవతార నిజరూపం త్రిభంగ ముద్రలో (ఆసనంలో) వరాహం తల సింహం తోక కలిగిన మనిషి శరీరంతో ఉంటుంది. మిగిలిన సమయంలో చందనం కప్పబడి లింగాకృతిలో స్వామివారి నిత్యరూపం ఉంటుంది. ప్రతి సంవత్సరం వచ్చే వైశాఖ శుద్ధ తదియ (వైశాఖ పూర్ణిమకు దగ్గరలో) నాటికి చందనం తీసివేసి నిజరూప దర్శనం ఇస్తారు.

సా.శ.1087: సింహగిరి స్వామి నరసింహదేవరగా ప్రఖ్యాతుడు. స్వామి వారి ప్రసూనాల కోసం తిరునందనవనం కల్పించే శాసనం. ఇప్పటి నుండి ఈ దేవాలయంలో ద్రావిడ శ్రీవైష్ణవ సంప్రదాయం కనబడుతుంది. సా.శ.1198 వాయు స్ఫటికామలాభవపుషే సింహాచలస్థాయినే సింహాద్రి నాధుని స్ఫాటికామలాభ వపువుగా వర్ణించబడింది. సా.శ.1266 గాంగ నరసింహ చక్రవర్తి స్వామి సన్నిధిలో సంకీర్తనం కోసం నూరుగురు స్త్రీలను స్వామివారికి సమర్పిస్తాడు. సా.శ.1268 ఒక శాసనం ఈనాటికీ వ్యవహారంలో ఉన్న అడవివరాన్ని పేర్కొన్నది. సా.శ.1286 సా.శ.1201, 1291 రెండు శాసనాలు దేవాలయంలో వేద పఠన, అధ్యయన వైభవాన్ని తెలియజేస్తున్నాయి. సా.శ.1293 అక్షయ తృతీయనాడు చందన కర్పూరాలు చాదడానికి ఒక నిబంధన చేస్తూ, ఆనాడే పాయసము, అప్పాలు మొదలైన పణ్యారాల ఆరగింపు కోసం నిబంధన కనబడుతుంది. సా.శ.1342 స్వామికి ఒక మహారాణి అనంత లక్ష్మీదేవి అనేక ఆభరణాలు సమర్పించింది. అందులో బంగారు పొగడపూల మాల, సంపెంగ మాలలున్నాయి. సా.శ.1350 వీరనరసింహదేవుల రాణి గంగా మహాదేవి దేవునికి అనేక సమర్పణలు కావిస్తూ వేయించిన శాసనం. సా.శ. 1371 సింహాచలం అన్న పేరు సింహికారోగిరి నుండి వచ్చినట్లు చెబుతోంది. సా.శ.1394 సింహగిరి నరహరిని అహోబల దేవరగా పేర్కొనటం జరిగింది. ఈదేవాలయం లాంగూల గజపతిచే నిర్మించబడిందని పలు శాసనాలు తెలుపుచున్నాయి.ఈ ఆలయం లోని శాసనకాలం సా.శ.1100 నుండి 7శతాబ్దాలవరకు వ్యాప్తం. తూర్పుగాంగులు, రెడ్డిరాజులు, నందపురాన్ని పాలించిన శిలావంశయుజులు, మత్స్య వంశీయులు, గజపతులు స్వామికి అనేకదానాలు గావించిరి.శక సం.1438, 1441లలో కృష్ణ దేవరాయలు స్వామిని సేవించాడు. శక సం.1438లో కృష్ణదేవరాయలు చిన్నాదేవీ తిరుమలదేవీ సహితుడై ఇక్కడకేతించి స్వామిని అనేక అలంకార వస్తువులు కైంకర్యంలను అర్పించాడు. అనేక గ్రామాలను సా.శ.1441లో ధారపోసినాడు. గజపతులు పతనమైన తరువాత కుతుబ్ షాహీ వంశం వారు ఈ ప్రదేశంపై దండెత్తి దేవాలయ సంపదను దోచుకొనినారు. సా.శ.1604లో పద్మనాయక కులుడను విప్పర్ల గోత్రుడును అగు సర్వప్ప అశ్వరాయుడు స్వామికి నిత్యనైవేద్య రాగభోగాలను పునరుద్ధరించి అవి యవిచ్ఛిన్నంగా జరుగునిమిత్తం నరవ అను గ్రామాన్ని సమర్పించాడు. మిధ్య యుగాన ఈక్షేత్రం విద్యా కేంద్రమని పెక్కు శాసనాలవలన తెలుస్తుంది.శక సం.1275లో గంగానరసింహ భోగకాలాన పురాణాలు పఠించు బ్రాహ్మణులకు జీతమిచ్చునిమిత్తం శృఈ భంధారాన 52 మాడలను గంగాదేవి యొసగినంది. శా.సం.1305లో సింహాచల మందలి బ్రాహ్మణులకు వేదం చెప్పుటకు జంపూ మహాసేనాపతి యొద్య పెద్దిభట్టును నియమించాడు. పురాణ కావ్య నాటక వ్యాకరణ కాండవ తైత్తిరీయశాఖలను బోధించు బ్రాహ్మణులకు అదేవిధంగా నారాయణా సేనాపతి నిబంధంల నిచ్చాడు. కూచిమంచి తిమ్మకవి (1690–1757) కట్టమూరి కామేశ్వరకవి (1830–90) సింహాచల మాహాత్మ్య శ్రీ లక్ష్మీనృసింహ చరిత్ర అనుపేర పేర రచించిన ప్రబంధం సింహచల మహాత్మ్యం వర్ణించారు. కూచిమంచి తిమ్మకవి 5 అశ్వాసాల కావ్యంగా తెలుగులో రచియించి గౌరీవల్లభునికి అంకితమిచ్చాడు.

ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులు – వారు సమర్పించిన కానుకలు విశిష్టాద్వైతంనకు ఆద్యుడైన రామానుజులవారు శైవాగమ పద్ధతిని వైష్ణవ సాంప్రదాయంలోకి (ప్రస్తుతం గర్భగుడిలో ఉండే విగ్రహం) మార్చారని ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజలు చెబుతుంటారు. సా.శ.1098 నాటి చోళరాజు కులోత్తుంగ చోళుడు వేయించిన శాసనం ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో అతని పాత్ర ఉన్నట్టు విశదమవుతుంది. మరికొన్ని శాసనాల ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో 11వ శతాబ్దంలో వేంగి చాళుక్యులు, 13వ శతాబ్దంలో తూర్పు గంగా సామ్రాజ్యాధిపతి మొదటి నరసింహుడు పాలు పంచుకున్నట్టు తెలుస్తుంది. ఈ ఆలయ ప్రాంతంలో నున్న దాదాపు 252 శాసనాలు సింహాచలం ప్రాముఖ్యతను వివరిస్తున్నాయి. శ్రీ కృష్ణదేవరాయలు గజపతి ప్రతాప రుద్రుడుని ఓడించిన తర్వాత సింహాచల పుణ్యక్షేత్రాన్ని రెండు సార్లు (సా.శ.1516, సా.శ.1519లో) దర్శించుకుని స్వామివారి సేవల కోసం కొన్ని గ్రామాలను ఏర్పాటు చేసాడు. స్వామివారికి ఎన్నో విలువైన ఆభరణాలను సమర్పించాడు. ఇప్పటికీ ఒక పచ్చల హారం ఆలయంలో ఉంది. 14–15 శతాబ్దాలలో 1428 కళింగ దిగ్విజయ యాత్ర ముగించుకొని, సింహాద్రి నాథుని దర్శించి నిర్మించిన శ్రీ కృష్ణదేవరాయల విజయ ధ్వజం శిలా శాసనం ఉంది. ఇదేకాక, క్షేత్ర పరిసరాలలో సా.శ.1098 తరువాత చెక్కిన దాదాపు ఐదు వందల శిలా శాసనాలు ఉన్నాయి. గత రెండు శతాబ్దాలుగా విజయనగర రాజుల కుటుంబ సభ్యులు ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

సింహాచల దేవాలయం మిగిలిన అన్ని దేవాలయాలు ఉన్నట్టు తూర్పు ముఖంగా కాకుండా, పడమర వైపు ముఖాన్ని కలిగి ఉంటుంది. సాధారణంగా తూర్పున ముఖద్వారం ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తే, పడమర ముఖద్వారం విజయాన్ని ఒసగుతుందని హిందువుల నమ్మకం. కొండ మీద నుండి గాలి గోపురం మీదుగా ఆలయాన్ని చేరుకోవడానికి 41 మెట్లు ఉంటాయి. దేవాలయపు గర్భగుడికి ఎదురుగా ఉన్న ప్రాకారంలో కప్ప స్తంభం ఉంది. ఈ స్తంభం సంతాన గోపాల యంత్రం పై ప్రతిష్ఠితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైంది అని భక్తుల నమ్మకం. సంతానం లేనివారు ఈ కప్పస్తంభాన్ని కౌగిలించుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం. .పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పపు స్తంభం అనేవారు. కాలక్రమేణా అది కప్ప స్తంభం అయింది. సింహాచలం కొండల మధ్యలో దేవుని గుడి ఉంది. సింహగిరి జలసమృద్ధి గల ప్రాంతం. ఈ కొండలపై సహజసిద్ధమైన జలధారలు ఉన్నాయి. వీటిలో కొన్ని గంగధార, ఆకాశధార, చక్రధార, మాధవధార. భక్తులు ఈ ధారలలో స్నానాలు చేసి, దైవదర్శనం చేసి తరిస్తారు. స్వామికి తలనీలాలు సమర్పించుకొన్న




భక్తులు సమీపంలోని గంగధారలో స్నానంచేసి దైవదర్శనానికి వెళతారు. ప్రధాన దేవాలయానికి ఈశాన్య భాగంలో సహజసిద్ధమైన నీటి సెలయేరు ఉంది. స్వామి కల్యాణం తరువాత ఈ ఘట్టంలో స్నానం ఆచరిస్తాడు. ఈ ధారపై యోగ నరసింహ స్వామి విగ్రహం ఉంది. సింహగిరికి మెట్ల మార్గంలో వస్తే కనిపించేది భైరవ వాక. ఆడివివరం గ్రామంలో మెట్ల వద్ద భైరవ ద్వారం ఉంది. ఇక్కడ భైరవస్వామి విగ్రహం ఉంది. ఈ విగ్రహం ఎటువంటి పూజలు పునస్కారాలు అందుకోదు. 13–16 శతాబ్ధాల మధ్య ఈ ప్రాంతం భైరవపురంగా ప్రాముఖ్యత పొందింది. వరాహ పుష్కరిణి సింహగిరి కొండ క్రింద ఆడవివరం గ్రామంలో ఉంది. ఉత్సవమూర్తులను సంవత్సరానికి ఒకమారు తెప్పోత్సవం నాడు ఇక్కడికి తీసుకొని వచ్చి నౌకావిహారం చేయిస్తారు. ఈ పుష్కరిణి మధ్యలో ఒక మండపం ఉంది. మాధవస్వామి దేవాలయం ఉంది. గిరిప్రదక్షిణం సమయంలో భక్తులు ఈ ఆలయాన్ని దర్శిస్తారు. సంవత్సరం పొడుగునా సింహాచలేశునికి ఉత్సవాలు పండుగలు జరుగుతూనే ఉంటాయి.

emtpy file:Layout 1 1/1/02 6:55 AM Page 1



# శేఖర్ కమ్ముల దర్శకత్వంలో...



అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అద్భుతమైన చిత్రాలను రూపొందించటంలో మంచి పేరుతెచ్చుకున్న సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల ప్రస్తుతం సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జునతో మల్టీస్టారర్ చేస్తున్నారు. నారాయణ్ దాస్ కె.నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వరసినిమాస్ ఎల్‌ఎల్‌పి (ఏషియన్‌గ్రూప్ యూనిట్) బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ప్రొడక్షన్ హౌస్ తమ కొత్త చిత్రాన్ని ప్రకటించింది.. నాగచైతన్య , సాయిపల్లవితో క్లాసిక్ లవ్‌స్టోరీ ప్రస్తుతం జరుగుతునన డిఎన్‌ఎస్ తర్వాత ఈ మాగ్నమ్ ఓపస్ మూవీ ఎస్వీసిఎల్‌ఎల్‌పితో శేఖర్ కమ్ముల థర్‌నడ కొలాబరేషన్ శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి , అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు. ఈ కొత్త చిత్రం లార్జర్ దేన్ లైఫ్‌గా ఉండబోతోంది.. ప్రస్తుతం ప్రీపొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. మరిన్ని వివరాలను త్వరలో మేకర్స్ తెలియజేయనున్నారు.

# రామ్‌చరణ్ తదుపరి చిత్రం సంగతులు



గ్లోబల్ స్టార్‌రామ్‌చరణ్.. బుచ్చిబాబు సాన, వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ పాన్‌ఇండియా ఫిల్మ్ ఆర్‌సి 16 అత్యంత భారీ బడ్జెట్ భారీస్థాయిలో వెంకట సతీష్‌ను ఎమ్మెల్యే నిర్మించున్నారని తెలిపారు. గ్లోబల్ స్టార్‌డమ్ తన తదుపి చిత్రం ఆర్‌సి 16 కోసం ఉప్పెన లాంటి బ్లాక్‌బస్టర్ డెబ్యూ యంగ్ టాలెంటెడ్ దర్శకుడు బుచ్చిబాబు సానతో జతకట్టనున్నారని అన్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తోంది.

# హర్షచెముడు 'సుందరం మాస్టర్' రెడీ



ఆర్ టి టీం వర్క్స్, గోల్డెన్ మీడియా పతాకాలపై మాస్‌మహారాజా రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు నిర్మిస్తున్నచిత్రం సుందరం మాస్టర్.. ఈచిత్రంలో హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు.. అల్‌రెడీ ఇది వరకు వదిలిన కంటెంట్ అందరిలోనూ ఆసక్తికల్గించింది.. ఒక గ్రామంలో కష్టపడే ఉపాధ్యాయుడి చుట్టూ సుందరం మాస్టర్ కథ ఉంటుంది. మిర్యాల మెట్ల అనే మార్మూల గ్రామంలో ఇంగ్లీషు టీచర్‌గా సుందరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని వయసులవారు ఇంగ్లీషు నేర్చుకోవటానికి విద్యార్థులుగా నమోదుచేసుకుంటారు. సుందరం మాస్టారు వాళ్లందరికీ భాషని ఎలా బోధిస్తారనే దాన్ని వినోదాత్మక చిత్రంగా రూపొందించారు. ఈచిత్రాన్ని ఈనెల 23న విడుదల చేయనున్నట్టు గురువారం ప్రకటించారు. నూతన దర్శకుడు కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం మిర్యాలమిట్ట విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కామెడీ డ్రామా. మాస్ మహారాజ్ రవితేజ ఈచిత్రాన్ని నిర్మిస్తుండటంతో ఈచిత్రానికి మంచి బజ్ ఏర్పడింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.







# 'బిగ్‌బాస్' అమర్‌దీప్, సుప్రీత జంటగా...

బిగ్‌బాస్ ఫేమ్ అమర్‌దీప్‌చౌదరి హీరోగా, నటి సురేఖావాణి కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా నూతన చిత్రం ప్రారంభమైంది.. మహర్షి కూండ్ల సమర్పణలో ఎం3 మీడియా బ్యానర్‌పై మహా మూవీస్‌తో కలిసి ప్రొడక్షన్ నెంబ 2గా మహేంద్ర నాథ్ కూండ్ల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గురువారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి బసిరెడ్డి క్లాప్ ఇచ్చారు. ఏఎం రత్నం కెమెరా స్విచ్చాన్‌చేశారు.. వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.. నిర్మాత మహేంద్రనాద్ కూండ్ల మట్లాడారు.. ఎం.3 బ్యానర్‌పై ప్రొడక్షన్



నెంబ2గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.,. అమర్‌దఈప్ చౌదరి, సుప్రిత జంటగా నటి స్తున్నారని తెలిపారు. ఇండియన్ సినిమాలో ఇంతవరకు ఎవరూ టచ్ చేయని పాయింట్ అన్నారు.. ఈచిత్రాన్ని మా దర్శకుడు ఎలా తీస్తాడు?.. సినిమా ఎలా ఉంటుంది? తర్వాత మాట్లాడతామని, కానీ సినిమా మాత్రం చాలా కొత్త పాయింట్‌తో ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ, మా లాంటి కొత్తవాళ్లని ఎం3 మీడియా ఎంతో ప్రోత్స హించిం దన్నారు. ఇంకా మాలాంటి కొత్తవాళ్లని, యంగ్ టాలెంట్ ఉన్నవాళ్లని ఎంకరేజ్ చేస్తూనే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో అమర్ చౌదరి, సుప్రిత, సీనియర్ హీరోయిన్ తేజస్వీ, గౌతమ్ కృష్ణ, సురేఖావాణి, కమెడియన్ రఘు, నటుడు, దర్శకఉడు తల్లాడ సాయికృష్ణ తదితరులు మాట్లాడారు.

# రొమాంటిక్ కామెడీతో 'మిస్ పర్ఫెక్ట్'

బిగ్‌బాస్ ఫేమ్ అభిజిత్ నటించిన వెబ్ సిరీస్ మిస్ పర్ఫెక్ట్ .. ఈ వెబ్‌సిరీస్‌లో లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీరోల్ చేశారు.. ఈ వెబ్‌సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు.. ఫిబ్రవరి 2 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మిస్ పర్ఫెక్ట్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.. ఈ సందర్భంగా ఈసిరీస్ హైలెట్స్‌ను హీరో అభిజీత్ అందించారు.. మిస్ పర్ఫెక్ట్ వెబ్‌సిరీస్‌లోతాను రోహిత్ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నానని తెలిపారు. చాలా లేజీ పర్సన్‌గా కన్పిస్తానని, జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బుకోసం ఉద్యోగం చేస్తుంటాడు కానీ, అదీ సీరియస్‌గా తీసుకోడని తెలిపారు. రోహిత్‌కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయటం అనానసరు. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడని అన్నారు. రియల్ లైఫ్‌లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్‌ను చాలా మందిని చూశానని, నా ఫ్రెండ్స్ కూడ అలాంటి వాళ్లు ఉన్నారని తెలిపారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక .. బయటకు వచ్చిన బిజినెస్‌తో రిస్క్ చేయలేక ఈ సంఘర్షణలో ఉండిపోతారని అన్నారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకంటే అది 30-36 ఇయర్స్‌లోనే చేయాలన్నారు. 40 దాటిన తర్వాత రిస్క్ చేయాలన్నాచేయలేరన్నారు. అపుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయన్నారు. నా రియల్ లైఫ్‌లో రోహిత్ తో కొంత పోల్చుకుంటూ గానీ, యాక్టర్‌గా నా కెరీర్ విషయంలో మాత్రం సీరియస్‌గా బాధ్యతలు పెరిగిపోతాయన్నారు. కార్యక్రమంలో నటి లావణ్య త్రిపాటి తదితరులు మాట్లాడారు.



# 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'కు విజయ్ దేవకొండ అభినందన

సుహాస్ హీరోగా నటించిన అంబాజీపేట మ్యారేజి బ్యాండును జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్‌మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఈచిత్రం ఈనెల 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా బిగ్ టికెట్ రిలీజ్‌ను స్టార్ హీరో విజయ్ దేవరకొండ చేతులమీదుగా నిర్వహించారు.. ఈ



సినిమాను చూసిన ఆయన చాలా బాగుందంటూ అభిందనలు తెలిపారు. ఇదొక స్పెషల్ మూవీ అని, తప్పకుండా ఘనవిజయం సాధిస్తుందని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, బిగ్‌టికెల్ లాంచ్ చేయటం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మంచి సినిమా ప్రమోషన్‌లో భాగమవటం హ్యాపీగా ఉందన్నారు. ఈసినిమా టీజర్ దగ్గర నుంచి ఒక ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తూ వచ్చిందన్నారు. ఈ మూవీ టీంలోని ప్రతి ఒక్కరూ నాకు దగ్గరి వాళ్లన్నారు.

**గీతానంద్, నేహా సోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం గేమ్ ఆన్.. సీనియర్ నటుడు మధుబాల, ఆదిత్యమీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రలు పోషించారు.. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై , రవికస్తూరి ఈసినిమాను నిర్మించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఫిబ్రరి 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ , ట్రైలర్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. సినిమా రిలీజ్ సందర్భంగా హీరో గీతానంద్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

ఇదొక యూనిక్ స్టోరీ.. రెగ్యులర్‌గా కాకుండా డిఫరెంట్‌గా చేయాలని ప్రయత్నించాం.. హీరో లూజర్ నుంచి విన్నర్‌గా ఎలా మారాడు.. అనేది ఆసక్తికరంగా ఉంటుంది. దీనిలో భాగంగా ఉండే టాస్కులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి.. డైరెక్టర్ దయానంద్ మా

## గొప్ప హిట్ అవుతుంది.



తమ్ముడు కావటంతో స్క్రిప్ట విషయంలో ఇద్దరం బాగా డిస్కస్ చేసుకునే వాళ్లం.. మేమిద్దం కలసిచాలా షార్ట్‌ఫిల్మ్ చేశాం... తమ్ముడు స్టోరీ రాస్తే నేను యాక్ట్ చేసే వాడిని. అలా మా ఇద్దరి మధ్య మంచి బాండింగ్‌తోపాటు సింక్ ఉడేద.. ఈసినిమా విషయంలో మాకు ఆ ఎక్స్‌పీరియన్స్ బాగా ఉపయోగపడింది. రియల్ టైం సైకలాజికల్‌గా సాగే ఈసినిమాతో ప్రేక్షకులు గేమ్ వర్డ్‌లోకి వెళ్లిపోతారు.. యాక్షన్ సీక్వెన్స్‌లు కూడ చాలా కొత్తగాఉంటాయి.. నేహా సోలంకి, నాకు మధ్య ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుంది.. ఆమె కూడా ఇందులో కీరోల్ చేసింది.. సీనియర్ ఆర్టిస్టులు మధుబాల గారు, శుభలేఖ సుధాకర్, ఆదిత్యమీనన్ వంటివార్లు ఇందులో నటించటం సినిమా నెక్స్ లెవల్‌కు వెళ్లింది.. మధుబాల గారు ఇప్పటివరకు కన్పించని కొత్త క్యారెక్టర్‌లో కన్పిసానతరు. ఇందులో క్రేజీ బ్యాక్ స్టోరీ ఉంటుంది.. ప్రేక్షకరులు ఎవరూ ఊహించలేరు అనేతంగా ఉంటుంది.. ఆదిత్యామీనన్ గారు గ్రేషేడ్‌లో కన్పిస్తారు.. శుభలేఖ సుధాకర్‌గారు మా తాత పాత్రలో ఇన్‌స్పైరింగ్ చేయనున్నారు.గత మూడు రోజులుగా వేస్తున్న ప్రీమియర్స్‌కు మంచి స్పందన వస్తోంది.. యంగ్ ఏజ్ నుంచి

# 'మార్కెట్ మహాలక్ష్మి' పోస్టర్

కేరింత..మూవీ ఫేమ్ హీరో పార్వతీశం, నూతన పరిచయం హీరోయిన్ ప్రణీకాన్వికా జంటగా నటిస్తున్నచిత్రం మార్కెట్ మహాలక్ష్మి... వివిస్ ముఖేష్ యువ దర్శకత్వంలో , ప్రొడ్యూసర్ అఖిలేష్ కలారు నిర్మించారు. బి2పి స్టూడియోస్ ద్వారా తెరకెక్కిన ఈచిత్రంలో హర్షవర్ధన్, మహబూబ్ బాషా, ముక్కు అవినాష్ నటించారు. ఈమూవీ కాన్సెప్ట్ పోస్టర్‌ను దర్శకుడు, రైటర్ బివిఎస్ రవి ట్విట్టర్ ద్వారా డిజిటల్ లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గతగంలో



హీరో పార్వతీశం తన మూవీస్‌లో ప్రేక్షకులను అలరించారని తెలిపారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాని టీంకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. దర్శకుడు వివిస్ ముఖేష్ మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీకి కొత్తవాళ్లు ఎవరు వచ్చినా మొదటగా వెల్కమ్ చెప్పి ప్రోత్స హించేవారిలో బివిఎస్ రవిగారు ఒకరు అని అనానసరు. మా కాన్సెప్ట్ మోషన్ పోస్టర్ రిలీజ్ చేయమని అడగ్గానే, ఓకే చెపఇ్ప మా టీమ్‌కు బ్లెస్సెస్ చెప్పించందుకు చాలా సంతోషం అన్నారు.

## వైకాపా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

గుర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్ సిపి ప్రభుత్వం కృషి చేస్తుందని వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని పున్నపురెడ్డి గ్రామంలో మండల పరిషత్ నిధులు నుంచి రూ.2.5 లక్షలతో నిర్మించిన సిసి డ్రైనేజర్‌ను గురువారం ప్రారంభించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కోసం నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వానికి రెండు కళ్లు అని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అప్పలనాయుడు, స్థానిక వైకాపా నాయకులు రామకృష్ణ, వార్డు మెంబర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిని వీడి టీడీపీలోకి చేరిన 15 కుటుంబాలు

గుర్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



వైసిపి పాలనతో ప్రజలు అన్యాయం జరిగిందని చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి టీడీపీ కార్యాలయం వద్ద గురువారం గుర్ల మండలం జమ్ముపేట గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైసిపి వీడి టీడీపీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. పార్టీలో చేరిన వారు కురిమినల్లి మధు, జమ్ము వెంకటరావు, కురిమినెల్లి శ్రీను, చిన్న, కృష్ణ, ఎల్లంనాయుడు, ఆదినారాయణ, చందక రమణ, నీలకంఠం, మహాలక్ష్మినాయుడు, తాళ్లవలస గౌరినాయుడు తదితరులు నాగార్జున సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసిపి పార్టీ విధానాలు నచ్చక టీడీపీలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెన్నె సన్యాసినాయుడు, చనమల మహేశ్వరరావు, కురిమినెల్లి బంగారునాయుడు, శ్రీను, కిలారి సూర్యనారాయణ, మండల అప్పలనాయుడు, కిత్తంనాయుడు, దుర్గాసి గోవింద, నాగులాపల్లి నారాయణరావు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కిశోర్ కుమార్‌కు ఘనంగా వీడ్కోలు

గజపతినగరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



స్థానిక ఎంపిడివోగా పని చేస్తూ శ్రీకాకుళం బదిలీపై వెళుతున్న కె.కిశోర్‌కు ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక జడ్పీటీసీ గారతవుడు ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది సచివాలయ కార్యదర్శులు ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం సాయంత్రం ఎంపిడివో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపిడివో కిశోర్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన గత నాలుగున్నర సంవత్సరాలుగా మండలంలో అందించిన సేవలను ఎంపిపి జ్ఞాన దీపిక, జడ్పీటీసీ గార తవుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పప్పు సుర్యనం, ఈవోపిఆర్‌డి జనర్థానరావు, కార్యదర్శులు మంత్రి రమణ, గరుగుబిల్లి కృష్ణ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు అపన్నహస్తం

గజపతినగరం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



గత ఏడాది నవంబర్ 19న ఎల్.కోట మండలంలో జరిగిన గ్యాస్ సిలిండర్ సంఘటనలో తామరాపల్లి కృష్ణ కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు చనిపోయిన సంగతి విదితమే. అయితే ఈ కుటుంబానికి చెందిన కారెంటర్ తామరాపల్లి కృష్ణ కుమార్తె, తామరాపల్లి ప్రవిణ, తీవ్ర గాయాలతో విశాఖ కేజిహెచ్‌లో చికిత్స పొందుతుంది. ప్రణవి వైద్య ఖర్చులు నిమిత్తం అపన్నహస్తం అందించేందుకు మండలంలోని ఉపాధ్యాయులు, పలు సేవా సంఘాలు ముందుకు వచ్చాయి. ఇందులో భాగంగా విలేకర్ల సమావేశంలో సుమారు లక్షా 60 వేల రూపాయలు బాదితుల కుటుంబానికి ఎంఇఒ ఎస్.విమలమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ హస్తం సభ్యులు కెవిడి ఉద్యోగుల గ్రూపు ఫ్రెండ్స్ పరెవర్, సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ ఇంకా ఫైర్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం

సాలూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



రహదారి భద్రత మాసోత్సవాల భాగంఆ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జె.వి.ఎస్.ఎస్.ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ లారీ అసోసియేషన్ కార్యాలయ భవనంలో రోడ్డు సేఫ్టీపై అవగాహన ఇంకా మెడికల్ క్యాంప్, అలాగే ఫైర్ సేఫ్టీ ఎవర్నెస్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో టౌన్ సిఐ జీడిబాబు పాల్గొన్నారు. ఇందులో భాగంగా వాహనాలపై ప్రయాణించేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రసాద్ కొన్ని సూచనలు చేశారు. అలాగే ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాల నుంచి ఎలా రక్షణ కల్పించుకోవాలో డెమో చేసి చూపెట్టారు. అంతేకాకుండా మెడికల్ సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఫైర్ ఆఫీసర్ సుధాకర్‌రరావు, మెడికల్ ఆఫీసర్ నారాయణరావు, లారీ ఓనర్ ఇందపూరి నారాయణరావు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జగన్ పాలనంతా జగన్మయం : గొంపకృష్ణ

శృంగవరపుకోట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌పాల నంతా జగన్మయమని ప్రజలందరూ అన్ని రకాలుగా మోసపోయారని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణ ఆరోపించారు. ఎస్.కోట మండలంలో బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ పేరిట నిర్వహిస్తున్న గొంపకృష్ణ సైకిల్‌యాత్ర గురువారంతో మూడవ రోజుకు చేరుకుంది. మండలంలో ఎస్.కోట గొంపకృష్ణ నివాసం నుంచి బయలుదేరి సైకిల్‌యాత్ర పెదఖండేపల్లి, రాజీపేట, గౌరీపురం, భవానీనగర్, భర్తాపురం తదతర గ్రామాల్లో కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భవానీనగర్‌లోని భవానీ మాత ఆలయంలో గొంపకృష్ణ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో ఉన్న పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం విజయనగరం పట్టణం 24,25 డివిజన్లలలో గల బూర్లెపేట, తారకరామ కాలనీ, పిల్లవారి వీధి, బెవరవీధి, రంగాలవీధి, మంగళవీధి, బేతవీధి తదితర ప్రాంతాల్లో నియోజవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌-6 హామీలను కరపత్రాలను అందజేసి అవగాహన పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం, జనసేన పొత్తు ఉన్న ప్రభుత్వం రావాలని ప్రజలంతా అందుకు సిద్దంగా ఓటు ద్వారా చంద్రబాబునాయుడును, పవన్‌కల్యాణ్ ఆశీర్వదించాలని కోరారు. విజయనగరం పట్టణ ప్రజల తాగునీటి అవసరాల కోసం గోస్తనీనది, చంపావతి నదులలో ఊటబావులను నిర్మించింది, గడిగెడ్డ రిజర్వాయర్ సామర్థ్యం పెంచింది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. విశాలమైన రహదారులు, రైల్వే వంతెనలను నిర్మించి పట్టణ ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేసినటువంటి పార్టీ తెలుగుదేశమేనన్నారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో అన్ని రంగాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలంతా సంసిద్దంగా ఉన్నారని నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లకోటి గురునాధరావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీప్రసాద్, బంగారుబాబు, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి కంది మురళీనాయుడు, ఐవిపి రాజు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి పార్లమెంటు ఎన్నికల కార్యాలయం ప్రారంభం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో బిజెపి పార్టీ లోక్‌సభ ఎన్నికల కార్యాలయాన్ని పట్టణంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు నడుకుదిటి ఈశ్వరరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమంచి సుబ్బారావు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడుతూ రానున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి నడ్డా ఆదేశాల మేరకు ఈ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా 25 పార్లమెంటు కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గత 75 సంవత్సరాల నుంచి ప్రజల స్థితిగతులు ఏమీ మారలేదని బిజెపి అధ్యక్షుడు ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు గత ప్రభుత్వం మాయమాటలతో పేద ప్రజలు వంచింపబడ్డారన్నారు. దేశ ప్రగతిని సాధించేదుకు మోడీకి ఆంధ్రప్రదేశ్ ప్రజలు పట్టంగట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సహకారం లేనిదే ఏ ఒక్క పని కూడా చేయలేదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపు తథ్యమన్నారు. ప్రతీ బిజెపి కార్యకర్త కష్టపని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్లు, మండల స్థాయ నాయకులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ సహాయ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తిరుమలరావు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నగరపాలక సంస్థ అభివృద్ధికి తోటి సిబ్బందితో కృషి చేస్తానని నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సహాయ కమిషనర్ సి.హెచ్. తిరుమలరావు పేర్కొన్నారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన ముందుగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మవారిని దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ సిబ్బంది ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకుని పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అందరి సహకారంతో నగరాభివృద్ధిలో తమనవంతు కృషి చేస్తానని చెప్పారు. వివిధ ప్రాంతాల్లో చేసిన అనుభవం మేరకు అవసరమైన విధంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్ విజయలక్ష్మి, కౌన్సిల్ సభ్యుల సూచనల సలహాలతో నగరాభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నగరపాలక సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికి అబినందనలు తెలియజేశారు.

## తెలుగుదేశం ప్రభుత్వంలోనే బీసీలకు న్యాయం జరిగింది

దత్తిరాజేర, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



దత్తిరాజేరు తెలుగుదేశం ప్రభుత్వంలోని బీసీలకు న్యాయం జరుగుతుందని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. గురువారం పెదమానాపురం గ్రామంలో జయహో బీసీ కార్యక్రమాన్ని మండల నాయకులు మహేష్, జగన్, తులసినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఇచ్చారని ఇప్పుడు వైసిపి ప్రభుత్వం సైకో జగన్ 24 శాతానికి తగ్గించారని ఇది బీసీలకు అన్యాయం చేయడం కాదా అని ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద కుల వృత్తులకు పనిముటు ఇచ్చేవారని బీసీలకు కార్పొరేషన్ లోన్లు మంజూరు చేసి వారిని నిరుద్యోగులకు ఉద్యోగం అవకాశం కల్పించామన్నారు. ఈ సైకో జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి లేదు కదా ప్రజలకు అప్పులు పాలు చేసి రాష్ట్రాన్ని సర్వనాధనం చేసిన సైకో జగన్ ఇంటికి పోయి రోజులు అతి దగ్గరలో ఉన్నాయన్నారు. పేదలకు న్యాయం జరగాలంటే తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బొండపల్లి మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, గుర్ల మాజీ ఎంపిపి వెంకటనాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు వేమలి చైతన్యబాబు, పార్టీ నాయకులు సత్యారావు, వేణు పాల్గొన్నారు.

## మన్యం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా సింగిరెడ్డి వేణు

పార్వతీపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మన్యం జిల్లా బీసీ సంక్షేమ అధ్యక్షుడుగా సింగిరెడ్డి వేణును ఏకగ్రీవంగా నియమించినట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ అధ్యక్షుడు కె.శంకరరావు తెలిపారు. మండలంలో కోటవాని వలసలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కె.శంకరరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్వతీపురం బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడుగా జియ్యమ్మవలస మండలంలో తురకనాయుడు వలస గ్రామానికి చెందిన సింగిరెడ్డి వేణు నియమించారు. సుమారుగా 50 శాతంపైబడి ఉన్న బీసీ కులస్తులు ఉన్నప్పటికీ ఈ జిల్లాలో పూర్తిగా రాజ్యాధికారిన్న దూంం, రాబోయే 2026-2027 జరబోయే డిలిమిటేషన్లో యాభైశాతం పైబడి ఉన్న బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాలని కోరారు. రాష్టస్థాయిలో ఉన్న బీసీ కులసంఘాలకు రానున్న రోజుల్లో మన హక్కులను మనం కాపాడుకుని రాజ్యాధికారాన్ని సాధించాలని ఆయన తెలియజేశారు.

## ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరణ

దత్తిరాజేరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



దత్తిరాజేరు మండల ఎంపిడివోగా పి.చంద్రకుమారి గురువారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా ములియాపుట్టి మండలం నుంచి దత్తిరాజేరు మండలానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎంపిడివో సుబ్రహ్మణ్యం శ్రీకాకుళ: జిల్లా బదిలీపై వెళ్ళారు. జాయిన్ అయిన ఎంపిడివోకు మండల పరిషత్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి చేస్తానని ఆఫీసు సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులో, ప్రజాప్రతినిధులతో అందరితో సమన్వయంగా నడుచుకుంటూ వారి దగ్గర మన్ననలను పొందుతునానరు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి వాణిశ్రీ, ఏవో శివాజి, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సాయి సత్యనారాయణ పాల్గొన్నారు.

## వైకాపాను వీడి టీడీపీ చేరిక

గరుగుబిల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండలంలోని రావుపల్లిలో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు కురుపాం నియోజవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి టి.జగదీశ్వరి ఆధ్వర్యంలో వైఎస్సార్ పార్టీ నుంచి బోనె విజయలక్ష్మి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు బోన సుగుణమ్మ, గ్రామ ఉప సర్పంచ్ గడేదేసి సత్యం తదితరులు వారి ఆధ్వర్యంలో సుమారు 150 కుటుంబాలు వైఎస్సాఆర్ పార్టీని వీడి తెలుగుదేశంప ఆర్టీలో బారీ సంఖ్యలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి విజయరామరాజు మాట్లాడుతూ ఎవరికి భయపడాల్సిన పని లేదని పార్టీ అండగా ఉంటుందని పార్టీలో సాదరంగా ఆహ్ వ్వనించి కండువా వేయడం జరిగింది. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాఉడతూ మండలంలో పెద్ద గ్రామమైన రావుపల్లిలో పార్టీలో చేరడం ఆనందంగా ఉందని రానున్న రోజుల్లో పార్టీ విజయం దిశగా నడుస్తుందన ఆనరు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూధనరావు, నాయకులు ఎం.పురుషోత్తమనాయుడు, ఎం.తవిటినాయుడు, దొంకాడ రామకృష్ణ, ఎం.బి విజయ అంకుశం, అంబటి రాంబాబు, పెద్దింటి పూర్ణచంద్రరావు, కోటా సుమన్ భరత్, యడ్ల శ్రీనివాసరావు, బి.జగదీష్, ఎం.సింహచలం, ఎ.గంగాధర్‌నాయుడు, జి.సురేష్, ఎస్.సింహచలం, గ్రామ ప్రజలు భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## హిజ్రాలకు ట్రాన్సిజెండర్ సర్టిఫికేట్‌లు పంపిణీ

కురుపాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన హిజ్రాలకు ట్రాన్సి జెండర్ సర్టిఫికేట్స్ గుర్తింపు కార్డులు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి పంపిణీ చేశారు. గురువారం కురుపాంలోని తోడు స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో హిజ్రాలను గుర్తింపు నిచ్చేది ఒక్క వైఎస్సార్ ప్రభుత్వమేనని ఆమె అన్నారు. తోటి వ్యక్తులతో సమానంగా వీరికి చూస్తూ వీరికి పెన్షన్‌తో పాటు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, సర్పంచ్ సుజాత, ఎంపిటిసిలు బంగారునాయుడు, సోమయాజులు, మాజీ జడ్పీటీసీ అందవరపు కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఆదిల్, ఇజ్రాలు జిల్లా అధ్యక్షురాలు గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## ఎమ్మెల్యే జోగారావు అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ : టీడీపీ ఇన్‌చార్జ్ బోనెల ఆరోపణ

పార్వతీపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావును అవినీతికి బ్రాండ్ అంబాసిడర్‌గా టీడీపీ ఇన్‌ఛార్జ బోనెల విజయచంద్ర అభివర్ణించారు. ఆయనకు మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు కూడా తోడయ్యారని ఆరోపించారు. గురువారం స్థానిక బైపాస్ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసి విలేఖరుల సమావేశంలో విజయచంద్ర మాట్లాడుతూ అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లుగా వీళ్లిద్దరినీ చెప్పుకోవచ్చని ఆక్షేపించారు. మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు హయాంలో జరగని అవినీతి అంటూ లేదని ఆరోపించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేకు కమిషనర్ కలెక్షన్ ఏజెంట్‌గా మారిపోయారని కూడా తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరూ కలిసికట్టుగా డబ్బు తీసుకుని తమకు కావాల్సిన వారికి మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు వేయించారని కూడా ఆరోపించారు. ఇన్నాళ్ళు మున్సిపాలిటీలో ఒక చిన్న సమావేశం జరగాలన్నా అన్నీ తన కనుసన్నల్లోనే జరగాలనే విధంగా వ్యవహరించిన ఎమ్మెల్యే అలజంగి పార్వతీపురం ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో ఏ చిన్న పాటి ప్రశ్నకైనా ఎమ్మెల్యే సమాధానం చెబుతారని అటువంటిది పార్వతీపురం మున్సిపాలిటీలో ఇంత అవినీతి జరిగితే ఆయనకు తెలియదు అనుకోవడం పార్వతీపురం ప్రజల అమాయకత్వమే అవుతుందన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుడుతుందా అనే చందంగా కేవలం మునిస్పాల్టీలోనే కాకుండా కొన్ని ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా అలజంగి అనుమతి, ఆదేశం లేనిదే ఏ పని జరగదన్నది బహిరంగ రహస్యమని విజయచంద్ర ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. నియోజకవర్గ పరిధిలో ఏ చిన్న పనైనా ఆయన కనుసన న్నల్లో జరిగే పరిస్థితి ఉన్నదన్నది నిస్సందేహమన్నారు. అలాగే ఆ మధ్య సంభవించిన తుఫాన్ విపత్తుల కాలంలో అక్రమంగా నిధులను విత్‌డ్రా చేసినట్లు కూడా తమ దృష్టికి వచ్చిందని ఆరోపించారు. ఈ విషయాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నామని, దీనిపై వారెలా స్పందిస్తారో వేచి చూస్తామని ఆయనన్నారు. పార్టీ నాయకులు బార్నాల సీతారం, మజ్జి వెంకటేష్, బోను చంటి, పిఎసిఎస్ మాస్టార్ తదితరులు కూడా విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు.

## కురుపాంలో టీడీపీ విజయం తథ్యం : మాజీ మంత్రి శత్రుచర్ల

కురుపాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి విజయం సాధించడం తథ్యమని మాజీ మంత్రి సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. గురువారం కురుపాం మండల కేంద్రంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయరామరాజు మాట్లాడుతూ వై.ఎస్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో మాయమాటలు చెప్పుకుని మీ వద్దకు వస్తుందని రేపు బంగారం ఇస్తామని కూడా అంటారని వీటిని నమ్మవద్దని ఆయన అన్నారు. కురుపాం చినమేరిగి కోటలలో వేర్వేరుగా వ్యక్తులు ఎన్నికలలో దిగి పోటీ చేశావారిని కానీ నేడు రెండు కోటలు కలిశాయని టీడీపీ విజయం తథ్యమన్నారు. అభ్యర్థి ఎవరైనప్పటికీ అందరం కష్టపడి చేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్ర టీడీపీ క్యాదర్శి వైరుచర్ల వీరేష్ చంద్రదేవ్ మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసిందని ఎందరో మహానుబాబులుగా బీసీలకు తీర్చిదిద్దందని ఆయన అన్నారు. కురుపాం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో అభ్యర్థి ఎవరైనా గెలిపించి చంద్రబాబుకు గిఫ్ట్‌గా అందించే బాధ్యత మనపైన ఉందన్నారు. రాష్ట్రలో టీడీపీ జనసేన పార్టీలో కలిసి ప్రభుత్వం ఏరాష్టఉ చేస్తాయని అందులో సమస్య లేదన్నారు. మాజీ ఎంపి వైరిచర్ల ప్రదీప్‌దేవ్, జనసేన నియోజకవర్గ కన్వీనర్ కర్రక మల్లేష్, తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు పలువురు ప్రసంగించారు. అరుకు పార్లమెంటు ప్రతినిధి దొంకా రామకృష్ణ, నియోజకవర్గ టీడీపీ కన్వీనర్లు అక్కెన మధుసూదనరావు, పల్లా రాంబాబు, వంశీ, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, కురుపాం, మండల టీడీపీ, జనసేన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర మహిళల జిల్లా బాడ్మంటన్ చాంపియన్‌గా ఎస్.కోట

శృంగవరపుకోట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి బ్యాడ్మంటన్ మహిళల చాంపియన్‌గా ఎస్.కోట నియోజకవర్గం నిలిచిందని ఎస్.కోట మండల క్రీడా కోఆర్డినేటర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. బుధవారం విజయనగరం జిల్లా కేంద్రంలోని క్రీడా ప్రాదికార సంస్థ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీలలో ఎస్.కోట నియోజకవర్గానికి ప్రాతినిద్యం వహించిన బి.హారిక, జి.శ్రీయాదేవిలు మొదటి రౌండ్లో నెల్లిమర్ల నియోజకవర్గ జట్టుపై 2-0తేడాతో గెలుపొంది సమీఫైనల్స్‌కు చేరుకున్నారని తెలిపారు. సమీఫైనల్స్‌లో గజపతినగరం నియోజవకర్గం జట్టుపై 2-0 తేడాతో గెలుపొంది చాంపియన్లుగా నిలిచి 35 వేలు రూపాయల ప్రైజ్‌మనీ సొంతం చేసుకున్నారని శ్రీరాములు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారిణులకు గురువారం ఉదయం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అలాగే జాతీయ స్థాయి బాడ్మంటన్ క్రీడాకారిణి ఎస్.కోట మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షురాలు ఇందుకూరి సుబ్బలక్ష్మి క్రీడాకారులను అబినందిస్తూ ఈ నెల 6వ తేదీన నుంచి విశాఖపట్నంలో జరగబోయే రాష్టస్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలలో విజయం సాధించి మన ఎస్.కోట గ్రామానికి నియోజకవర్గానికి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. జె.విజయరామరాఉ, దర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పొట్నూరు శ్రీరాములు పాల్గొన్నారు.

## టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం : సంధ్యారాణి

సాలూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నియోజకవర్గ బూత్ ఇన్‌చార్జిల శిక్షణ కార్యక్రమం టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంద్యారాణి స్వగృహంలో గురువారం ఉదయం ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ మై టీడీపీ యాప్, సాధికార సారథులు, ఓటర్ల చేరుపలు అలాగే పార్టీ సంస్థాగత విషయాల గురించి తగు శిక్షణపై అవగాహన సంద్యారాణి కల్పించారు. అంతేకాకుండా రాబోయే ఎన్నికల్లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కష్టపడి పని చేయాలని పలు సూచనలు చేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, పిన్నింటి ప్రసాద్, గుళ్ల వేణు, పరమేష్, బూత్ ఇన్‌చార్జిలు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

పార్వతీపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డీవార్మింగ్‌డే) పలు ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు అధ్యక్షతన ఆరోగ్య పర్యవేక్షకులకు గురువారం వైద్య ఆరోగ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర జగన్నాథరావు మాట్లాడుతూ ఈ నెల 9వతేదీన డివార్మింగ్ డే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని, సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వరకు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను మిగించాలన్నారు. తద్వారా పిల్లల్లో రక్తహీతన నివారణ, వారి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ముందుస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల వారీగా ఉన్న మొత్తం అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలలో సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న పిల్లలు, విద్యార్థులు సంఖ్య వివరాలు విధిగా సమర్పించాలన్నారు. గర్భిణీ, బాలింతలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలందించి, హైరిష్క్ గర్భిణీల ఆరోగ్యాన్ని తరుచుగా పర్యవేక్షణ చేసి మాతృ మరణాలు జరగకుండా కృషి చేయాలన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లా అర్బియస్ కె.అధికారి డాక్టర్ డి.బాస్కరరావు, ఇజల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర సుకుమార్‌బాబు, డిఎంఒ డాక్టర్ టి.జగన్మోహనావు, పొగ్రాం అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## ఆముదాలవలస ఎస్సైగా వెంకటేష్ బాధ్యతలు స్వీకరణ

ఆముదాలవలస, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ఆముదాలవలస ఎస్సైగా కె.వెంకటేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో మందస, సోంపేట, శ్రీకాకుళం సిసిఎస్ స్టేషన్‌లో పని చేశారు. త్వరలో జరగన్ను సాధారణ ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో పోలీసు, రెవెన్యూ అధికారులు బదిలీల ఎన్నికల సంఘం నిర్వహించింది. ఇందులో భాగంగా ఆముదాలవలసలో పని చేసిన ఎస్సై వై.కృష్ణకు విశాఖపట్నం బదిలీ కాగా తాజాగా కె.వెంకటేష్ ఇక్కడ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. అలాగే ఈ సందర్భంగా స్థానిక సిఐ దివాకర్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు తీసుకున్నారు.

## ఇంటింటికి తాగునీరు ప్రభుత్వ లక్ష్యం

### తాగునీటి కొళాయిల ప్రారంభోత్సవంలో స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



గ్రామాల్లో అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో నారిపేట, దిబ్బలపేట, కంచరాపువానిపేట గ్రామాల్లో జలజీవన్‌మిషన్ పథకం ద్వారా నిర్మించిన తాగునీటి కొళాయిలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం ద్వారా నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పాదయాత్రలో మహిళలు నీటి కోసం పడుతున్న కష్టాలను గుర్తించిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు వంటి మౌళిక సదుపాయాలు కల్పించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. బోరుబావుల వద్ద మహిళలు కష్టాలు పడరాదని ఇంటింటి తాగునీటి కుళాయిల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుందన్నారు. గ్రామాల్లో సురక్షితమైన తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ, పార్టీ నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్, గురుగుబెల్లి అప్పలనాయుడు, గురుగుబెల్లి నీలారావు, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ లలితకుమారి, జేఈ ఎం.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శులు హరీష్, నాగరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## విశాఖ సాగర సంగ్రామ దీక్షకు ఉపాధ్యాయులంతా తరలిరండి

### జిల్లా గౌరవ అధ్యక్షులు సూరిబాబు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



విశాఖపట్నంలోని జీవిఎంసి ఎదురుగా ఈ నెల 4న ఓట్ ఫర్ ఓపిఎస్ అనే నినాదంతో సాగర సంగ్రామ దీక్ష కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులంతా తరలి రావాలని ఏపీ సీపిఎస్ ఈఏ శ్రీకాకుళం జిల్లా గౌరవ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రం సంతబొమ్మాళిలోని ఎంఈఓ కార్యాలయం వద్ద గురువారం గోడపత్రిక ఆవిష్కరించారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో ఓపిఎస్ పునరుద్దరణ చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి నేటికి పునరుద్దరణ చేయలేదన్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పాతపెన్షన్ పునరుద్దరణ చేసే వారికే మా ఓటు అనే నినాదంతో విశాఖపట్నంలో ఈ దీక్ష కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.ఫల్గుణరావు, చంద్రుడు, వెంకటరమణ, జయకృష్ణ, రెడ్డి రామారావు, లక్ష్మణరావు, తేజ, మన్మథరావు, తాతంనాయుడు, పాల్గొన్నారు.

## కార్మికుల శ్రేయస్సే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

### మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారంపేటలోని వీధుల్లో పర్యటించడానికి విచ్చేసిన మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ రమణమూర్తికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రీ అసిరితల్లి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం వీధుల్లో పర్యటించి టీడీపీ జనసేన ఉమ్మడి పార్టీల మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి రానున్నది టీడీపీ జనసేన ప్రభుత్వ కూటమిని ప్రతి ఒక్కరు కూడా రాష్ట్ర గ్రామాలను అభివృద్ధిలో దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్ర నియోజకవర్గాల అభివృద్ధిలో మీవంతు కృషి చేయాలని అభ్యర్థించడం జరిగింది. కార్మికులు సంఘం జంక్షన్ వద్ద కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం కార్మికులకు చేసిన అన్యాయాలను వివరించి, గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారికి కావల్సిన ఆదరణ పనిముట్లు అందజేయడం జరిగిందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చి కార్మికుల పొట్ట కొట్టి ఇసుక రేట్లు పెంచి కార్మిక సోదరులకు పని లేకుండా చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ గొద్దు చిట్టిబాబు, మాజీ వార్డు సభ్యులు, బోయిన ఆనంద్, మాజీ సర్పంచ్ ఊర్ణ పెద్దబాబు, చింతు రమణ, కానూరి శివ, మాజీ ఎంపీటీసీ జామి వెంకటరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ బేవర రాము, పార్లమెంటు వాణిజ్య కమిటీ సెక్రటరీ కోరాడ రామచంద్రరావు, వార్డు సభ్యులు బోయిన సతీష్, మాజీ ఎంపీటీసీ తలభక్తుల గోవిందరావు, పీసా కృష్ణ, దుప్పలపూడి లక్ష్మణ్, ఎస్సీ కమిటీ సెక్రటరీ కూన రమేష్, గుణుపూర్ దంత త్రినాధ్, గోలివి గణేష్, యువత తంగి తారకేశ్వరరావు, పల్లి సీతాపతి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతు పొలంలో ఎటిఎం పద్ధతిలో కూరగాయల సాగు

కొత్తూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కొత్తూరు మండలం శోభనాపురం గ్రామంలో గల జీవమ్మ మహిళ రైతు పొలంలో వున్న 0.20 సెంట్లు విస్తీర్ణంలో ఎటిఎం మోడల్ పద్ధతిలో మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ నమూనా వల్ల రైతులకు తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటలు వేసి అధిక ఆదాయం పొందవచ్చునని రైతులకు తెలిపారు. వంగ, మిరప, టమాటా, బెండ, క్యాబేజీ దుంప, ముల్లంగి, క్యారెట్, బీట్‌రూట్, తోటకూర, గోంగూర, కొత్తిమీర, పాలకూర, స్వీట్‌కార్న్ వంటి పంటలు నారు శుద్ధి చేసి నాటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పి శ్రీనివాసరావు, ఆఫీసురావు, వెంకటరావు, రైతులు హాజరయ్యారు.

## డీజీపురం హైస్కూల్‌ను సందర్శించిన ఉప విద్యాశాఖాధికారి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం డీజీపురం జెడ్పీ హైస్కూల్‌ను టెక్కలి ఉప విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ గురువారం సందర్శించి పరిశీలించారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్‌పై పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలో, టైంటేబుల్ ఎలా వేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. బాగా చదివి మంచి మార్కులతో అందరూ ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం వండే తీరు పరిశీలించి విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కోత చైతన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పునరావాస కేంద్ర నిర్మాణానికి విరాళం

కంచిలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త




సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమ ప్రాంగణంలో దివ్యాంగా చిన్నారుల సేవార్ధం నిర్మితమవుతున్న దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్మాణంకు సోంపేటకు చెందిన శ్రీశారద విద్యానికేతన్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు 20వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే కొఠారి గ్రామానికి చెందిన దాతలు 20వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతల దాతృత్వానికి సీతయ్య ఫౌండేషన్ తరపున వ్యవస్థాపకులు గుల్ల రమేష్, మోహన్ సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల 4న రాష్ట్రస్థాయి క్విజ్‌పోటీలు

కంచిలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మీతో టీమ్ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 4 ఆదివారం ఉదయం 10 గంటలకు గోకకర్ణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించబడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు అందజేయబడతాయని తెలిపారు. తెలుగు, సైన్స్, సోషల్, జీకె అండ్ కరెంట్ అఫైర్స్, ఫోటో క్విజ్ మరియు రాపిడ్ ఫైర్ రౌండ్లు నిర్వహించబడతాయని తెలిపారు. ఇందులో పాల్గొనడానికి వయోపరిమితి లేదు. ఎంట్రీ ఫీజు లేదు. రిజిస్ట్రేషన్ కోసం 9493577544 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## కొత్తూరు ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన త్రివిక్రమరావు

కొత్తూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గురువారం నూతనంగా పి.త్రివిక్రమరావు బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఆయన విజయనగరం జిల్లా మెంటాడ మండలంలో ఎంపీడీఓగా పని చేశారు. అంతకంటే ముందు శ్రీకాకుళం జిల్లా భామిని మండలం ప్రస్తుతం మన్యం జిల్లా పార్వతీపురంలో ఉన్న భామిని ఎంపీడీఓగా పని చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఇదివరకు కొత్తూరు ఎంపీడీఓగా పని చేసిన ఎం.పావని విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలానికి బదిలీపై వెళ్లారు.

## నిజాయితీని చాటుకున్న పలాస డిపో డ్రైవర్, కండక్టర్

పాతపట్నం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



పలాస నుంచి కొత్తూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కె.శ్రీధర్ అనే ప్రయాణీకుడు పలాసలో బస్సు ఎక్కి వెనుక సీటులో కూర్చుని పాతపట్నంలో దిగాడు. వెనుక సీటులో కూర్చోవడంతో గతుకుల్లో తన పర్స్ జారి పడిపోయింది. తర్వాత పర్స్ లేకపోవడంతో కంగారు పడిన శ్రీధర్ పాతపట్నం ఆర్టీసీ కంట్రోల్ రూంలో మురళికి సమాచారం అందించారు. కొత్తూరు గ్రామంలో నిలిపి ఉన్న బస్సు కండక్టర్ పర్స్‌ను గమనించి భద్రపర్చి కొత్తూరు నుంచి పలాసకు తిరిగి వస్తున్న సమయంలో పాతపట్నం బస్టాప్ వద్ద ఆర్టీసీ కంట్రోలర్ మురళీ ఆధ్వర్యంలో పర్స్‌ను బాధితునికి డ్రైవర్ పి.ఎస్.చలం, కండక్టర్ టి.బి.రావు అందజేసి తమ నిజాయితీని చాటుకున్నారు. తన పర్స్‌ను తిరిగి అందించిన డ్రైవర్, కండక్టర్, కంట్రోలర్ మురళిలకు ధన్యవాదాలు తెలిపారు.

## మోడల్‌స్కూల్‌ను సందర్శించిన ఎంఈఓ

పాతపట్నం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



సమగ్ర శిక్ష శ్రీకాకుళం అకడమిక్ మానటరింగ్ ఆఫీసర్ గుంట లక్ష్మీనారాయణ మంగళవారం పాతపట్నం ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఆయన ఇంటర్మీయెట్ విద్యార్థులకు, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలను ధైర్యంగా ఎలా రాయాలి, శతశాతం ఉత్తీర్ణత ఎలా సాధించాలో సలహాలు ఇచ్చారు. పాఠశాలలోని తెలుగు, ఆంగ్లము, జీవశాస్త్రము, ప్రయోగశాలను పరిశీలించి సంతృప్తి చెందారు. దీనిని నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. అలాగే పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల టీచింగ్ డైరీలు, పాఠ్య ప్రణాళికలు పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అద్భుతమైన ప్రదర్శనతో సూపర్ జోడి

అరసవిల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

జీ తెలుగు ప్రారంభించిన నాన్ఫిక్షన్ షో సూపర్ జోడి సెలబ్రిటీ డ్యాన్స్ రియాలటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించిందని మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్‌తో సూపర్ జోడి షో ప్రేక్షకుల ముందుకు రాబోతుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రతి ఆదివారం ఎపిసోడ్‌లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడి రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 4న ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని అన్నారు. రెండో ఎపిసోడ్ ప్రేక్షకులకు మరింత ఉర్రూతలూగించనుందని యాంకర్ ఉదయభాను వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీన, శ్రీదేవి, విజయ కుమార్తెతో పాటు కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారన్నారు.

## వ్యక్తిపై ఎనిమిది మంది ముకుమ్మడి దాడి

### ఘటనపై డిఎస్పీ దర్యాప్తు

మెళియాపుట్టి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండలం వసుంధర గ్రామంలో గ్రామ దేవత ఆలయ నిర్మాణం విషయంలో కొట్లాట జరిగింది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం వసుంధర గ్రామదేవత ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణం విషయంలో గొడవకు దిగి 8 మంది వ్యక్తులు కలిసి ఓ వ్యక్తిపై దాడి చేశారు. బాడాన కృష్ణారావు, బాడాన రాజేష్, బొచ్చు శరత్, తులసి తేజేశ్వరరావు, సలాన మహేష్, సలాన పృధ్వి, సలాన వినోద్‌కుమార్, సలాన వెంకటరావులు కలిసి జానం లక్ష్మీపతిపై పిడుగులతో దాడి చేశారు. దాడికి కారణమైన వారిని మెళియాపుట్టి ఎస్సై రాజేష్ అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి డిఎస్పీ బాలచంద్రారెడ్డి, ఎస్సై, సిఐ నల్లి సాయి గురువారం వసుంధర గ్రామాన్ని సందర్శించి గొడవకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

## బోరుభద్రలో ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో గురువారం ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ పీస అవని మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రిలో 25లక్షలు వరకు ఉచితంగా వైద్యం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డులు జారీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షుడు ముద్దపు ఆనందరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10న ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న ఆర్టీసీ బస్ స్టేషన్




రాజాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో సుమారు మూడు ఎకరాల్లో రాజాం బస్ స్టేషన్‌కు సంబంధించిన పనులకు ఇదివరలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. అప్పటి నుంచి బస్‌స్టేషన్ నిర్మాణ పనులు చేయడానికి ఏ ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో నిర్మాణం పనుల్లో కొంత జాప్యం సంతరించుకుంది. ఇటీవల కాంట్రాక్టర్ బొడ్రోఉ శ్రీనివాసరావు బస్‌స్టేషన్ నిర్మాణం పనులు చేయుటకు ముందుకు రావడంతో సుమారుగా మూడు నెలల నుంచి పనులు చకచకా ముందుకు సాగాయి. ప్రస్తుతానికి బస్‌స్టేషన్‌కు సంబంధించిన పైకప్పు నిర్మాణ పనులు స్థానిక ఎంజీఆర్ షాపింగ్‌మాల్ ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. ఏది ఏమైనా పది ప్లాట్‌ఫారంతో కూడిన రాజాం బస్‌స్టేషన్‌ను ఈ నెల 10వ తేదీన ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు కాంట్రాక్టర్ శ్రీనివాసరావుతో పాటు సంబంధిత ఆర్టీసీ అధికారులు తెలిపారు.




## సంతకవిటి ఎంపీడీఓగా రామకృష్ణ

సంతకవిటి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



సంతకవిటి మండల ఎంపీడీఓగా ఎస్.రామకృష్ణ బదిలీపై వచ్చారు. ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ బదిలీలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా తెర్లాం ఎంపీడీఓగా పని చేస్తున్న ఎస్.రామకృష్ణను సంతకవిటి ఎంపీడీఓగా బదిలీ చేశారు. ఆయన గురువారం విధుల్లో చేరారు.

## ప్రవేశానికి ధరఖాస్తులాహ్వానం

రేగిడి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త




మండలంలోని ఉంగరాడమెట్ట వద్ద గల ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఎంఈసి ప్రథమ సంవత్సర ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.బుచ్చిరాజు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బుచ్చిరాజు మాట్లాడుతూ ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతికి ధరఖాస్తులు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. సొంత జిల్లాలో మాత్రమే అర్హులని, ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడుతుందని తెలిపారు. దీనికి సంబంధించిన పరీక్ష తేది ధరఖాస్తు చేసుకున్న అప్లికేషన్‌లో ఉన్న ఫోన్ నెంబర్‌కు ఎస్‌ఎంఎస్ ద్వారా తెలుపుతామని అన్నారు. ఇంటర్మీడియెట్‌కు 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పాస్ అయిన వారు, ఆగస్టు 31 నాటికి 17 సంవత్సరాలు మించకూడదని తెలిపారు. ఈ నెల 23లోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రధాన కూడళ్ల వద్ద ఆటోలు హవా

### చోద్యం చూస్తున్న పోలీసులు

రాజాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



రాజాంలో అంబేద్కర్ జంక్షన్ నుంచి బొబ్బిలి రోడ్డు వరకు ఆటో డ్రైవర్ హవా కొనసాగుతుంది. రహదారికి ఇరువైపులా ఆటోలు, తోపుడు బళ్లు ఉండడంతో ట్రాఫిక్ సమస్యలతో స్థానికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన కూడలి వద్ద హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదంటూ స్థానికులు తెగేసి చెబుతున్నారు. మాధవ్ బజారు కెళ్లే మార్గంలో విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో అటుగా వెళ్లే విద్యుత్ ఉద్యోగులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవతున్నారని వాపోతున్నారు. ఈ సమస్యను ఎందరో పోలీస్ అధికారులు మారినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా అనిపిస్తుంది తప్పా ఎటువంటి ప్రయోజనం లేదంటూ స్థానికులు ముక్తకంఠంతో చెబుతున్నారు. తక్షణమే పోలీస్ అధికారులు స్పందించి రాజాం ప్రధాని కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్యను సక్రమంగా ఉండేటట్లు చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## కొండంపేట వెళ్లే దారిలో అపారిశుధ్యం

రాజాం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కొండంపేట వెళ్లే దారిలో అపారిశుధ్యం వెంటాడుతుంది. మున్సిపాలిటీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో చెత్తాచెదారంతో ఆ ప్రాంతమంతా దుర్గంధంగా మారిందంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి వ్యర్థాలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సంక్షేమాల అమలు టీడీపీతోనే

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి అమలు టీడీపీ ప్రభుత్వం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం సాయంకాలం మండలంలోని తర్లిపేట పంచాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమన్నారు. గ్రామాల్లో ఎటువంటి పనులు చేపట్టలేదన్నారు. సంపూర్ణ మద్య నిషేదం చేస్తామన్న జగన్ ప్రజలను మోసగించారన్నారు. మద్యం తాగి 30లక్షల మంది అనారోగ్యం బారిన పడ్డారన్నారు. నిత్యావసర సరుకులతో పాటు విద్యుత్ చార్జీలు అన్ని రకాల వస్తువులకు ధరలు పెరిగిపోయాయన్నారు. టీడీపీ హయాంలో ఆదరణ పథకంతో బలహీన వర్గాలకు ఆదుకోవడం జరిగిందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 200 రూపాయల పింఛను ఇస్తే టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు 2వేల రూపాయల వరకు అర్హులకు పింఛను అందజేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు మూడు వేల రూపాయల పింఛను ఇస్తామని ఒకేసారి ఇవ్వకుండా దఫదఫాలుగా పెంచారన్నారు. రైతు పాసుపుస్తకాలపై ముఖ్యమంత్రి ఫోటో పెట్టుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. టీడీపీ ప్రభుత్వం విజయం సాధించిన వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలన్ని అమలులోకి వస్తాయన్నారు. రైతులకు తోడ్పాటు, ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 20లక్షల మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆలోచన చేసి తెలుగుదేశం పార్టీకి చంద్రబాబునాయుడుకి ఆదరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వాడ్రేవు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, బగాది శేషు, జీరు భీమారావు, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రి, గుండ లక్ష్మణరావు, కోనారి సింహాచలం, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజ సత్యన్నారాయణ, సంతబొమ్మాళి మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, టెక్కలి నియోజకవర్గం టిఎన్‌టియుసి అధ్యక్షులు జి.నర్సింగరావు, కోటబొమ్మాళి పట్టణ టీడీపీ అధ్యక్షులు కోరాడ గోవింద, చిన్నగోవింద, తంగుడు సునీల్ తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఉపాధి కలుగుతుంది

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



హోటళ్లు, కళ్యాణ మండపాలు నిర్వహిస్తున్న వారు వ్యాపారంతో పాటు నిరుద్యోగులకు ఉపాధిమార్గం కలుగుతుందని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలం నిమ్మాడ సెంటర్‌లో హరి కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన వాటర్ వరల్డ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఇలాంటి ఏర్పాట్లు ద్వారా యాజమాన్యానికి వ్యాపారంతో పాటు మరికొంత మంది ఉపాధి అవకాశం కలుగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, పెద్దబమ్మిడి సర్పంచ్ ప్రతినిధి మెండ తాతయ్య, నిర్వాహకులు ఉన్నారు.

## కోటబొమ్మాళి నూతన ఎంపీడీఓగా పద్మజ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



కోటబొమ్మాళి మండలం నూతన అభివృద్ధి అధికారిగా ఎచ్చెర్ల పద్మజ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె విజయనగరం జిల్లా కొత్తవలసమండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ముందుగా ఈఓపిఆర్‌డి బి.రామారావు, ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ సహాయకులు వెంకటరావు, జూనయిర్ సహాయకులు లఖినేని షన్ముఖరావు, పంచాయతీరాజ్ ఏఈ లతాశ్రీ, ఎన్‌ంజిఎన్‌ఆర్‌జిఎస్ జెఇ జి.హరిప్రసాద్, ఈసి తర్ర రాంబాబు, కంప్యూటర్ ఆపరేటర్ విను, పిఎలు కుమారస్వామి తదితరులు దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు.

2-2pg10exHMNWJQEBL.qxd:2-2pg10exHMNWJQEBL.qxd 1/1/02 6:01 AM Page 1



# నేటినుంచి విశాఖలో రెండోటెస్ట్



**న్యూఢిల్లీ:** ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా విశాఖ వేదికగా శుక్రవారంనుంచి భారత్ ఇంగ్లండ్ రెండోటెస్టు మొదలవుతోంది. సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తుందనుకున్న టీమిండియాకు తొలిటెస్టులో బిగ్‌షాక్ తగిలింది. సీనియర్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా గాయాలతో రెండోటెస్టుకు దూరం అయ్యారు. ఈక్రమంలో యువ బ్యాటర్లతో రోహిత్‌శర్మ జట్టు ఆటతీరుపై ఆసక్తిపెరిగింది. సీనియర్ మాజీక్రికెటర్ హర్భజన్‌సింగ్ రెండోటెస్టులో భారత తుదిజట్టును అంచనావేసాడు. రజత్ పటీదార్‌ను కాకుండా సర్ఫరాజ్‌ఖాన్ జట్టులోకి వస్తాడని అన్నారు. జడేజాస్థానంలో వాషింగ్టన్‌సుందర్ తుదిజట్టులో చోటు సాధిస్తాడన్నాడు. కోహ్లీస్థానంలో రజత్, రాహుల్‌ప్లేస్‌లో సర్ఫరాజ్, జడేజా స్థానంలో సుందర్, సౌరభ్‌కుమార్‌లు జట్టులోకి వచ్చారు. హర్భజన్ అంచనాజట్టులో రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్‌ఖాన్, వాషింగ్టన్‌సుందర్, కెఎస్‌భరత్, అక్షర్‌పటేల్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, కుల్దీప్ యాదవ్, మహ్మద్‌సిరాజ్‌లుగా అంచనావేసాడు. అయితే భారత్ సెలక్షన్‌కమిటీ జట్టు ప్రకారంచూస్తే రోహిత్‌శర్మ జైస్వాల్, రజత్‌ఫటీదార్, శుబ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్‌ఖాన్, కెఎస్‌భరత్, ధృవ్‌జురెల్, వాషింగ్టన్‌సుందర్, సౌరభ్‌కుమార్, కుల్దీప యాదవ్, అక్షర్‌పటేల్, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రా, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్‌లుంటారు.



## అండర్19 ప్రపంచకప్‌లో యువభారత్ రికార్డ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డపై జరుగుతున్న అండర్ 19 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు దూసుకుపోతోంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోమూడు విక్టరీలు సాధించింది. 200 పరుగుల తేడాతోనే మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గింది. దాంతో టోర్నీ చరిత్రలో ఈఫీట్‌సాధించిన తొలిజట్టుగా యువభారత్ రికార్డుసాధించింది. సూపర్‌సిక్స్‌లోభాగంగా న్యూజిలాండ్‌పై ముషీర్‌ఖాన్ వరుసగా రెండో సెంచరీతో చెలరేగాడు. అనంతరం బౌలర్లు సైమీకకుమార్ పాండే 19 పరుగులిచ్చి నాలుగు వికెట్లు, రాజ్ లింబ్లానీ 17 పరుగులిచ్చి రెండు వికెట్లుతో విజృంభిం చడంతో కివీస్‌ను 214 పరుగుల తేడాతో మట్టికరిపించింది. అండర్19 ప్రపంచకప్‌లో ఉదయ్ సహారన్ నాయకత్వంలోని భారత జట్టు ఆల్‌రౌండ్‌షోతో రఫ్ఫాడిస్తోంది. తొలుత బ్యాటుతో బాదేసి తర్వాత బంతితో ప్రత్యర్థిజట్లపనిపడుతోంది. ఐర్లాండ్‌పై 201 పరుగుల తేడాతో గెలిచింది. పసికూన అమెరికాను ఒక ఆట ఆడేసింది. 201పరుగుల తేడాతో గెలిచింది. ఫేవరేట్ కివీస్‌పై విజయంతో టీమిండియా గ్రూప్ ఏలో టాప్‌లో ఉంది. ఇక శుక్రవారం జరిగే పోరులో ఉదయ్ సహారన్‌సేన నేపాల్‌ను ఢీకొంటోంది. ఆమ్యాచ్‌లో గెలిస్తే ఎనిమిది పాయింట్లతో సెమీస్‌కు మరింత చేరువైంది. ఇక నాలుగు మ్యాచ్‌లో మూడు సెంచరీలు, ఒక అర్థసెంచరీ బాదిన ముషీర్‌ఖాన్ 325 పరుగులతో టోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ ఉదయ్ సహారన్ 208 పరుగులతో ఐదోస్థానంలో ఉన్నాడు. ఇక బౌలర్ల జాబితాలో స్పిన్నర్ సౌమీ పాండే 12 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు.

## ప్రోలీగ్ హాకీ టోర్నీకోసం భారత్ హాకీటీమ్ రెడీ



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీ ప్రోలీగ్‌కోసం హాకీ ఇండియా శక్తివంతమైన టీమ్ తయారుచేసింది. భువనేశ్వర్, రూర్కెలాలో జరిగే ఈ టోర్నీకోసం 24 మందితోకూడిన పురుషుల బృందాన్ని ఎంపిక చేసింది. ఇద్దరు గోల్‌కీపర్లు, ఏడుగురు డిఫెండర్లు, ఎనిమిది మంది మిడ్‌ఫీల్డర్లు, ఏడుగురు ఫార్వర్డ్స్‌తో కూడినస్క్వాడ్‌ను గురువారం ప్రకటించింది. హర్మన్‌ప్రీత్‌సింగ్ కెప్టెన్‌గా, హార్ధిక్‌సింగ్ వైస్ కెప్టెన్‌గా ఉన్న ఈ బృందంలో హరిజీత్‌సింగ్ హుందాల్, విష్ణుకాంత్‌సింగ్‌లు చోటు దక్కించుకున్నారు. లీగ్‌లో టీమిండియా బలమైన స్పెయిన్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, ఐర్లాండ్‌తో తలపడనుంది. పారిస్ ఒలింపిక్స్ నేపథ్యంలో నెదర్లాండ్స్‌కు చెందిన హెర్మన్ క్రూయిస్ ఈమేధ్యే హైపెర్ఫార్మెన్స్‌కోచ్‌గా నియమించారు. పూర్తి జట్టుపరంగాచూస్తే గోల్ కీపర్లుగా శ్రీజేష్‌పరట్టు రవీంద్రన్, కృష్ణన్ బహుదూర్‌పాఠక్‌లుంటారు. డిఫెండర్లుగా జర్మన్‌ప్రీత్‌సింగ్, సుమత్ జుగ్‌రాజ్‌సింగ్, అమిత్ రోహిదాస్, హర్మన్‌ప్రీత్‌సింగ్, వరుణ్‌కుమార్, సంజయ్, విష్ణుకాంత్‌సింగ్‌లుంటారు. మిడ్ ఫీల్డర్లుగా హార్ధిక్‌సింగ్, వివేక్‌సాగర్‌ప్రసాద్, మన్‌ప్రీత్‌సింగ్, నీలకంఠ శర్మ, షంషేర్‌సింగ్; రాజ్‌కుమార్‌పాల్, రవిచంద్రసింగ్‌లుంటారు. ఫార్వార్డ్స్‌గాఈ లలిత్‌కుమార్ ఉపాధ్యాయ్, మందీప్‌సింగ్, గుర్జంత్‌సింగ్, సుఖ్‌జీత్‌సింగ్, అభిషేక్, ఆకాశ్‌దీప్‌సింగ్, అరైజీత్‌సింగ్‌లు ఎంపికయ్యారు. తొలి ఎడిషన్‌లో భువనేశ్వర్‌లో ఫిబ్రవరి 10నుంచి 16వ తేదీవరకూ మ్యాచ్‌లు జరుగుతాయి. తొలిమ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్‌సేన స్పెయిన్‌తో ఉంటుంది. తర్వాత ఫిబ్రవరి 19 నుంచి రూర్కెలలో టోర్నీ ఉంటుంది. ఫిబ్రవరి 25న ఫైనల్ మ్యాచ్‌జరుగుతుంది.



## టెస్ట్‌సిరీస్‌లో టీమిండియాకు గాయాల బెడద

### మూడోటెస్టుకు అయినా జడేజా రాక కష్టమే!

**న్యూఢిల్లీ:** స్వదేశంలో ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియాకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. గాయాలకారణంగా కీలక ఆటగాళ్లు ఒక్కొక్కరుగా ఈ సిరీస్‌కు దూరం అవుతున్నారు. తొలి టెస్ట్ సందర్భంగా గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా మూడో టెస్టుకు కూడా దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. జడు గాయం తీవ్రమైనదని పూర్తిగా కోలుకునేందుకు కనీసం నాలుగునుంచి ఎనిమిది వారాల సమయం పడుతుందని తెలిపింది. జడ్డూ ఒకవేళ రాంచీలో జరిగే నాలుగోటెస్టునాటికి కోలుకుంటే అది అద్భుతమేనని చెపుతున్నారు. మరోవైపు మూడోటెస్ట్‌నుంచ ఇ అందుబాటులో ఉంటాడనుకున్న స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీనుంచి కూడా ఇప్పటివరకూ ఎలాంటి సమాచారం లేదనితెలుస్తోంది. కోహ్లీప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్లు వినవస్తోంది. విరాట్‌నుంచి సమాచారం లేకనే మూడుటెస్టులకోసం టీమిండియా జట్టు ప్రకటన వాయిదాపడింది. స్టార్‌పేసర్ మహ్మద్ షమీ రికవరీపైనా అప్‌డేట్‌లేదు. పరిస్థితినిచూస్తే షమీ మొత్తం సిరీస్‌కే అందుబాటులో వచ్చేలా లేదు. చికిత్సకోసం షమీ లండన్‌లో ఉన్నాడు. తొలిటెస్టులో గాయపడిన ఆటగాడు కెఎల్‌రాహుల్ మాత్రం మూడో టెస్టునుంచి అందుబాటులోకి వస్తున్నట్లు ఎన్సీఏ వర్గాలుచెపుతున్నాయి. రెండో టెస్టుకు వేదిక అయిన వైజాగ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందని అంచనావేస్తున్న భారత్ ఈ మ్యాచ్‌లో భారీ ప్రయోగాలకు శ్రీకారంచుడుతోంది. ఈమ్యాచ్‌లో టీమిండియా నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగనుంది. ఇదే జరిగితే టీమిండియా బుమ్రా ఒక్కడితో బరిలోకి దిగి సిరాజ్‌ను బెంచ్‌కు పరిమితంచేస్తుంది.

## బడ్జెట్‌ప్రసంగంలో ప్రజ్ఞానంద్ ప్రస్తావన



**న్యూఢిల్లీ:** యువతక్రీడల్లో కొత్త అధ్యాయాలు సృష్టిస్తున్నందుకు దేశం గర్విస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2023లో ప్రస్తుతప్రపంచ చెస్ ఛాంపియన్ కార్ల్‌సన్‌కు భారత్‌నంబర్‌వన్ ఆటగాడు ప్రజ్ఞానంద గట్టిపోటీ నిచ్చాడని కొనియాడారు. మధ్యంతర బడ్జెట్ నప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి క్రీడారంగంపై పలు విషాలు మాట్లాడారు. మనయువత క్రీడల్లో కొత్త రికార్డులు నెలకొల్పుతున్నందుకు దేశం గర్విస్తోందని 2023లో ఆసియా ఆసియా పారాగేమ్స్‌లో మన ఆటగాళ్లు అత్యధిక పతకాలు సాధించారని అన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నదని ప్రపంచ చెస్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌లో ప్రజ్ఞానంద మాగ్నస్ కార్ల్‌సన్‌కు గట్టిపోటీ ఇచ్చారు. 20109లో దేశంలో చెస్ గ్రాండ్‌మాస్టర్లు 20 మంది ఉండగా 2023లో ఆ సంఖ్య 80కి చేరిందని కేంద్ర మంత్రి అన్నారు. 2024లో టాటా స్టీల్‌చెస్ టోర్నీలో చైనా ఆటగాడు లిరెన్‌ను ఓడించిన ప్రజ్ఞానంద విశ్వనాథన్ ఆనంద్‌ను అధిగమించి భారత నెంబర్‌వన్ ర్యాంకు ఆటగాడిగా నిలిచాడు. 12 ఏళ్లకే గ్రాండ్‌మాస్టర్ అయిన ఆతడు ప్రపంచంలో రెండో అతిపిన్న వయస్కుడైన గ్రాండ్ మాస్టర్‌గా రికార్డుసాధించాడు. భారతక్రీడాకారులు 2023 ఆసియాగేమ్స్‌లో 107 పతకాలు ఆసియా పారాగేమ్స్‌లో 111 పతకాలను సాధించి సత్తాచాటాడు.

# పన్ను శ్లాబులు యథాతథం..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎన్నికల ముందు తాత్కాలిక బడ్జెట్‌లో పన్ను విధానాల్లో మార్పుల జోలికి ఆర్థిక మంత్రి వెళ్లలేదు. ఆదా యపు పన్ను కొత్త విధానంలో వారికి రూ.7 లక్షల వరకు ఎటువంటి పన్ను ఉండదని పునరుద్ఘాటించారు. ఇది 2013-14లో రూ.2.2 లక్షలుగా ఉందని గుర్తుచేశారు. కార్పొరేట్ పన్నును దేశీయ కంపెనీలకు 30శాతం నుంచి 22 శాతానికి, కొన్ని రకాల తయారీ రంగ సంస్థలకు 15శాతానికి తగ్గించినట్లు వెల్లడించారు. ప్రజల సగటు వాస్తవిక ఆదాయం 50శాతం పెరిగినట్లు చెప్పారు. ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివాదాస్పద డిమాండ్ నోటీసులు అందు కొన్న వారికి ఊరటనిచ్చారు. 2009-10 మధ్య రూ.25వేల వరకు విలువైన డిమాండ్ నోటీసులను ఉపసంహరించుకొన్నారు. 2010-11 నుంచి 2014-15 ఆర్థిక సంవత్సరాల మధ్య రూ.10వేల వరకు చెల్లించాలని జారీ అయిన నోటీసులను రద్దుచేశారు. దీంతో



దాదాపు కోటి మంది లబ్ధి పొందనున్నట్లు ఆమె తెలిపారు. వ్యాపారాలను సరళతరం చేయడానికి ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ఆదాయపు పన్ను రిఫండ్ సమయాన్ని తమ ప్రభుత్వం గణనీయంగా తగ్గించిందని ఆర్థిక మంత్రి వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పన్ను వసూళ్లు రూ.26.02 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు నిర్మలమ్మ తెలిపారు. జీఎస్‌టి పన్ను బేస్ రెండింతలు పెరిగిందని, ఈ యేడాది జీఎస్‌టి నెలవారీ సగటు వసూళ్లు దాదాపు రెట్టింపు పెరిగి రూ.1.66 లక్షల కోట్లకు చేరుకుందని సీతారామన్ తెలిపారు. దిగుమతి సుంకాలతో సహా ప్రత్యక్ష, పరోక్ష పన్నులలో పన్ను రేట్లలో ఎటువంటి మార్పులు ఉండబోవని పేర్కొన్నారు. చివరిగా సామాన్య పన్ను చెల్లింపుదారులు ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న పన్ను మినహాయింపు పెంపు అంశాన్ని నిర్మలమ్మ తోసిపుచ్చారు. ఆదాయపు పన్ను శ్లాబులు యధాతథంగా కొనసాగుతాయని తేల్చి చెప్పారు. అయితే పన్ను చెల్లింపు విధానాన్ని రానున్న కాలంలో మరింత సులభతరం చేస్తామని వెల్లడించారు.

## మార్కెట్లపై ప్రభావం లేని బడ్జెట్

### సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని నష్టాలు

**ముంబయి, ఫిబ్రవరి 1:** ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ప్రభావం స్టాక్ మార్కెట్లపై ఎంతమాత్రం చూపించలేదు. బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు స్వల్పనష్టాలనే చవిచూసాయి. పార్లమెంటులో ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత బ్యాంకింగ్, ఆర్థిక, బీమారంగాల షేర్లు పెరుగుతాయని భావించారు. కానీ అంతంతమాత్రంగానే నడిచాయి. నిఫ్టీ 21,700 స్థాయికి దిగువననే నమోదుకాగా ఒకదశలో 21,832.95 పాయింట్లవద్ద నడిచింది. ఫిబ్రవరి ఫ్యూచర్స్ ఆప్షన్స్ సిరీస్ పరిమితులు ముగుస్తుండటంతో సెన్సెక్స్ 106.81 పాయింట్లు నష్టపోయి 71,645.30 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 28.25 పాయింట్లు నష్టానికి 21,697.45 పాయింట్ల మధ్య ముగిసింది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచి 0.40శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.22 శాతం నష్టపోయింది. మొత్తంగా చూస్తే మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్ సూచి 3.11 శాతం పెరిగింది. నిఫ్టీ ఆటో సూచి 0.53శాతం, నిఫ్టీ బ్యాంకు సూచి 0.42శాతం నిఫ్టీ 50 సూచీల్లో పెరుగుదల నమోదుచేసాయి. అలాగే మీడియా సూచి 1.09శాతం, మెటల్ సూచి 1.03శాతం, నిఫ్టీ రియాల్టీసూచి 0.94శాతం నష్టపోయాయి. బడ్జెట్‌లో ఆర్థిక లోటు 5.1శాతంగా ఉంటుందని అంచనా వేసారు. అంతేకాకుండా మార్కెట్ల నుంచి 14.13లక్షల కోట్లు సమీకరించాలని, నికరంగా 11.75 లక్షల కోట్లు సమీకరించాలని బడ్జెట్‌లో పొందుపరిచారు. అలాగే క్యాపెక్స్‌పై 11 లక్షల కోట్ల వరకూ ఖర్చు చేయాలని నిర్ణయించడం వల్ల నిరుద్యోగ సమస్యకు విరుగుడు కనిపిస్తుందని, ఉపాధి కల్పన పెరిగి మౌలికవసరుల రంగం వృద్ధిలోకి వస్తుందని చెపుతున్నారు. మొత్తంగాచూస్తే కేవలం తాత్కాలిక బడ్జెట్ కావడం వల్లనో ఏమో కానీ నిర్మలమ్మ బడ్జెట్ ఇన్వెస్టర్లు, కార్పొరేట్లకు అంతగా రుచించలేదని తెలుస్తోంది.



## ప్రపంచమార్కెట్లతో పోటీకోసం ఎంఎస్‌ఎంఇకి శిక్షణ

**ముంబై, ఫిబ్రవరి 1:** ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా ఎంఎస్‌ఎంఇలకు శిక్షణ అందించాలని కేంద్రం నిర్ణయించింది. ఇది చిన్నపరిశ్రమల ఆదాయ వృద్ధిని సులభతరం చేయడం ముఖ్యమని సీతారామన్ అన్నారు. పెట్టుబడి అవసరాలను తీర్చడానికి, ప్రభుత్వం ఆర్థిక రంగాన్ని సిద్ధం చేస్తుందని నిర్మలమ్మ పేర్కొన్నారు. ఇదే క్రమంలో అంగన్ వాడీలు, ఆశావర్కర్లకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపచేస్తున్నట్లు నిర్మలమ్మ పేర్కొన్నారు. అలాగే 9-18 యేళ్ల బాలికలు సర్వైకల్ కేన్సర్ బారినపడకుండా ఉచితంగా టీకా సౌకర్యాన్ని అందిస్తామని పేర్కొన్నారు. అలాగే రూఫ్ టాప్ సోలార్ పాలసీ కింద కోటీ ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. రానున్న 5 యేళ్లలో పిఎం ఆవాస్ యోజన కింద 2 కోట్ల నూతన ఇళ్లను నిర్మించనున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.



స్టార్టప్ ఇండియా కార్యక్రమం ద్వారా యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల్లో ఒడుదుడుకులు ఉన్నప్పటికీ, భారత్ స్థిరత్వాన్ని కొనసాగిస్తోందని నిర్మలమ్మ పేర్కొన్నారు. 50యేళ్ల వడ్డీరహిత రుణ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వృద్ధితో రూ.1లక్షల కోట్ల కార్పస్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది దీర్ఘ కాలానికి రుణాలను తక్కువ వడ్డీ, నిల్ వడ్డీరేట్లకు అందించబడుతుందని వెల్లడించారు. ఇది సూర్యోదయ డొమైన్‌లలో పరిశోధన, ఆవిష్కరణలను గణనీయంగా పెంచడానికి ప్రైవేట్ రంగాలను ప్రోత్సహిస్తుందన్నారు.

## అదానీ నికరలాభం రూ.1,888 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 1:** అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడోత్రైమాసికంలో నికరలాభాలు 1888 కోట్ల రూపాయలుగా నమోదయింది. రాబడులు కూడా 6.5శాతం పెరిగాయి. మూడో త్రైమాసికంలో నికరలాభాలు రెండురెట్లు పెరిగాయని కంపెనీ ప్రకటించింది. బొగ్గుట్రేడింగ్, కొత్త ఎనర్జీ డివిజన్లపరంగా లాభాలు నమోదయ్యాయి. కంపెనీ సమిష్టి నికరలాభం 1888 కోట్లుగా ఉంది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో 8.2 బిలియన్ డాలర్లుగా నమోదు చేసింది. రాబడులపరంగాచూస్తే, పన్నులు,తరుగుదలకు ముందు దాని బొగ్గు ట్రేడింగ్ బిజినెస్ 70శాతం పెరిగి 1464 కోట్లకు చేరింది. అదానీన్యూ ఎనర్జీ ఎబిడిటా 194 శాతం పెరిగి 673 బిలియన్ రూపాయలుగా నమోదయింది. భారీ మార్జిన్లు, పరిమాణంపరంగా బొగ్గుపరంగానే ఎక్కువవచ్చాయి. మొత్తం వ్యయంకూడా ఒకటిశాతం పెరిగాయి. రాబడులపరంగా చూస్తే 6.5శాతం పెరిగి 28,336 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. అదానీఎంటర్‌ప్రైజెస్‌తో కూడిన అదానీ గ్రూప్‌కంపెనీలు హిండెన్‌బర్గ్ సర్వే నివేదికల తర్వాత భారీగా పెరిగాయి. కంపెనీ రాబడులు అంతకు ముందు 147బిలియన్ డాలర్లు ఆవిరిఅయినప్పటికీ మార్కెట్‌విలువలపరంగా వెంటనే రికవరీఅయ్యాయి. కంపెనీ షేర్లు ఇప్పటి కీ దిగువనే ఉన్నాయి.

## గోద్రెజ్ కన్స్యూమర్ షేర్లు జంప్

**ముంబై, ఫిబ్రవరి 1:** ప్రముఖ ఎఫ్ ఎంసిజి మేకర్ అయిన గోద్రెజ్ కన్స్యూమర్‌ప్రోడక్ట్స్ షేర్లు గురువారం భారీగా పెరిగాయి. దాదాపు 11శాతం పెరిగి ఆల్‌టైమ్‌గరిష్టానికి చేరుకున్నాయి. ప్రస్తుతం రూ.1,299 వద్ద ట్రేడయ్యాయి. కంపెనీ డిసెంబర్ త్రైమాసిక ఫలితాలు బాగా ఉండడంతో షేర్లలో పెరుగుదల కనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. కంపెనీ తన ఆర్థిక ఫలితాలను బుధవారం విడుదల చేసింది. భారతీయ వ్యాపారంలో బలమైన వాల్యూమ్ పెరుగుదల కారణంగా గత యేడాది కాలంలో రూ.546 కోట్ల నుంచి 2024లో దాని ఏకీకృత నికర లాభం రూ.581 కోట్లకు పెరిగింది. అంటే 6.41శాతం వృద్ధి సాధించింది. కన్సాలిడేటెడ్ వాల్యూమ్ 8శాతం వృద్ధి నమోదు చేసింది. భారత దేశ వ్యాపార విభాగంలో గణనీయమైన పరిమాణంలో 12శాతం పెరుగుదల కనిపించింది. అమ్మకాలలో సంవత్సరానికి 9శాతంవృద్ధి నమోదుచేసింది. ఇండోనేషియాలో వాల్యూమ్, అమ్మకాలు వరుసగా 9శాతం, 8శాతం పెరిగాయి. లాటిన్ అమెరికా, సార్క్‌లలో అమ్మకాలు 45శాతం క్షీణించాయి.

## బడ్జెట్ సహా భారత్ ఆర్థిక వ్యవస్థ ఓకే: ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన బడ్జెట్ ప్రవేశపెట్టే అంకం పూర్తైంది. గతంలో మాదిరిగా కాకుండా కేవలం గంట వ్యవధిలోనే కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని ముగించారు. అయితే దీని ప్రారంభానికి ముందు భారత ఆర్థిక వ్యవస్థపై ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశావహ కామెంట్స్ చేశారు. కొవిడ్-19 ప్రభావాన్ని ఇండియా పూర్తిగా అధిగమించినట్లు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, భారత ప్రభుత్వ మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ కెవి సుబ్రమణియన్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఆయా దేశాలు చేసిన ఖర్చు వల్ల ద్రవ్యోల్బణ సమస్య ఏర్పడినట్లు గుర్తుచేశారు. దీనికి తోడు వడ్డీరేట్లు తగ్గించడం వల్ల గ్లోబల్ ఎకానమీ ఇంకా కోలుకోలేదన్నారు. అయితే ఇండియా మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేస్తున్నట్లు చెప్పారు. 2024-25 బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ కనుక పెద్దమొత్తంలో మార్పులు ఉండకపోవచ్చన్నారు. 7.3 శాతం వృద్ధి రేటుకు అవకాశంతో ఆర్థిక వ్యవస్థ మంచి స్థితిలో ఉంది. కాబట్టి ప్రభుత్వం ఇప్పటి వరకు అనుసరించిన విధానాలవైపేమొగ్గుచూపుతుందని భావిస్తున్నట్లుతెలిపారు. అయితే మహిళల కోసం ఏవైనా చర్యలు తీసుకుంటే బావుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ధరలు దిగిరావచ్చు. ద్రవ్యలోటు తగ్గుముఖం పడుతోంది. కరెంట్ ఖాతా లోటు మంచి స్థితిలో ఉంది. ద్రవ్యోల్బణం కూడా అదుపులోనే ఉంది.



# వాణిజ్యం

## ఖాతాల్లో ఉన్న డబ్బుపై ఎలాంటి ప్రభావం ఉండదు: పేటిఎం

**ముంబై, ఫిబ్రవరి 1:** వినియోగదారుల నుంచి డిపాజిట్లు స్వీకరింకుండా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షల వల్ల తమ వార్షిక కార్యకలాపాల లాభంపై రూ.300-500 కోట్ల మేర ప్రభావం ఉంటుందని పేటికం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ (పిపిబిఎల్) గురువారం వెల్లడించింది. అయినప్పటికీ రానున్న కాలంలో కంపెనీ లాభదాయకతను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి కొనసాగుతుందని తెలిపింది. తాజా వ్యవహారంపై పేటిఎం బ్రాండ్ మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ వివరణ ఇచ్చింది. (ఒసిఎల్) ఆర్థిక సేవల సంస్థగా ఒసిఎల్ కస్టమర్లకు వివిధ చెల్లింపుల సాధనాలను అందిస్తోంది. అందుకోసం పేటిఎం పేమెంట్స్ సహా పలు బ్యాంకులతో కలిసి పనిచేస్తోంది. తాజా ఆంక్షల నేపథ్యంలో మా పథకాలు, ప్లాన్లనన్నింటినీ ఇతర భాగస్వామ్య బ్యాంకులకు బదిలీ చేస్తాం. ఇకపై పిపిబిఎల్‌తో కాకుండా కేవలం ఇతర బ్యాంకులతో మాత్రమే పని చేస్తాం అని తెలిపింది. ఆర్‌బిఐ ఆదేశాలను అమలు చేసేందుకు పిపిబిఎల్ అన్ని రకాల చర్యలు తీసుకుంటోంద ని వెల్లడించింది. ఆర్‌బిఐ తాజా ఆంక్షల వల్ల పొదుపు ఖాతాలు, వ్యాలెట్లు, ఫాస్టాగ్, ఎన్‌సి ఎంసి ఖాతాల్లో ఉన్న డిపాజిట్లపై ఎలాంటి ప్రభావం ఉండదని ఒసిఎల్ స్పష్టం చేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న సొమ్మును నిస్సంకోచంగా వినియోగించుకోవచ్చని తెలి పింది. ఆన్‌లైన్‌లో వ్యాపారులకు సేవలందించే పేటిఎం పేమెంట్ గేట్‌వే బిజినెస్ ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతుందని వెల్లడిం చింది. పేటిఎంక్యూఆర్, పేటిఎం సౌండ్‌బాక్స్, పేటిఎం కార్డ్ మెషీన్ కార్యకలాపాలు కూడా యధావిధిగా కొనసాగుతాయని పేర్కొంది. రుణ మంజూరు, బీమా పంపిణీ, ఈక్విటీ బ్రోకింగ్ సేవలతో పిపిబిఎల్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు 2024 ఫిబ్రవరి 29 తర్వాత నుంచి డిపాజిట్లను స్వీకరించకూడదని ఆర్‌బిఐ ఆదేశించిన విషయం విదితమే. వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా అప్పటి నుంచి చేయకూడదని స్పష్టం చేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.